ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-10-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 261 పేజీలు: 10+4 వెల: 6.50


నౌహేరా షేక్ బెయిలు రద్దు చేసిన సుప్రీం కోర్టు 3లో

జార్ఖండ్ ఎన్నికలకు ఎన్డీయే సీట్ల సర్దుబాటు 5లో



## 'సుప్రీం' విచారణలు ఇక ప్రత్యక్ష ప్రసారం!

### మాజీ సిజెఐ ఎన్వీ రమణ పదవీ విరమణ గతంలో ప్రసారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** భారత దేశ వ్యవస్థలో మరో కొత్త అధ్యాయం మొదలవుతోంది. సుప్రీంకోర్టు చరిత్రలోకూడా ఇదొక కొత్త అధ్యాయమే. ఇకపై సర్వోన్నత న్యాయస్థానంలో జరిగే అన్ని కేసుల విచారణను ప్రత్యక్ష ప్రసారంచేసేలా ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు. సరిగ్గా రెండేళ్లక్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభం అయింది. యూట్యూబ్ వేదికగావాటిని ప్రసారం చేస్తు >>2

## మైసూరు 'ముడా' కార్యాలయంలో ఇడి సోదాలు

### కర్ణాటక సిఎం సిద్ధరామయ్య బావమరిది ఇల్లు కూడా సోదా

## బందీలందరినీ విడుదల చేస్తే యుద్ధం రేపే ముగిస్తాం

### ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు

5లో



## 21 నుంచే గ్రూప్-1 పరీక్షలు

### హైకోర్టు డివిజన్ బెంచి తీర్పుతో తొలగిన అడ్డంకులు

సింగిల్ బెంచి తీర్పునకు సమర్థన

అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని ఆదేశం

'సుప్రీం'కు అభ్యర్థుల అప్పీలు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఈ నెల 21 నుంచి జరగనున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకి అడ్డంకులు తొలగిపోయినట్టు అయింది. గ్రూప్-1 మెయిన్స్‌కి సంబంధించిన పరీక్షలను ఈ నెల 21 నుంచి నిర్వహించాల్సి ఉండగా.. నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని, ప్రిలిమ్స్‌లోని 7 ప్రశ్నలకి.. అలాగే తుది కీలో సరైన జవాబులు ఇవ్వలేదని పిటిషనర్లు కోర్టును ఆశ్రయించగా.. వాటికి మార్కులు కలిపి తిరిగి జాబితాను ఇవ్వాలని కోరారు. వాదనలు విన్న సింగిల్ బెంచ్ రెండు పిటిషన్లను కొట్టివేస్తున్నట్టు తీర్పునిచ్చారు. తీర్పుపై గ్రూప్-1అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు >>2



శుక్రవారం హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో గ్రూప్-1 అభ్యర్థులు పెద్ద ఎత్తున ఆందోళన జరిపిన దృశ్యం

### గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళన, లాఠీచార్జి 2లో

## 9 వర్సిటీలకు కొత్త విసిలు



### ఒయుకి తొలిసారిగా దళిత ప్రొఫెసర్ నియామకం

ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, తెలంగాణ, శాతవాహన, మహాత్మాగాంధీ, తెలుగు వర్సిటీ, అగ్రికల్చర్, హార్టీకల్చర్ వర్సిటీలకు కొత్త విసిలు

పెండింగ్‌లో జెఎన్‌టియు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 9 విశ్వవిద్యాలయాలకి రెగ్యులర్ ఉపకులపతుల (విసి)ను నియమించారు. వందేళ్లకుపైగా చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్సిటీకి మొదటిసారిగా దళిత ప్రొఫెసర్‌ను విసిగా నియమించారు. అదీ కూడా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్‌ను విసిగా నియమించారు. రాష్ట్రంలోని 9 యూనివర్సిటీలకి విసిలను నియమిస్తూ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శుక్రవారం జారీ చేశారు. విశ్వవిద్యాలయాలకి విసిలను నియమించారు. వాటితోపాటు అగ్రికల్చర్ యూనివర్సిటీ, హార్టికల్చర్ యూనివర్సిటీలకి విసిలను నియమించారు. అయితే జెఎన్‌టియు సెర్చ్ కమిటీ జరిగినప్పటికీ విసి నియామకాన్ని చేపట్టలేదు.

ఈ ఏడాది మే 21 నుంచి యూనివర్సిటీలకి రెగ్యులర్ విసిలు లేకపోవడంతో.. ఐఎఎస్ అధికారులను ఇన్‌ఛార్జ్ విసిలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం 9 వర్సిటీలకి



ఎం. కుమార్ (ఉస్మానియా వర్సిటీ)



రాజిరెడ్డి (ఉద్యాన వర్సిటీ)



అల్దాస్ జానయ్య (జయశంకర్ వర్సిటీ)



నిత్యానంద రావు (తెలుగు వర్సిటీ)

అయితే విసిలనున ప్రకటించిన వాటిలో జెఎన్‌టియు లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. విసి నియామకానికి గట్టి పోటీ ఉండటంతోపాటు.. గతంలో విసిగా వ్యవహరించిన వ్యక్తితోపాటు మరో వ్యక్తి పేర్ల మధ్య ప్రభుత్వం ఒకరిని నియమించడంలో ఇబ్బందిపడినట్టు తెలుస్తోంది. ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, తెలంగాణ, శాతవాహన, మహాత్మాగాంధీ, సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విసిలను నియమించడంతో ఒకటి, రెండు రోజుల్లో విసిలు బాధ్యతలు చేపట్టనున్నారు.

రాష్ట్రంలో 13 యూనివర్సిటీలకి రెగ్యులర్ విసిలు లేకపోవడంతో వర్సిటీల్లో పాలన సక్రమంగా జరగడంలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం విసి నియామకం కోసం ప్రక్రియను ప్రారంభించింది. విసిల నియామకం కోసం అర్హత ఉన్న ప్రొఫెసర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. >>2

## ఆలయాలకు కొత్త రూపు

### వచ్చే ఫిబ్రవరిలోగా యాదాద్రి రాజగోపురం బంగారు తాపడం పూర్తి

### బాసర దేవాలయం పునర్నిర్మాణానికి రూ.110 కోట్లు మంజూరు

### త్వరలో అధిక ఆదాయం కలిగిన దేవాలయాల అప్‌గ్రేడేషన్ : మీడియాతో మంత్రి కొండా సురేఖ



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రధానదేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం రాజగోపురం బంగారు తాపడం పనులు వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా పూర్తి చేయనున్నట్లు ఇందుకు సంబంధించి 60 కిలోల బంగారాన్ని ఈ పనులు చేపట్టిన సంస్థకు అందజేశామని తెలిపారు. భద్రాచలం దేవాలయ అభివృద్ధికి సంబంధించి మాస్టర్ ప్లాన్ రూపొందించామనీ, ఇందుకు అవసరమైన భూ సేకరణ కోసం రూ.60 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే, వేములవాడ దేవాలయానికి భక్తులు మొక్కుల కింద సమర్పించిన 850 కోడెలను రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందనీ, వీటిని రైతులు ఎలా సంరక్షిస్తున్నారనే అంశంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. వీటిని సంరక్షించడం కోసం రూ.కోటి వ్యయంతో షెడ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అలాగే, బాసర దేవాలయ నిర్మాణంకోసంరూ.110కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇక రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలకు వచ్చే ఆదాయాన్ని బట్టి వర్గీకరణ మూడు నెలలకు ఒకసారి జరగాల్సి ఉండగా, గత ప్రభుత్వం ఆ విధంగా చేయలేదని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6ఎ, 6బి, 6సి, 6డి కింద ఉన్న దేవాలయాలకువస్తున్న ఆదాయాన్ని బట్టి వాటి వర్గీకరణలో మార్పులు >>2



శుక్రవారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌తో భేటీ అయిన గౌతమ్ అదాని

## స్కిల్ వర్సిటీకి 100 కోట్లు

### అదాని ఫౌండేషన్ విరాళం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు18:** అదానీగ్రూప్ సంస్థల ఛైర్మన్ గౌతమ్ అదానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశం అయ్యారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఎక్స్(ట్విట్టర్) వేదికగా పోస్ట్‌చేశారు. అదానీ తనను మర్యాదపూర్వకంగా కలిశారని తెలిపారు. ఈ క్రమంలోనే అదానీ ఫౌండేషన్ నుంచి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల విరాళం చెక్కు రూపంలో అందజేశారని తెలిపారు. కాగా, ఈ సమావేశంలో అదానీగ్రూప్‌ఫౌండేషన్ ప్రతినిధులు, సిఎస్ శాంతికుమారి, ఇతర అధి >>2



## ఆప్ మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌కు బెయిలు

### మనీ లాండరింగ్ కేసు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఆప్ సీనియర్ నాయకుడు ఢిల్లీ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి సత్యేంద్రజైన్‌కు భారీ ఉపశమనం లభించింది. మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన రెండేళ్ల తర్వాత బెయిల్ మంజూరయింది. శుక్రవారం ఢిల్లీకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కోల్‌కత్తాకు చెందిన ఒక కంపెనీకి సంబంధించి లావాదేవీల విషయంలో మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై 2022 >>2

## 22న రష్యాకు ప్రధాని మోడీ



### బ్రిక్స్ సదస్సుకు హాజరు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రధాని నరేంద్రమోడీ రష్యాలో మరోసారి పర్యటించనున్నారు. ఈసారి ఈనెల 22, 23 తేదీల్లో రష్యాలోజరిగే బ్రిక్స్ కూటమి దేశాల సమావేశంలో పాల్గొనేందుకు మోడీ రష్యా పర్యటనకు వెళ్లనున్నట్లు విదేశాంగ శాఖప్రకటించింది. బ్రిక్స్ సదస్సు ఈసారి రష్యాలోని కజన్‌లో జరుగుతుంది. ఈఏడాది సదస్సుకు రష్యా నేతృత్వంవహిస్తోంది. అలాగే బ్రిక్స్ కూటమి దేశాధినేతలతో ప్రధానిమోడీ ఈ సదస్సు సందర్భంగానే ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని చెపుతున్నారు. ప్రపంచ అభివృద్ధి, భద్రతకు సంబంధించి విస్తృత స్థాయిలో చర్చలు జరిగే అవకాశాలున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ సదస్సులో ఐదుదేశాల అధినేతలు ప్రపంచంలో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న ఉద్రిక్తతలు, ఇతక కీలక అంశాలన్నింటిపైనా చర్చలు >>2

## మూటల కోసమే 'మూసీ ప్రేమ'

### రెజువనేషన్ స్పెల్లింగ్ చెప్తే సిఎంకు రూ. 50 లక్షలు పట్టే బ్యాగ్ ఇస్తా

### రూ. 1.50 లక్షల కోట్లెందుకు? 25 వేల కోట్లు చాలు

### మూసీ మురికికూపం కావడానికి కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలే కారణం

### పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చిన కెటిఆర్



శుక్రవారం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు18:** ఢిల్లీకి మూటలు పంపటం కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మూసీపై ప్రేమ ఉందనే అనుమానం బలపడుతోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారాక రామారావు విమర్శించారు. మూసీ శుద్దీకరణపై తెలంగాణ భవన్‌లో శుక్రవారం కెటిఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. సిఎం రేవంత్‌రెడ్డి మూసీపై అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని విమర్శించారు. పేపర్ చూడకుండా...రెజువెనేషన్ స్పెల్లింగ్ చెప్తే >>2

## తెలంగాణ విద్యా కమిషన్‌కు ముగ్గురు సభ్యులు

### పిఎల్ విశ్వేశ్వరరావు, చారగొండ వెంకటేష్, జోత్స్న శివారెడ్డి నియామకం

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్‌గా విశ్రాంత ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీని నియమించిన ప్రభుత్వం.. ఇప్పుడు ముగ్గురు సభ్యులను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిషన్ సభ్యులుగా ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావుతోపాటు చారగొండ వెంకటేష్, కె జ్యోత్స్న శివారెడ్డిని నియమిస్తూ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శుక్రవారం జిఒ ఆర్‌టి నంబర్ 194ను జారీ చేశారు. రాష్ట్రంలోని ప్రీ ప్రైమరీ విద్యనుంచి ఉన్నతవిద్య వరకు బలో >>2

## ధాన్యం దైన్యం!



### సేకరణలో కొరవడిన స్పష్టత

### కొనుగోలు కేంద్ర నిర్వాహకుల్లో అనిశ్చితి

### సన్నాల నిర్ధారణకు నిపుణుల కొరత

### రకరకాల అడ్డంకులతో వ్యాపారులకు విక్రయిస్తున్న రైతులు

**హైదరాబాద్, అక్టోబరు 18,ప్రభాతవార్త:** తెలంగాణలో ధాన్యం సేకరణ విషయంలో సివిల్ సప్లయ్‌శాఖ అధికారులలో కొరవడిన స్పష్టత కారణంగా కొనుగోలు కేంద్రాలలో అనిశ్చితి నెలకొంది. రాష్ట్రంలో ఖరీఫ్‌లో 60.39లకల ఎకరాలలో వరిసాగు చేయగా 146.28లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయానికి వస్తుందని ప్రభుత్వం అంచనావేస్తున్నది. దీనికి గాను తెలంగాణ వ్యాప్తంగా 7139 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు దశలవారిగా ఏర్పాటు చేస్తున్నారు. సివిల్ సప్లయ్ కొనుగోలు కేంద్రాలతో పాటు 4496 సహకార సంఘాలు, ఐకెపి 2102, ఇతరులు 541 కొనుగోలు కేంద్రాలు తెరిచినా ధాన్యం కొనుగోలు చేయడానికి నిర్వహకులు వెనుకాడుతున్నారు. కాంటా చేసినవెంటనే వివరాలు ఆన్‌లైన్ చేయాల్సి వుంటుంది. ఆన్‌లైన్ చేయాల్సి ఓపిఎంఎస్ పోర్టల్ లాగిన్ అవకాశం ఇంకా ఇవ్వలేదని కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వాపోతున్నారు. ధాన్యం సేకరణ విషయంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకుల స్పష్టత రాకుండా అస్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో వారు సాహసించి కొనుగోలు చేయలేకపోతున్నారు.

రాష్ట్రంలో 88.09లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు మార్కెట్ వచ్చినా వాటి నిర్ధారణ చేసే నైపుణ్యం కలిగిన నిపుణులు లేరు. కొనుగోలు అనంతరం వడ్లను గతంలో మాదిరిగా మిల్లులకు పంపించాలా లేక ప్రభుత్వ ఆధీనంలోని స్టేట్‌వేర్‌హౌజ్ గోదాముల్లో నిల్వచేయడానికి పంపాలా అనే అంశంలో క్షేత్రస్థాయిలో తర్జనభర్జనలు పడుతున్నారు. మొట్టమొదటి సారిగా రాష్ట్ర ప్రభుత్వం 40లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువ చేసేందుకువీలుగా గోడౌన్‌లు సిద్ధం చేసింది. ప్రభుత్వధాన్యం పక్కదారి పట్టకుండా ఈసారి మిల్లర్లకు కేటా >>2

## ఖర్గేతో ఢిల్లీలో డి.సిఎం భట్టి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు18:** ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు,ప్రభుత్వ పనితీరు, పథకాలు అమలు వంటి విషయాలను ఎఐసిసి అధ్యక్షుడు అడిగి తెలుసుకున్నారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు వర్క్ చేయాల్సిన అవసరం ఉందని ఎఐసిసి అధ్యక్షుడు డిప్యూటీ సిఎంకు సూచించినట్లు తెలిసింది. ఒక జార్కండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఎఐసిసి చీఫ్ బట్టిని ఆదేశించారు. నేతల మధ్య సమన్వయం, ఎన్నికల ప్లాన్ వంటివన్నీ సమర్థవంతంగా ఉండాలనిసూచించారు. దేశ వ్యాప్తంగా బిజెపిపై >>2



శుక్రవారం మలైవిలో లిలాంగ్వేలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న స్థానిక మహిళలు

# గ్రూప్-1 పరీక్షలు!

>> చేశారు. శుక్రవారం విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్.. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ సమర్థించింది. షెడ్యూల్ ప్రకారమే పరీక్షలను ఈ నెల 21 నుంచి నిర్వహించాలని తీర్పునిస్తూ.. అభ్యర్థులకి తప్పకుండా బయోమెట్రిక్ హాజరును తీసుకోవాలని డివిజన్ బెంచ్ ఆదేశించింది. అయితే గ్రూప్-1 అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29ను రద్దుచేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో శుక్రవారం పిటిషన్ దాఖలు చేశారు. తీర్పు వచ్చే వరకు మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలని కోరారు. జీవో 55నే అమలు చేయాలని కోరినప్పటికీ.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో అభ్యర్థులు పేర్కొన్నారు. పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. అయితే సోమవారం మధ్యాహ్నం నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనుండగా.. కేసు విచారణ సోమవారం ఉదయం జరగనుందని అభ్యర్థులు చెబుతున్నారు. 2022లో దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి జారీ చేసిన జీవో 55కి సవరణ తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం. ఫిబ్రవరి 8న జీవో 29ని జారీ చేసిందని అభ్యర్థులు పేర్కొంటున్నారు. జనరల్ కేటగిరీలోని అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్‌రిజర్వుడ్‌గానే పరిగణిస్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకి అన్యాయం జరుగుతుందని అభ్యర్థులు పిటిషన్‌లో పేర్కొన్నారు. సోమవారం(21) నుంచి జరగాల్సిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కోసం రాష్ట్రప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. మెయిన్స్ పరీక్షకి 31,383 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ ఆందోళన చేస్తున్న గ్రూప్-1 మెయిన్స్ అభ్యర్థులపై పోలీసులు శుక్రవారం లాఠీచార్జ్ చేశారు. గ్రూప్-1 అభ్యర్థులపై పోలీసుల లాఠీచార్జ్‌ను సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు ఖండించారు.

## గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళన, లాఠీచార్జి

హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 18 ప్రభాతవార్త: గ్రూప్-1 పరీక్ష రీ షెడ్యూల్ చేయాలని కోరుతూ శుక్రవారం అశోక్‌నగర్‌లో అభ్యర్థులు మరోసారి ఆందోళనకు ఉపక్రమించారు. పరిస్థితి విషమించడంతో చిక్కడపల్లి, దోమలగూడ సీఐలు సీతయ్య, డిఎస్.రెడ్డి నేతృత్వంలో పోలీసులు అభ్యర్థులను అరెస్టు చేశారు. అభ్యర్థులను అరెస్టు చేసే క్రమంలో పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జీ చేయడంతో పలువురు అభ్యర్థులకు గాయాలయ్యాయి. ఫలితంగా అశోక్‌నగర్ ప్రాంతాన్ని పోలీసులు తమ స్వాధీనం చేసుకుని భద్రతను కట్టుదిట్టం చేశారు. అభ్యర్థుల ఆందోళన కారణంగా రోడ్డుపై వందల సంఖ్యలో అభ్యర్థులు బైఠాయించడంతో వాహనాల రాకపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్రూప్-1 పరీక్షలకు సంబంధించి జీవో 55నే అమలు చేయాలని తాము కోరినా సిఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోలేదని ఆరోపించారు. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనల నేపథ్యంలో అశోక్‌నగర్‌లో పోలీసు పహారా కొనసాగుతోంది.

# 9 వర్సిటీలకు కొత్త విసిలు

>> విసిల నియామకం కోసం 1380 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత ఉన్న వారి జాబితాను విద్యాశాఖ అధికారులు ఎంపిక చేశారు. తరువాత ప్రభుత్వం యూనివర్సిటీ విసిల నియామకం కోసం సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ నెలలో జరిగిన సెర్చ్ కమిటీలు తమ ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించింది. ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం గవర్నర్‌కి ఫైలిని పంపించింది. పరిశీలించిన గవర్నర్ శుక్రవారం 9 యూనివర్సిటీలకి విసిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**9 వర్సిటీలకి విసిల నియామకం..**

104 ఏళ్ల చరిత్ర ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయ విసిగా ఎం కుమార్‌ను నియమించారు. ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ కుమార్ గతంలో ఉస్మానియా వర్సిటీ సివిల్ పనిచేశారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా కొనసాగుతున్నారు. ఓయూ విసితో పాటు ఆర్జీయూకేటీ ఇన్‌ఛార్జ్‌విసిగా ప్రొఫెసర్ గోవర్ధన్‌ను నియమించారు. అలాగే ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్-1గా ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తంను నియమించారు. ఉస్మానియా యూనివర్సిటీ విసిగా ప్రొఫెసర్ ఎం కుమార్, కాకతీయ వర్సిటీ విసిగా ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, పాలమూరు వర్సిటీ విసిగా ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్, తెలంగాణ వర్సిటీ విసిగా ప్రొఫెసర్ యాదగిరి రావు, శాతవాహన వర్సిటీ విసిగా ప్రొఫెసర్ ఉమేష్ కుమార్, మహాత్మాగాంధీ వర్సిటీ విసిగా ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్, సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం విసిగా ప్రొఫెసర్ నిత్యానందరావు, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విసిగా ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ విసిగా ప్రొఫెసర్ రాజిరెడ్డిని నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 22న రష్యాకు ప్రధాని మోడీ

>> జరుపుతారని తెలిసింది. భవిష్యత్తులో మరింతగా కలిసి పనిచేసే కీలక రంగాలపైనా ఈ సదస్సులో చర్చించనున్నారు. బ్రిక్స్ కూటమిలో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలు కూటమిగా ఉన్నాయి. మొట్టమొదటిసారిగా రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశం ఆయ్యారు. 2006లో జరిగిన మొదటి సమావేశం తర్వాత బ్రిక్స్ సదస్సులు వరుసపెంబడి వివిధ దేశాల్లో జరిగాయి. అలాగే రష్యాలోని యెకాటెరిన్‌బర్గ్‌లోనే 2009లో మరోసారి బ్రిక్స్ కూటమి సదస్సు జరిగింది. 2010లో న్యూయార్క్‌లో జరిగిన బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలోనే దక్షిణాఫ్రికా ఆమోదం తెలపడంతో బ్రిక్స్ గ్రూప్‌ను బ్రిక్స్‌గా పేరుమార్చారు. ప్రపంచజనాభాలోని 41శాతం మంది ఈ బ్రిక్స్ దేశాల్లోనే ఉన్నారు. ప్రపంచ జిడిపిలో 24శాతం వాటాతో ఉంది. అలాగే ప్రపంచ వాణిజ్యంలో 16శాతం వాటా బ్రిక్స్ దేశాలదే. అంతకు ముందు సెప్టెంబరులోనే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ప్రధానిమోడీని ఈనెల 22వ తేదీ జరిగే ద్వైపాక్షిక భేటీకి రావాలని ఆహ్వానించారు. ఈ ఆహ్వానంలోనే ప్రధానిమోడీని పుతిన్ తనకు అత్యంత ఆప్తమిత్రుడని సంభోధించారు. బ్రిక్స్‌దేశాల జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం సందర్భంగానే పుతిన్ ఈ వ్యాఖ్యలు చేసారు. గత జులైలోనే మాస్కోలో పర్యటించిన మోడీ 22వ భారత్ రష్యా వార్షిక సదస్సులో పాల్గొన్నారు. ఈసమావేశంలోనే పుతిన్‌తో మోడీ ద్వైపాక్షిక భేటీ జరిపారు. అలాగే ప్రధానిమోడీకి రష్యా అత్యున్నత పురస్కారం సెయింట్ ఆండ్రూ ది అపోస్టిల్‌ను ప్రధానంచేసారు.

# ప్రత్యక్ష ప్రసారం!

>> న్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ సేన వర్సెస్ సేన కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిండేవర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటిపరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదే నంటూ ఠాక్రే, శిండేవర్గాలమధ్య పోరునెలకొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగధర్మాసనం విచారణజరిపింది. కేసుల విచారణలను ప్రత్యక్షప్రసారం చేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నా ఆచరణలోకి రాలేదు. అయితే భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీరమణ పదవీ విరమణరోజు ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశప్రజలంతా వీక్షించే ఏర్పాట్లుచేసారు. అదే తొలిసారిగా సుప్రీంకోర్టు కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం కావడం. ఆ తర్వాత రాజ్యాంగధర్మాసనం విచారణలను ప్రత్యక్ష ప్రసారంచేయాలని రెండేళ్లక్రితం నిర్ణయించారు. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం 370వ అధికరణం వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటి వాటిని దేశప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

# సత్యేంద్ర జైన్‌కు బెయిలు

>> మే 30న సత్యేంద్ర జైన్‌ను ఇడి అధికారులు అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. 2015-16 సమయంలో హవాలా నెట్‌వర్క్ ద్వారా జైన్ కంపెనీలకు షెల్‌కంపెనీలనుంచి సుమారు రూ.4.81 కోట్లవరకూ ముట్టినట్లు ఇడి దర్యాప్తులో గుర్తించింది. సిబిఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఇడి అధికారులు ఈ హవాలాకేసును దర్యాప్తు చేసారు. ఈ క్రమంలోనే సత్యేందర్‌తో పాటు ఆయన కుటుంబానికి చెందిన రూ.4.81 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్‌చేసి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈక్రమంలో వైద్యకారణాలతో గత ఏడాది మేలో సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. అయితే రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో తిరిగి మళ్లీ తీహార్‌జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఇదిలా ఉంటేమనీలాండరింగ్ ఆరోపణలపై ఆప్‌నేతలు కేజ్రీవాల్; మనీశ్‌సిసోడియా, సంజయ్‌సింగ్ వంటి ముఖ్యనేతలు కొన్ని నెలలపాటు జైలులో ఉంటే వారికి ఇటీవలే బెయిల్ లభించింది.





శుక్రవారం న్యూఢిల్లీలో 'డేర్ టు డ్రీమ్' విజేతలను సన్మానిస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

# ఆలయాలకు కొత్త రూపు

>> చేయాల్సి ఉందనీ, ఈ ప్రక్రియను త్వరలోనే చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలకు ఎన్ని భూములు ఉన్నాయి? అవి ఎవరి అధీనంలో ఉన్నాయి? వంటి వివరాల కోసం సర్వే చేయిస్తున్నామనీ, ఈ సర్వే ఆధారంగా అన్యాక్రాంతమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుని ఆ భూముల్లో పామాయిల్ పంట పండించి తద్వారా వచ్చే ఆదాయంతో దేవాలయాల అభివృద్ధి కోసం వెచ్చించనున్నట్లు చెప్పారు. కోర్టుల పరిధిలో ఉన్న భూముల స్వాధీనానికి సంబంధించి తీసుకోవాల్సి న చర్యలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో దేవాదాయ శాఖ అధికారులు చర్చలు జరుపుతున్నారనీ, ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఈ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తిరుపతి లడ్డూ కల్తీ వివాదం నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో లడ్డూల నాణ్యతను పరీక్షిస్తున్నామనీ, ప్రస్తుతానికి యాదాద్రి లడ్డూ దేవాలయం నాణ్యత బాగుందని నివేదిక వచ్చిందన్నారు. అలాగే, రాష్ట్రంలోని 188 దేవాలయాలకు పాలక మండళ్లను నియమించడానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందనీ, వీటిలో 8 దేవాలయాలకు పాలక మండళ్ల నియామకం పూర్తయిందనీ, త్వరలో మిగతా వాటికి నియమించే ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు.

భవిష్యత్తులో రాష్ట్రంలోని దేవాలయాలన్నింటినీ ఒకే గొడుగు కిందికి తీసుకురావడం జరగుతుందనీ, ఇందుకోసం ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. దేవాలయాలకు వెళ్లే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా, గుడిలో శుభ్రత లేకపోవడం వంటి సమస్యలపై ఆ యాప్ ద్వారా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్‌కు ముగ్గురు సభ్యులు

>> పేతం చేయడం కోసం తెలంగాణ విద్యా కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన జిఒ ఎంఎస్ నంబర్ 27ను విద్య శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జారీ చేశారు. తెలంగాణ విద్యా కమిషన్‌లో ఛైర్మన్‌తోపాటు ముగ్గురు సభ్యులు ఉంటారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కమిషన్‌కి సభ్య కార్యదర్శిగా కొనసాగుతారు. కమిషన్ పదవి కాలం రెండేళ్లపాటు కొనసాగుతుంది. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో కమిషన్‌ను ఏర్పాటు చేశారు. విద్యా బోధనలు మార్పులు, అభ్యసనాల్లో మార్పులు, విద్యను నేర్చుకోవడంలో మార్పులు తీసుకురావడం ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు. విద్య నేర్చుకోవడానికి అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు రాబోయే తరాలకు ఉపయోగపడేలా విద్య ఉండేలా చూడాలని భావిస్తోంది. ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్యా వరకు నాణ్యమైన విద్యను అందించేలా సమగ్రమైన విధానాన్ని రూపొందించ నుంది. ప్రైమరీ స్కూల్స్‌లో ప్రీ ప్రైమరీని ప్రారంభించడం, పాఠశాల స్థాయి నుంచి నాణ్య మైన విద్యను అందించడంపై దృష్టి పెట్టడం, ఉన్నత విద్యలో ఉపాధి అవకాశాలకి ప్రాధాన్యత ఇవ్వడంపై దృష్టి పెట్టనుంది. విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేలా విద్యా ప్రమాణాలను అమలు చేయడం. ప్రాథమిక విద్యను ఉన్నత విద్య వరకు పునాది నైపుణ్యాలపై దృష్టి పెట్టడం. ఉపాధి అవకాశాలు కల్పించేలా కరికులమ్ రూపొందించడం తదితర వాటిపై కమిషన్ దృష్టి పెడుతుంది.

# డి.సిఎం భట్టి భేటీ

>> వ్యతిరేకత పెరిగిందని, సమన్వయంతో ముందుకు సాగితే విజయాలు వరిస్తాయన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలను భరోసా కల్పించేలా ఎన్నికల ప్రచారాలు ఉండాలని, ఈ మేరకు తగిన షెడ్యూల్‌ను తయారు చేసుకోవాలని డిప్యూటీ సిఎంకు సూచించారు. కాగా, జార్కండ్ రాష్ట్రం నవంబరు 13,20 తేదీల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఎఐసిసి సీనియర్ పరిశీలకునిగా నియమితులైన డిప్యూటీ సిఎం భట్టి శుక్రవారం రాంచీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకుడు,గోసేవ అయోగ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ రంజన్ ప్రసాద్ ఇతర నేతలు కాంగ్రెస్ శ్రేణులు విమానాశ్రయం వద్ద ఘన స్వాగతం పలికారు.మన రాష్ట్రం నుంచి ఎన్నికల పరిశీలకులుగా ఎఐసిసి ముగ్గురు మంత్రులను నియమించింది. జార్కండ్‌కు డిప్యూటీ సిఎం భట్టి,మహారాష్ట్రకు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్కలను నియమించిన విషయం తెలిసిందే.

# స్కిల్ వర్సిటీకి 100 కోట్లు

>> కారులు ఉన్నారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తున్న విషయం తెలిసిందే. యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్‌గా ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్రాను నియమించిన సంగతి తెలిసిందే. యువతలో నైపుణ్యం పెంచేలా రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలోని బేగరికంచెలో రేవంత్ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసింది. ఇటీవలే సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ స్కిల్ యూనివర్సిటీలో 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణను ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. ప్రతి ఏడాది లక్ష మందికి శిక్షణ ఇచ్చేలా రానున్న కాలంలో ఈ యూనివర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగుతాయి. నవంబర్ 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్సిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతానికి ప్రాధాన్యం ఉన్న ఆరు కోర్సులతో మొదలు పెట్టి క్రమంగా కోర్సులను పెంచనున్నారు.

# మూటల కోసమే 'మూసీ ప్రేమ'

>>రేవంత్‌రెడ్డికి రూ.50లక్షలు పట్టే బ్యాగ్ కొనిస్తా...ఎందుకంటే సిఎం రేవంత్‌కు బ్యాగులు అవసరం, ఢిల్లీకి డబ్బులు మోయాలి కాబట్టి, మా పార్టీ తరఫున గిఫ్ట్‌గా పంపిస్తానని సెటైర్లు వేశారు. రూ.25వేల కోట్లతో మూసీ ప్రక్షాళన చేయవచ్చని, మూసీ సుందరీకరణకు రూ.1.50లక్షల కోట్లు ఎందుకని ప్రశ్నించారు. నోట్ల రద్దు సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాటలు మార్చినట్లు, మూసీపై రేవంత్ రోజుకో మాట మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మూసీ సుందరీకరణ అనే పదం మాట్లాడిందే మొదట రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెప్పింది కూడా రేవంత్‌రెడ్డేనని అన్నారు. మూసీపై ప్రభుత్వం అస్సలు సర్వేనే చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంచేసినపాపం బయటకురావడంతో ముఖ్యమంత్రికి ముచ్చెమటలు పడుతున్నాయని అన్నారు. గ్రాఫిక్స్ మాయాజాలంతో రేవంత్ అబద్దాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.16,634 కోట్లతో మూసీ ప్రక్షాళనను కెసిఆర్ ప్రభుత్వం డిపిఆర్ సిద్ధంచేసిందని, మూసీపై ఎక్స్‌ప్రెస్ హైవేలను నిర్మించాలనుకున్నామని, మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రెజెంటేషన్ పేరుతో రేవంత్ పరువు తీసుకున్నారని, చేయని సర్వేను చేసినట్లుగా అబద్దాలు చెప్పారన్నారు. మూసీ బ్యూటిఫికేషన్ కాదు... లూటిఫికేషన్ అని వ్యాఖ్యానించారు. మూసీతో పాటు ఆరు గ్యారంటీల అమలుపై కూడా అసెంబ్లీలో చర్చకు సిద్ధం, అసెంబ్లీ... అసెంబ్లీలా నడవడం లేదు... ప్రతిపక్షానికి మైక్ ఇవ్వటం లేదు' అని పేర్కొన్నారు.

మూసీ శుద్ధి చేయటాన్ని వ్యతిరేకం కాదు, దోచుకోవటాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నాం అని స్పష్టం చేశారు. ఇమ్లిమన్ బస్ స్టేషన్, మెట్రో స్టేషన్ కూడా మూసీ రివర్ బెడ్‌లోనే ఉన్నాయని, బఫర్ జోన్‌లో ఉన్న ప్రతి ఇంటికి ప్రభుత్వమే పర్మిషన్ ఇచ్చిందని తెలిపారు. ఒక్క పేదవాడి కడుపు కూడా కొట్టకుండా...నాగోల్,ఉప్పల్‌భగాయత్ ప్రాంతంలో మూసీని సుందరీకరించామన్నారు. మూసీకి పురిట్లోనే రేవంత్‌రెడ్డి ఉరేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి మాదిరి కాకుండా... నల్లగొండ మంత్రులు విషయం తెలుసుకుని మాట్లాడాలని కెటిఆర్ అన్నారు. నాచారం, జీడిమెట్ల, బాలానగర్,మల్లాపూర్ నుంచి కొన్ని వ్యర్థాలు 90శాతానికి పైగా మూసీలో కలుస్తున్నాయని తెలిపారు. కాలుష్యం బారినపడి మురికి కూపంగా మారిన భారత దేశ నదుల్లో మూసీ అగ్రభాగాన ఉందన్నారు. 2015 నివేదికనే ఈ విషయం చెబుతోందని, తాము అధికారంలోకి వచ్చింది, 2014లో అని గుర్తు చేశారు. ఏడాది కాలంలోనే తాము మురికి కూపంగా మార్చలేదన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 19-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
విదియ ఉ.9.49
భరణి ఉ.10.46
వర్జ్యం : రా.9.38-11.05
దు.ఉ.6.09-7.44
శుభసమయం:ఉ.7.45-8.30,సా.4.00-5.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం :** ముఖ్యవిషయాలలో పెద్దల సలహాలు తీసుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**మిథునం:** ఎంత శ్రమించినా ఫలితం దక్కదు. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు, చికాకు పరుస్తాయి.

**కర్కాటకం :** చాకచక్యంగా పట్టుదలతో కొన్ని కార్యక్రమాలు చివరికి పూర్తి చేస్తారు.

**సింహం:** వివాహ, ఉద్యోగ యత్నాలు నిదానంగా పూర్తిచేస్తారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య:** శ్రమానంతరం పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగులకు విధి నిర్వాహణలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**తుల :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** చర్చగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. వ్యవహారాలలో ఆటంకాలు చికాకు పరుస్తాయి.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు వేధిస్తాయి. ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా వుంటాయి.

**మకరం:** ఉద్యోగ, వివాహ యత్నాలు మందకొడిగా సాగుతాయి. ఇంటా బయటా ఒత్తిడులు ఎదురై చికాకు పెడతాయి.

**కుంభం:** నూతన పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం:** శుభవార్తలు అందుకొంటారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 579730
2nd Prize Rs.7000/- 38583
3rd Prize Rs.3500/-
05513 16119 48632 66832 73784
77034 81131 85308 86011 99584
4th Prize Rs.200/-
0270 2334 2370 3193 4295
4326 5753 6262 6875 9201
5th Prize Rs.100/-
0649 2518 2803 3207 4682
5868 6198 6304 8502 9609
6th Prize Rs.50/-
0104 2439 4406 6614 7827 9058
0164 2861 4550 6683 8092 9139
0245 3188 4677 6765 8148 9145
0325 3218 4813 6785 8226 9151
0383 3354 4946 6852 8363 9154
0569 3374 5173 6913 8581 9174
0865 3495 5296 6914 8585 9291
0956 3555 5353 6960 8599 9334
0974 3594 5503 7124 8617 9378
1051 3764 5518 7384 8688 9498
1063 3833 5703 7396 8702 9637
1357 3905 5745 7397 8714 9804
1894 4048 5949 7470 8753 9808
1985 4128 6192 7530 8831 9861
2000 4178 6399 7572 8838 9975
2050 4361 6475 7580 8967
2159 4385 6558 7627 9016

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 960771
2nd Prize Rs.7000/- 09685
3rd Prize Rs.3500/-
21022 25002 26728 33154 39819
59540 70990 72357 79912 83222
4th Prize Rs.200/-
0680 2618 2664 5366 6105
7596 8547 8819 9324 9359
5th Prize Rs.100/-
1970 2041 2746 2787 3637
3972 4486 8225 9182 9794
6th Prize Rs.50/-
0089 1478 2790 4979 6459 8648
0142 1515 2817 5260 6577 8696
0204 1534 2827 5367 6868 8775
0264 1542 3045 5427 7005 8932
0488 1661 3117 5663 7099 8950
0567 1726 3476 5699 7113 9039
0711 1825 3479 5968 7637 9270
0751 1982 3762 6003 7683 9503
0913 2013 4024 6017 7810 9557
1013 2051 4193 6053 7970 9684
1033 2238 4402 6138 7997 9792
1045 2284 4439 6150 8065 9853
1101 2285 4489 6193 8144 9866
1128 2297 4550 6275 8195 9880
1210 2581 4633 6305 8339 9887
1272 2603 4754 6322 8468
1308 2707 4867 6452 8645

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 493313
2nd Prize Rs.7000/- 63251
3rd Prize Rs.3500/-
14490 43844 48594 49084 50156
64609 73658 79616 91817 94123
4th Prize Rs.200/-
0874 2013 2963 3582 4516
7166 7759 7860 8409 9357
5th Prize Rs.100/-
3368 3431 5345 5368 5716
6389 6670 8685 9409 9633
6th Prize Rs.50/-
0173 1547 3884 5026 7035 8908
0250 1771 3984 5082 7150 9152
0257 1852 4104 5086 7331 9237
0309 2474 4107 5141 7365 9241
0634 2510 4153 5630 7471 9309
0643 2562 4190 5688 7511 9368
0661 2746 4203 5761 7777 9440
0684 2841 4432 5778 7786 9464
0686 2855 4527 5841 7790 9505
0746 2966 4546 5870 7831 9618
0804 3115 4567 5904 8254 9710
0883 3204 4598 6049 8334 9757
0956 3491 4689 6105 8373 9758
0983 3653 4747 6427 8431 9903
1033 3673 4846 6643 8492 9941
1298 3807 4888 6766 8867
1373 3862 4943 7017 8887

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 987846
2nd Prize Rs.7000/- 41474
3rd Prize Rs.3500/-
13667 14894 19655 24523 66888
72050 86648 91914 97364 98103
4th Prize Rs.200/-
0167 0510 0930 1392 2590
3790 4521 4816 6257 8560
5th Prize Rs.100/-
0359 1995 2250 2280 3263
3424 3948 4409 5331 6512
6th Prize Rs.50/-
0059 1633 3317 4860 6818 7908
0063 1838 3352 5121 7015 8212
0308 1859 3700 5140 7099 8291
0355 1986 3751 5177 7114 8567
0399 2049 3904 5235 7143 8890
0505 2297 4064 5334 7217 9116
0761 2500 4106 5473 7242 9225
0833 2661 4141 5476 7314 9322
0858 2757 4155 5514 7336 9414
1264 2787 4191 5718 7342 9450
1267 2822 4199 5747 7575 9630
1402 2901 4390 5988 7655 9716
1449 2986 4413 6286 7713 9771
1452 2988 4422 6358 7732 9787
1593 3066 4457 6443 7829 9820
1602 3180 4484 6465 7831
1618 3217 4646 6701 7902

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 135305
2nd Prize Rs.7000/- 54695
3rd Prize Rs.3500/-
01705 10342 13596 32837 60870
62624 68635 74468 76642 82719
4th Prize Rs.200/-
1079 2278 2471 3228 5618
7132 7294 7485 9242 9979
5th Prize Rs.100/-
0198 0623 0879 4971 5485
5895 6013 6552 7497 8358
6th Prize Rs.50/-
0069 1726 3326 5048 6886 8231
0070 1916 3363 5239 6918 8270
0164 1961 3372 5257 7140 8356
0331 2113 3520 5326 7155 8575
0488 2126 3651 5442 7299 8747
0514 2131 3683 5557 7434 8763
0550 2269 4087 5568 7613 8995
0595 2531 4117 5685 7652 9220
0621 2667 4250 5779 7655 9308
0902 2713 4266 5791 7656 9625
0910 2802 4430 6138 7763 9740
0997 2962 4448 6152 7784 9853
1010 3050 4609 6160 7869 9874
1185 3088 4701 6269 8116 9924
1467 3116 4731 6365 8124 9987
1571 3127 4785 6747 8182
1624 3232 4944 6750 8187

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 266460
2nd Prize Rs.7000/- 05680
3rd Prize Rs.3500/-
05221 05641 28411 32903 50039
54539 58501 71046 88563 93200
4th Prize Rs.200/-
2835 3267 3639 5095 5138
6049 6072 6127 7712 8125
5th Prize Rs.100/-
2122 3958 5799 6178 6336
6784 7411 7464 7751 9159
6th Prize Rs.50/-
0061 1007 2703 4596 6088 8146
0110 1044 2880 4904 6111 8234
0141 1050 2913 4927 6135 8488
0168 1073 2933 4948 6294 8525
0171 1196 2956 5223 6394 8975
0218 1206 2965 5303 6410 9140
0317 1245 3035 5384 6481 9155
0395 1398 3258 5452 6544 9286
0408 1506 3416 5552 6721 9451
0464 1618 3574 5599 6957 9472
0503 1711 3791 5747 7220 9606
0626 1824 3879 5776 7230 9658
0630 1923 4129 5852 7513 9703
0789 2133 4208 5936 7708 9736
0866 2168 4277 5938 7823 9988
0891 2340 4373 5957 8024
0966 2359 4518 5990 8058

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 778745
2nd Prize Rs.7000/- 40668
3rd Prize Rs.3500/-
14641 26938 53582 54774 56827
56892 56973 59921 77014 97086
4th Prize Rs.200/-
1119 1144 2003 2465 2520
3722 6762 7356 7499 8006
5th Prize Rs.100/-
0034 0938 1064 2798 3183
5087 6496 6514 6770 9349
6th Prize Rs.50/-
0085 1843 3795 4906 6918 7791
0434 1906 3863 5167 6929 8326
0581 1936 3943 5246 7008 8427
0740 1967 3982 5275 7016 8470
0826 2346 3990 5327 7104 8536
0845 2510 4030 5347 7189 8599
1097 2651 4102 5654 7223 8656
1120 2843 4106 5729 7259 8671
1143 3062 4120 5764 7351 8854
1171 3206 4184 5862 7354 9111
1200 3277 4186 6048 7435 9272
1360 3551 4195 6285 7511 9314
1387 3572 4344 6393 7523 9539
1409 3607 4389 6558 7546 9813
1578 3613 4561 6719 7731 9922
1628 3631 4600 6740 7734
1673 3712 4831 6887 7743

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 318199
2nd Prize Rs.7000/- 86919
3rd Prize Rs.3500/-
00766 00809 15650 19717 21441
59876 61500 74424 86644 96963
4th Prize Rs.200/-
1229 1628 2609 2736 3999
5712 6061 6681 7618 8555
5th Prize Rs.100/-
1150 1883 2238 2684 2979
4036 4429 6379 8355 9521
6th Prize Rs.50/-
0070 1814 3365 4930 7097 8880
0137 1824 3478 5007 7101 9046
0376 2022 3507 5021 7148 9051
0388 2023 3558 5110 7321 9105
0421 2153 3766 5156 7424 9301
0472 2218 3958 5286 7518 9511
0534 2237 4061 5565 7588 9599
0552 2445 4314 5624 7709 9691
0827 2622 4323 5645 7842 9694
0866 2715 4329 6048 7873 9741
0934 2752 4331 6286 7880 9765
0955 2945 4332 6366 7947 9808
1163 3073 4487 6649 8153 9815
1241 3110 4561 6668 8342 9890
1365 3128 4760 6800 8356 9920
1549 3272 4849 6807 8424
1656 3310 4916 6896 8827

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 429830
2nd Prize Rs.7000/- 07536
3rd Prize Rs.3500/-
25178 46763 55866 66441 71179
81228 88746 89402 97872 98587
4th Prize Rs.200/-
0492 1658 2131 3529 4284
6185 6932 7715 8086 9565
5th Prize Rs.100/-
1436 3349 3555 4957 5330
6494 6917 7266 7911 9995
6th Prize Rs.50/-
0027 2064 3496 5244 7855 9269
0060 2092 3534 5346 7904 9275
0229 2152 3706 5563 8058 9289
0311 2238 3871 5621 8077 9515
0358 2276 3905 5642 8143 9542
0362 2592 3979 5918 8149 9558
0367 2705 4033 6068 8230 9572
0542 2762 4138 6446 8313 9613
0846 2775 4321 6525 8638 9657
1194 2907 4402 6822 8648 9781
1272 2953 4605 7052 8739 9798
1460 2994 4660 7132 8808 9799
1497 3053 4742 7524 8811 9803
1638 3115 4755 7604 9065 9813
1640 3275 4770 7631 9123 9962
1787 3296 4837 7717 9219
1943 3339 4918 7756 9266

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 356473
2nd Prize Rs.7000/- 40430
3rd Prize Rs.3500/-
14263 23157 24059 25538 25930
29378 32700 44822 64670 89898
4th Prize Rs.200/-
0457 2131 2739 4594 5664
5711 6586 7852 7995 9448
5th Prize Rs.100/-
1996 2025 3059 3103 3674
4673 5141 6662 7096 8693
6th Prize Rs.50/-
0003 1536 2753 5262 6356 7850
0090 1617 2947 5386 6371 8101
0196 1776 3030 5573 6690 8408
0215 1813 3406 5622 6838 8669
0239 1850 3472 5663 6902 8810
0319 1892 3590 5745 7256 8930
0339 1914 3955 5826 7414 9184
0893 1980 4037 5878 7429 9299
0913 2081 4053 5892 7499 9309
0951 2099 4104 6025 7524 9326
1057 2221 4416 6116 7538 9501
1187 2250 4480 6143 7565 9709
1208 2274 4907 6155 7609 9755
1262 2390 4930 6165 7751 9822
1485 2610 4999 6271 7756 9828
1509 2616 5187 6294 7772
1512 2646 5238 6297 7841

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 574412
2nd Prize Rs.7000/- 96783
3rd Prize Rs.3500/-
17472 28333 28642 39479 41392
41816 52470 63620 74927 96326
4th Prize Rs.200/-
0248 2106 2525 3435 6568
6905 7333 7765 8884 9849
5th Prize Rs.100/-
0394 0672 1036 2225 4360
4592 7194 8984 9311 9477
6th Prize Rs.50/-
0004 1259 3611 5033 7056 8218
0015 1467 3682 5335 7163 8336
0038 1510 3711 5371 7176 8565
0137 1536 3738 5432 7379 8590
0279 1556 3804 5527 7403 8691
0293 1606 3885 5531 7442 8745
0338 1942 3901 5560 7494 8793
0384 2008 4010 5575 7522 9128
0404 2275 4066 5861 7525 9395
0508 2321 4208 5920 7539 9492
0554 2467 4211 5976 7542 9557
0615 2498 4246 6184 7627 9659
0624 2909 4260 6275 7686 9758
0692 3164 4267 6291 7772 9770
0766 3287 4469 6381 7846 9777
0819 3340 4508 6682 8068
0847 3560 4795 7031 8100

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 984411
2nd Prize Rs.7000/- 95528
3rd Prize Rs.3500/-
16395 16761 27101 27696 38322
49237 51158 62590 73166 84649
4th Prize Rs.200/-
3714 4285 5324 5647 5976
6595 7137 7281 8175 9788
5th Prize Rs.100/-
0014 0130 1205 1434 2165
2592 3295 4743 5946 9240
6th Prize Rs.50/-
0025 1417 3276 4629 7078 8648
0091 1463 3372 4863 7225 8649
0232 1475 3575 5088 7349 8676
0318 1643 3582 5209 7379 8913
0371 1775 3583 5214 7578 8993
0396 1785 3597 5355 7805 9078
0449 1829 3608 5918 7834 9195
0533 2029 3670 6231 7938 9205
0594 2034 3810 6255 7967 9323
0620 2196 3860 6312 7977 9327
0731 2275 3937 6517 8166 9419
0739 2309 3945 6653 8257 9450
0866 2452 4181 6687 8337 9510
0939 2631 4227 6711 8517 9950
0961 3098 4303 6775 8549 9973
1177 3164 4363 6873 8619
1277 3175 4609 6960 8639

## రౌడీషీటర్ చోటాఖైసర్ దంపతుల ఆస్తులు జప్తు చేసిన ఇడి

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త: జంటనగరాలతోపాటు శివా ర్లలో పలు హత్యలతో పాటు దోపిడీలు, బలవంతపు సెటిల్మెంట్లు, వసూళ్లకు సంబంధించి ప దుల సంఖ్య లో కేసుల్లో నిందితుడుగా వున్న రౌడీషీటర్ చోటా ఖైసర్ అలియాస్ ఖైసర్ పహిల్వాన్ అతని భార్య సహిదా బేగంకు సంబంధించిన కోటీ ఎనిమిది లక్షలరూపాయల ఆస్తులను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జప్తు చేసింది. పశ్చిమ మండల పరిధిలోని హబీబ్‌నగర్ పోలీసు స్టేషన్‌లో చోటా ఖైసర్‌పై రౌ డీషీట్ నమోదు అయివుంది. పలు కేసుల్లో ఇతనికి జైలు శిక్ష కూడా పడింది. ఇతను సొంతంగా ఒక రౌడీ గ్యాంగ్‌ను నడుపుతున్నాడని పోలీసులు చెబుతున్నారు. ఇత ని ముఠాకు ప్రత్యర్థి ముఠాలతో గొడవలు జరగగా ఇందులో రెండు వర్గాల తరపున పలువురు రౌడీలు హత్యకు గురయ్యారు. ఇక ఖైసర్‌పైనా పలు మార్లు హత్యాయత్నం జరిగాయి. కాగా చోటా ఖైసర్ అక్రమంగా సంపాదించిన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. హైదరాబాద్‌లోని ఓ రౌడీషీటర్‌కు సంబంధించిన ఆస్తులను ఈడీ జప్తు చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

## కేంద్ర సర్వీసులకు నిజామాబాద్ పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ సింగన్వార్

### డిచ్‌పల్లి టిఎస్ఎస్‌పి కమాండెంట్ బదిలీ

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త: నిజామాబాద్ పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ సింగన్వార్ కేంద్ర సర్వీసుల్లో భాగంగా సర్దార్ వల్లభ భాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమీలో అసిస్టెంట్‌గా బదిలీ అయ్యారు. పోలీసు అకాడమీలో ఆయన ఐదేళ్లపాటు పనిచేస్తారు. సింగన్వార్ 2012 బ్యాచ్ అధికారి. కాగా ఆయన సతీమణి డిచ్‌పల్లి స్పెషల్ పోలీసు కమాండెంట్‌గా వున్న రోహిణి ప్రియదర్శిని కూడా బదిలీ అయ్యారు. రోహిణి ప్రియదర్శిని కూడా 2012 బ్యాచ్ అధికారి. ఆమెను డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా నిజామాబాద్ పోలీసు కమిషనర్‌గా ఇంకా ఎవరినీ నియమించలేదు.

## హైకోర్టులో రాధాకిషన్‌రావు బెయిల్ పిటిషన్ దాఖలు

### ఫోన్ ట్యాపింగ్ కేసు..

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి ఏడు నెలలుగా చంచల్‌గూడ జైల్లో వున్న టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం నాడు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఇంతకు ముందు రాధాకిషన్ రావు దాఖలు చేసిన పలు బెయిల్ పిటిషన్లను నాంపల్లి కోర్టు డిస్మిస్ చేయడం తెలిసిందే. దీంతో ఆయన బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. రాధాకిషన్ రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దా ఖలు చేయాలని హైకోర్టు పోలీసు శాఖను ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను ఈ నెల 23వ తేదీకి వాయిదా వేసింది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో రాధాకిషన్ రావు ఎ4గా వున్నారు. కాగా ఈ కేసులో ఎ1గా వున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు, మరో కీలక నిందితుడు శ్రవణ్ రావులు అమెరికాలో వుండగా వారిని అరెస్టు చేసేందుకు పోలీసు శాఖ ప్రయత్నాలు చేస్తుండడం తెలిసిందే.



గాంధీనగర్‌లో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ముఠా గోపాల్, స్థానిక కార్పొరేటర్ పావనీ వినయకుమార్‌తో కలిసి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

## మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇళ్లను కూల్చడం అన్యాయం

### కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 18, ప్రభాతవార్త: మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చడం న్యాయం కాదని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీనగర్ డివిజన్‌లో రూ.50లక్షలతో స్థానిక హరిత అపార్ట్‌మెంట్ లేన్, వాల్మీకినగర్ ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ వాటర్‌కు సంబంధించి నిర్మాణ పనులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్‌తో కలిసి కేంద్ర మంత్రి ప్రారంభించి ప్రసంగించారు. మూసీపరీవాహక ప్రాంతాల్లో ముప్పై నుంచి నలభై యేళ్లుగా నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేయవద్దని, ఈ ప్రాజెక్టు పునరుజ్జీవన చర్యలను తాము వ్యతిరేకించడం లేదని, నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించి అభివృద్ధి చేయాలన్నారు. హైదరాబాద్ నగరంలో అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గాలేని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ వ్యవస్థ లేని కారణంగా అనేక ప్రాంతాల్లో మంచినీటి పైప్‌లైన్‌లలో మురుగునీరు కలవడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారని, వర్షాకాలంలో నీటమునిగి అనేక ఇబ్బందులు ఎదురవు యతున్నాయన్నారు. ప్రస్తుతం ముప్పై శాతం జనాభా హైదరాబాద్‌లో నివాసముంటున్నారని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగరంలో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కోసం నిధుల కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించడంతో పాటు, పైప్‌లైన్‌లను మెరుగుపరిచే విధంగా ప్రతిపాదనలు పంపే ప్రయత్నం ప్రభుత్వం చేయాలన్నారు.

# మూసీపై ప్రతిపక్షాలది నీచరాజకీయం

### రాజకీయాలకు అతీతంగా చెరువులు, నదులను కాపాడుకోవాలి

### సచివాలయంలో మీడియా ప్రతినిధుల సమావేశంలో

### మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త: మూసీ నది ప్రక్షాళనపై ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు నీచ రాజకీయాలు చేస్తున్నాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విమర్శించారు. మూసీ పక్కన నివసించే ఏ ఒక్క పేదవానికీ అన్యాయం జరుగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా చెరువులు, నదులను కాపాడే బాధ్యత ప్రజలందరిపై ఉందని స్పష్టం చేశారు. 2016లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీ రివర్ డెవలప్‌మెంట్ బోర్డు జీఓ ఎంఎస్ 7ను తీసుకువచ్చిందనీ, మూసీ రివర్ బౌండరీస్‌ను సైతం గత ప్రభుత్వమే నిర్ణయించిందని గుర్తు చేశారు. మూసీ ప్రాజెక్టు పునరుజ్జీవ కార్యాచరణలో భాగంగా నిర్వాసితుల కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. గత ప్రభుత్వం మూసీ శుద్ధీకరణకు సంబంధించి ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందనీ, దానికి డైరెక్టర్ మినిస్టర్ కూడా ఇచ్చి ఇప్పుడు దానినే రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. మూసీని కాపాడు కోవడం ఒక్క రోజులో సాధ్యమయ్యే పని కాదనీ, ఈ ప్రాజెక్టు కొత్తది కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా 14 గ్రామాలు మల్లన్నసాగర్‌లో మునిగిపోయాయనీ, భూ నిర్వాసితులకు ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు. మీరు తెచ్చిన రెండు భూ సేకరణ చట్టాలను హైకోర్టు కొట్టివేసిందనీ, భూ నిర్వాసితుల పోరాటంపై పోలీసులతో జులుం, లాఠీ చార్జీలు చేయించింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని నిలదీశారు. మూసీ ప్రక్షాళనపై ప్రతిపక్షాల మాటలను పూర్తిగా ఖండిస్తున్నామనీ, గాలి మాటలు, అబద్ధపు ఆరోపణలు ఇవి కాదు రాజకీయమంటే అని స్పష్టం చేశారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రియల్ ఎస్టేట్ ఎలా సాగిందో ప్రజలకు తెలుసనీ, కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి రుణాలు ఎలా తీసుకున్నారో ప్రజలందరికీ పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా నిర్వాసితులయ్యే అందరినీ ఆదుకుంటామనీ, ఆ కుటుంబాల్లో అభద్రత ఉండకూడదనీ, దానికి మేము బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు బురద రాజకీయాలు చేయడం ఇకనైనా మానుకోవాలనీ, ప్రజలు అన్ని విషయాలు ఆలోచిస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ్మ స్పష్టం చేశారు.



# నౌహేరాషేక్ బెయిల్ రద్దు చేసిన సుప్రీంకోర్టు

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త: పలు రకాల స్కీంల పేరిట లక్ష మందికి పైగా అమాయకులను నిండా ముంచి ఐదు వేల కోట్ల రూపాయలు వసూలు చేసి బిచాణా ఎత్తివేసిన హీరా గోల్డ్ అధినేత, నగరానికి చెందిన నౌహేరా షేక్ బెయిల్‌ను సుప్రీం కోర్టు శుక్రవారం రద్దు చేసింది. దశాబ్ద కాలం పాటు నౌహేరా షేక్ సాగించిన ఆక్రమ దందాలను మజ్లిస్ పార్టీ 2018లో రట్టు చేయడం తెలిసిందే. అప్పట్లో హీరా గోల్డ్ మోసాలను వెలుగులోకి తేవడంతో పాటు వందల సంఖ్యలో బాధితుల ను ఏకంగా బషీర్‌బాగ్‌లోని పోలీసు కమిషనర్ కార్యాలయానికి మజ్లిస్ పార్టీ తీసుకురావడం సంచలనం రేపింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ఆఖ రుకు గల్ఫ్ దేశాలలోనూ హీరా గోల్డ్ మోసాలు వున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. తక్కువ ధరకు బంగారు నగలు, వజ్రాల నగలు ఇస్తానని అమాయకులను న మ్మించిన నౌహేరా షేక్ వందల కోట్ల రూపాయలను దండుకుంది. దీంతో పాటు అధిక వడ్డీ పేరుతోనూ వందల కోట్ల రూపాయలను అమాయకుల నుంచి వసూలు చేసింది. 2018 డిసెంబర్‌లో నౌహేరా షేక్‌ను ముంబాయి పోలీసులు అరెస్టు చేయగా చాలా కాలం పాటు ఆమె జైల్లో వున్నారు. అయితే బెయిల్‌పై విడుదలయ్యాక నౌహేరా షేక్ పలుమార్లు మీడియా సమావేశాలు నిర్వహించి తాను ఎవరినీ మోసం చేయలేదని, అందరి డబ్బులు చెల్లిస్తానని ప్రకటించింది అయితే ఆమె తన మాట లను నిలుపుకోలేదు. మరోవైపు గత ఏడాది నౌహేరా షేక్‌కు సంబంధించిన 40 కోట్ల రూపాయల ఆస్తులను ఈడీ అధికారులు జప్తు చేశారు. టోలీచౌకిలోని నౌహేరా షేక్‌కు కళ్లు చెదిరే భవనంతో పాటు విలువైన ఆస్తులున్నాయి. దీంతో పాటు తెలుగు రాష్ట్రాల్లో వందల కోట్ల రూపాయల విలువచేసే భూములు, స్థిర చరాస్తులు వున్నాయి. పలు గల్ఫ్ దేశాలలో అక్కడి షేక్‌లను కూడా నౌహేరా షేక్ మోసం చేసిందని అభియోగాలున్నాయి. కాగా నౌహేరా షేక్ బెయిల్‌ను రద్దు చేయాలని కొంతకాలం గా ఈడీతో పాటు ముంబాయి పోలీసులు కోరుతున్నారు. దీనిపై విచారించిన సుప్రీం కోర్టు శుక్రవారం నాడు ఆమె బెయిల్‌ను రద్దు చేయడంతో పాటూ ఆమెపై నమోదైన అన్ని కేసులను సత్వరం విచారించి, బాధితు లకు న్యాయం చేయాలని ఈడీని ఆదేశించింది. దీంతో నౌహేరా షేక్‌ను ఈడీ అధికారులు ఎప్పు డైనా అరెస్టు చేసే వీలుంది.

## పెసర్లు కొనుగోలుకు మార్క్‌ఫెడ్ నిరాకరణ

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త: ఇటీవల కురిసిన వర్షాలతో తడిసిపోయిన పెసర్లను కొనుగోలు చేసేందుకు మార్క్‌ఫెడ్ నిరాకరిస్తోంది. నాఫెడ్ నిబంధనలు ప్రకారం తడిసిన పెసలను కొనుగోలు చేయడం జరగ దని మార్క్‌ఫెడ్ అధికారులు తేల్చిచెబుతున్నారు. దీంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. నిబంధనల ప్రకారం పెసర్లలో తేమ శాతం 12 కంటే మించితే వాటిని కొనుగోలు చేయలేమని అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 64 వేల ఎకరాల్లో పెసరను సాగైంది. తద్వారా 17,800 టన్నుల మేర దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోని అత్యధికంగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం, మహ బూబాబాద్, కామారెడ్డి తదితర జిల్లాల్లో అత్యధికంగా రైతులు పెసర్లను సాగు చేశారు.


भारतीय प्रौद्योगिकी संस्थान खड़गपुर
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్‌పూర్

ప్రకటన నం.: R/12/2024

ఈ సంస్థ భారత జాతీయుల నుండి సేఫ్టీ ఆఫీసర్ స్థానానికి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

విద్యార్హత, అనుభవం మరియు తాజా సమాచారాన్ని గురించిన వివరాలకు:

http://www.iitkgp.ac.in/non-teaching-positions వీక్షించండి.

రిజిస్ట్రార్

CBC 21255/12/0011/2425


## మాజీమంత్రి హరీశ్‌రావు బంధువులపై మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), అక్టోబరు 18, ప్రభాతవార్త: తెలంగాణ మాజీ మంత్రి హరీష్‌రావు బంధువులపై మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. తన ఇంటిని ఆక్రమించి, అక్రమంగా ప్రవేశం చారంటూ ఓ వ్యక్తి ఇచ్చిన పిర్యాదు ఆధారంగా మాజీమంత్రి హరీష్‌రావు తమ్ముడు, మరదలు, మేనమామతో పాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సదరు నిర్మాణం కోర్టు వివాదంలో ఉండగా, తాజాగా కేసు నమోదు కావడం సంచలనంగా మారింది. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మియాపూర్ మాత శ్రీనగర్‌లో దండు లచ్చిరాజు, జానకీరామరాజు అనే వ్యక్తులు ఇద్దరు కలిసి ఓ భవనాన్ని నిర్మించారు. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ భవనాన్ని ఫాస్మో హాస్పిటాలిటీ సర్వీసెస్‌కు అద్దెకు ఇచ్చారు. కాగా ఈభవనంలో జానకీరామరాజుకు ఉన్న ప్లాట్లను ఫాస్మో హాస్పిటాలిటీ కొనుగోలు చేసింది. కాగా నిర్మాణ సమయంలో లచ్చిరాజు తనవాటకింద వచ్చిన ఖర్చును చెల్లించకపోవడం వివాదానికి కారణమైంది. ప్రస్తుతం ఈ భవనంలో కార్యాలయం, కాలేజీ, ప్లాట్లు ఉండగా, మొత్తం భవనాన్ని తమ ఆధీనంలోకి ఫాస్మో కంపెనీ తీసుకుందని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై వివాదం కోర్టుకు చేరగా, 2019నుంచి వివాదం కోర్టులో ఉంది. ప్రస్తుతం ఫాస్మో హాస్పిటాలిటీ కోర్టు ఇంజక్షన్ ఆర్డర్‌తో భవనం ఆధీనంలో ఉంచుకున్నారు. కాగా దండు లచ్చిరాజు ఈమధ్య కాలంలో చిట్టిబాబు అనే వ్యక్తికి తన భాగాన్ని జిపిఏ చేశాడు. జిపిఏ చేసుకున్న వ్యక్తి భవనంలోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తే ఫాస్మో హాస్పిటాలిటీ యాజమాన్యం అడ్డుకుంటున్నారని చిట్టిబాబు పిర్యాదు చేశాడు. ఈ పిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు ఫాస్మో హాస్పిటాలిటీకి చెందిన తన్నీరు గౌతం, తన్నీరు పద్మజారావు, బోయినపల్లి వెంకటేశ్వరరావు, గోని రాజ్‌కుమార్‌గౌడ్, గారపాటి నాగరవి, జంపన ప్రభావతిలతో పాటు మొత్తం 8మందిపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు నమోదైన వారిలో మాజీ మంత్రి హరీష్‌రావు సోదరుడు, సోదరుడి భార్య, మేనమామలు ఉన్నట్లు తెలుస్తుంది. ఈమేరకు మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.


F.No.A-60011/6/2023
భారత ప్రభుత్వం
శాసన మరియు న్యాయ మంత్రిత్వ శాఖ
శాసన మరియు న్యాయ చట్టవ్యవహారాల విభాగం
సెంట్రల్ ఏజెన్సీ సెక్షన్

సెంట్రల్ ఏజెన్సీ సెక్షన్, చట్ట వ్యవహారాల విభాగం (DoLA) శాసన మరియు న్యాయ మంత్రిత్వ శాఖ ఈ కార్యాలయం యొక్క అవసరం మేరకు, చట్ట సంబంధిత లిటిగేషన్ వ్యవహారాల యొక్క నిర్దేశిత పరిధిపై వృత్తి సర్వీసెస్‌ల ఏర్పాటు కొరకు పూర్తి కాంట్రాక్ట్ ప్రాతిపదికన 5 ఉద్యోగాలకు యువ వృత్తిదారుల స్థానాల కొరకు దరఖాస్తులు కోరుతోంది. విభాగపు పోర్టల్ https://legalaffairs.gov.inపై దరఖాస్తు నమూనా అందుబాటులో ఉంది. సంబంధిత జత చేయబడిన పత్రాలతోసహా దరఖాస్తు స్కాన్డ్ చేసి మెయిల్ ద్వారా మాత్రమే Saji.gopinathp@nic.in వీరికి చివరి తేదీన గాని లేదా ముందుగా, వార్తాపత్రికలలో ప్రకటన ప్రచురణ యొక్క రోజు నుండి 30 రోజులలోగా పంపవలెను. దరఖాస్తులు ఇ-మెయిల్ ద్వారా మాత్రమే దాఖలు చేయవలెను. చివరి తేదీ తర్వాత అందిన లేదా తిన్నగా లేదా పోస్ట్ ద్వారా అందిన దరఖాస్తులు పరిగణింపబడవు. నియమాలు నిబంధనలు అర్హతా ప్రమాణాలు, విద్యార్హతలు, అనుభవం, వేతనం తదితర వివరాలకు దయచేసి url: https://legalaffairs.gov.in పై లాగ్ఆన్ అవ్వండి.

CBC 24201/11/0006/2425


# ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉద్యోగుల జెఎసి విజ్ఞప్తి

### 21లోగా పరిష్కరించాలి.. లేకపోతే 22న భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి విజ్ఞప్తి చేసింది. సీఎస్‌తోపాటు ముఖ్యమంత్రి కార్యదర్శి శేషాద్రికి కూడా వినతిపత్రం ఇచ్చినట్టు జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై ఈ నెల 21లోపుగాన ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే.. ఉద్యోగుల ఒత్తిడి మేరకు ఈ నెల 22న భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని జేఏసీ నాయకులు సీఎస్‌కి తెలిపారు. తెలంగాణలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల్లో కొన్నిటిని తీర్చినందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నట్టు తెలిపారు. అయితే రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటైతే పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను, పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని .. పీఆర్సీ ఏర్పాటు చేసి మెరుగైన ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలుచేస్తామని అలాగే ఉద్యోగ, పెన్షనర్లందరికీ హెల్త్‌కార్డులను మంజూరు చేస్తామని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేస్తామని చెప్పారని జేఏసీ నాయకులు తెలిపారు. వాటితోపాటు 317 జీవోలో జరిగిన అనేక తప్పులను సవరించి ఉద్యోగులందరికీ న్యాయం చేసేట్టుగా అనే ఉద్యోగ అనుకూల విధానాలను చేపడతామని చేయడంతో యావత్ తెలంగాణ ఉద్యోగవర్గం కొత్త ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో మద్దతుగా నిలవడం జరిగిందని తెలిపారు. ఈ నెల 21 వరకు సమస్యల పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని.. లేకపోతే ఈ నెల 22న భవిష్యత్ కార్యాచరణను ప్రకటిద్దామని జేఏసీ సంఘాలు అభిప్రాయపడుతున్నాయని.. అందుకే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు.


सी डैक CDAC
డిజైన్ లింక్ ఇన్సెంటివ్
ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ

సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (C-DAC) బెంగళూరు
(భారత ప్రభుత్వం, IT మరియు ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ యొక్క ఒక విజ్ఞాన శాస్త్ర సంఘం)
C-DAC knowledge పార్క్, నం.1, ఓల్డ్ మద్రాస్ రోడ్, బైలప్పనహళ్లి,
బెంగళూరు - 560 038
ఫోన్: +91-80-25093400

ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానిస్తూ ప్రకటన
EOI No: C-DAC (KP)/EOI-TOT/2024-2025

దేశ వ్యాప్తంగా గృహ సంబంధిత స్టార్టప్‌లు, MSMEs మరియు అకాడమియాలకు చిప్ డిజైన్ మరియు ఫ్యాబ్రికేషన్ సేవల నిమిత్తం అందుబాటు సౌలభ్యం ఏర్పాటు కొరకు ఒన్-స్టాప్ కేంద్రీకృత హబ్‌గా C-DAC బెంగళూరు వద్ద స్థాపించబడిన ChipIN కేంద్రం సేవలందిస్తుంది. DLI ప్రోగ్రాంలో భాగంగా డిజైన్, మౌలిక సపోర్ట్ చొరవ క్రింద MSMEs మరియు స్టార్టప్‌లు మరింతగా MPW ప్రోటోటైపింగ్, ప్యాకేజింగ్, పోస్ట్-సిలికాన్ వేలిడేషన్ వంటి సర్వీస్‌లు సమకూర్చడానికి జాబితాలో చేర్పు నిమిత్తం అర్హులైన సర్వీస్ ప్రొవైడర్‌ల నుండి ది చిప్‌ఇన్ సెంటర్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మరిన్ని ఎక్కువ వివరాలకు మరియు దరఖాస్తు పెట్టుకోవడానికి https://eprocure.gov.in/eprocure/app మరియు https://www.cdac.in వద్ద టెండర్/EOI సెక్షన్ దయచేసి దర్శించండి.

https://chips-dli.gov.in/
https://cdac.in/

CBC 06113/12/0001/2425


## ప్రభుత్వ ఆస్పత్రులకు పోలీస్ భద్రత

### ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త : ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బందిపై దాడుల నియంత్రణకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లోని సిసి కెమెరాలను స్థానిక పోలీస్ స్టేషన్లకు అనుసంధానించనుంది. భద్రతపై 24 గంటలూ పర్యవేక్షణ చేయడంతో పాటు ప్రధాన గేట్ల వద్ద స్క్రీనింగ్, చెకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనుంది. ప్రైవేట్ ఆసుపత్రుల మాదిరిగానే రోగుల బంధువులకు విజిటర్స్ పాస్‌లను అందించనుంది. వైద్యుల రక్షణకు కమిటీలను సైతం ఏర్పాటు చేయనుంది.

## బిసి కులగణనకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలి

### కిషన్‌రెడ్డి, కూనంనేని, కోదండరామ్‌కు బిసి సంక్షేమం విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త: రాష్ట్రంలో జరగబోయే సమగ్ర కులగణనకి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని బీసీ సంక్షేమం సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని బీసీ కులాల లెక్కలు తేలడానికి తమ వంతుగా బీసీలకి రాజకీయ పార్టీలు అండగా నిలవాలని కోరుతూ శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులకి సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో వినతిపత్రాలు ఇచ్చారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్‌రెడ్డి, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్‌ని కలిసి విజ్ఞప్తి చేసినట్టు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో సమగ్ర కులగణను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో 18ని జారీ చేసిందని తెలిపారు. దీంతో ఇప్పటికే కులగణన ప్రక్రియను ప్రారంభించిందని గుర్తు చేశారు. ఇంటింటి సర్వే నిర్వహించి చారిత్రాత్మకంగా సమగ్ర కులగణన నిర్వహిస్తున్నందున ఈ కులగణన విజయవంతం కావడానికి ఎలాంటి విభేదాలకు, వివాదాలకు తావు లేకుండా కులగణన సవ్యంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. సమగ్రకులగణన అంశంపై ఈ నెల 20న సోమాజీగూడప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష పార్టీల సమావేశానికి హాజరు కావాలని కోరినట్టు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# నిల్వ చికెన్‌కు కలరింగ్.. తిన్నారంటే రోగాలు ఖాయం

### బాలయ్య చికెన్ సెంటర్లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

### గుర్తించిన 700 కిలోల కుళ్లిన మాంసం.. చికెన్ సెంటర్ సీజ్



బేగంపేట ప్రకాశంనగర్‌లో బాలయ్య చికెన్ సెంటర్‌లో తనిఖీలు చేస్తున్న అధికారులు

హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 18, ప్రభాతవార్త: బేగంపేట ప్రకాశం నగర్‌లో నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫుడ్‌సేఫ్టీ అధికారులు బాలయ్య చికెన్ సెంటర్లో నిర్వహించిన తని ఖీలలో విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. అక్కడ కుప్పలు కుప్పలుగా ఉన్న కుళ్లిన చికెన్ ను చూసి అధికారులు షాక్ తిన్నారు. కెమికల్స్‌పూసి మద్యం దుకాణాలు, బార్లు, హోటళ్లకు సరఫరా చేస్తున్నారన్న విషయం వారిని విస్మ యానికి గురి చేసింది. 700కేజీల కుళ్లిన చికెన్‌ను అధికారులు సీజ్ చేసారు.కుళ్లిన చికెన్‌ను కెమికల్స్ కలిపి అమ్మ కాలు సాగిస్తున్నట్లు గుర్తించారు. వారు తనిఖీల్లో గుర్తించారు.గత కొన్నే ళ్లుగా ఇక్కడ గోదాం ఏర్పాటు చేసుకుని కొవ్వు, కాళ్లు, ఎము కలను రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచినట్లు తెలిపారు. నిల్వ ఉంచిన చికెను వీరు మద్యం దుకాణాలు, బార్లు, హోటళ్లకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. కోడిలోని వ్యర్థ పదార్థాలను ఎక్కువ కాలం నిల్వ ఉంచి అమ్మడం వల్ల ఇది తిన్న ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు చాలా ఎక్కువ ఉన్నట్లు వారు పేర్కొన్నారు.గత ఆరు నెలల నుంచి చికెన్ లోని వ్యర్థ పదార్థాలను విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని,ఫ్రిజ్ నుంచి తీవ్రమైన దుర్వాసన వస్తుందని వారు యాజమాన్యం పై కేసులు నమోదు చేసా రు. నిల్వ ఉంచిన కోళ్ల వివిధ భాగాలను నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచి విక్ర యిస్తున్నట్లు తెలియజేసారు.

**అంతా కల్తీమయమేనా?**

ఇటీవల కాలంలో హోటళ్లలో తిండి తినాలంటేనే ప్రజలు జంకుతు న్నారు. అది హోటలైనా, షవర్మా అమ్మే షాప్ అయినా, రోడ్డు పక్కన ఉండే చికెన్ పకోడీ బండి అయినా ఏదైనా రంగుల మాటున అనారోగ్యం పొంచి ఉంది ఆస్పత్రి పాల్జేస్తుండటంతో ఎక్కడ నాణ్యమైన ఆహారం దొరుకుతుందో అర్థం కాని పరిస్థితిలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కారణం ఎప్పుడో తెచ్చిన మాంసాన్ని వండటం లేదా వండిన దాన్నే వేడి చేసి విక్రయించడం,దీంతో ప్రజలు ప్రజలు కాస్త సమయం తీసుకుని ఓపిక తెచ్చుకుని ఆరోగ్యంగా ఉండాలంటే ఇంటి వంటే మేలనిభావించి వండుకునే తినేందుకే మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికైనా ఇలాంటి వారి సమాచారం తెల్సిన వారు సంబంధిత శాఖాధికారులకు తెలియ జేయాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# పత్తి ధరల పతనం

హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త: రాష్ట్రంలో పత్తి ధరలు పతనం అవుతున్నాయి. కాటన్ కార్పొరేషన్ ఇంకా పత్తి కొనుగోలు కేంద్రాలు తెర వకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు, దళారులదే ఇష్టారాజ్యమైంది. ప్రస్తుతం ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలు 7,521 రూపాయలు ఉండగా, ఈ ఏడాది ఇప్పటి వరకూ పత్తి రైతులకు గరిష్ట ధర క్వింటాకు రూ.7,500 మాత్రమే దక్కింది. ఇప్పుడైతే ప్రైవేటు వ్యాపారులు, దళా రులు క్వింటాలు రూ. 5,500 నుండి రూ. 6.300 వరకూ కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఒక్కో రైతులు దాదాపు వెయ్యి నుండి రెండు వేల రూపాయల వరకూ నష్టపోతున్నారు. మరోపక్క వర్షాభావం, వర్షాలు కారణంగా రాష్ట్రంలో పంట దిగుబడి తగ్గింది. వానాకాలం ప్రారంభంలో వర్షాభావ పరిస్థితుల కారణంతో అవి మొలకెత్తక పోవ డంతో రైతులు పత్తి విత్తనాలను రెండు సార్లు నాటారు. తర్వాత ఎడ తెరిపి లేని వర్షాలతో పత్తి మొక్కలు ఏపుగా పెరగలేదు. దీంతో పెట్టు బడి వ్యయం భారీగా పెరిగినా, పత్తి దిగుబడి తగ్గిపోయింది. ఒక్కో ఎక రం లో 10 నుండి 12క్వింటాళ్లు వచ్చేదిగుబడి ప్రస్తుతం 50 శాతానికి పడిపోయింది.


No.18-7/2023-A&A
భారత ప్రభుత్వం
సాంస్కృతిక మంత్రిత్వశాఖ
*****

విషయం : సాంస్కృతిక మంత్రిత్వశాఖ అధీనంలోని నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియాలో డిప్యుటేషన్ ప్రాతిపదికన (సంక్షిప్త గడువు కాంట్రాక్ట్ కలిపి) అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) ఉద్యోగం యొక్క భర్తీకి పునర్-ప్రకటన.

కేంద్ర ప్రభుత్వ, లేదా రాష్ట్ర ప్రభుత్వ లేదా యూనియన్ టెర్రిటరీ పాలన లేదా స్వతంత్ర లేదా చట్టబద్ధమైన సంస్థ లేదా ప్రజారంగ అండర్‌టేకింగ్, లేదా గుర్తింపుగల యూనివర్సిటీ లేదా పరిశోధనా సంస్థల యొక్క అధికారుల నుండి న్యూఢిల్లీ సాంస్కృతిక మంత్రిత్వశాఖ అధీనంలోని నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియాలో (సంక్షిప్త గడువు కాంట్రాక్ట్ కలిపి) డిప్యుటేషన్‌చే (జనరల్/సెంట్రల్ సర్వీస్(గ్రూప్'A') గెజిటెడ్, నాన్-మినిస్టీరియల్) పేమేట్రిక్స్ లో (రూ.144200-218200) లెవెల్ 14లో అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) 01 (ఒక) ఉద్యోగ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానింపబడుతున్నవి.

2. అర్హతా నిబంధలు, విద్యార్హతలు మరియు అనుభవం, దరఖాస్తుఫారం వగైరా వంటి ఇతర వివరాలకు సాంస్కృతిక మంత్రిత్వశాఖ వెబ్‌సైట్ www.indiaculture.gov.in & www.nationalarchives.nic.in పై అందుబాటులో ఉన్నాయి.

3. ప్లైన్ పేపర్‌పైన నిర్దేశిత నమూనాలో టైప్ చేసి డూప్లికేట్‌లో దరఖాస్తులు, పూర్తి కేరీర్ వివరాలు, సవివర విద్యా, వృత్తి అర్హత మరియు అనుభవంతో సహా ప్రోపర్ ఛానల్ ద్వారా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఆర్కైవ్స్ (Estt), నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా, జనపథ్, న్యూఢిల్లీ-110001 వారికి ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురణ (ప్రచురణ యొక్క మొదటి తేదీ మినహాయించుకొని) తేదీ నుండి 45 రోజులలోపుగా పంపవచ్చును. చివరి తేదీ తర్వాత స్వీకరించిన దరఖాస్తులు లేదా అసంపూర్తిగా ఉన్నవి పరిగణించబడవు మరియు తిరస్కరించబడినట్టే.

CBC - 09108/12/0008/2425

వార్త


జీవించడానికి అర్హులైన వారెవ్వరూ భయపడకూడదు. భయమే అపజయాలకు కారకం.

-పుల్లర్

# ప్రకృతితో పరాచకాలొద్దు!

మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని మీద ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ నష్టం, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న మార్పులు, ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సాలకు, విపత్తులకు కారణమవుతున్నాయని ఏనాటి నుంచో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతున్నా పట్టించుకునేవారే లేకుండాపోతున్నారు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల దగ్గర నుంచి మొదలుపెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, ఇంకొక పక్కనగరీకరణ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంటపొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉంది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం మరో దశాబ్దకాలంలో భారత్‌లో జనాభా మరో అదనంగా ముప్పైకోట్లకు పెరుగుతుందని, అందుకు తగ్గట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి ఎగబాకుతుంది. అందులో భాగంగానే అటవీ సంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో దాదాపు ప్రతిరోజూ మూడువందల ఎకరాలకుపైగా అటవీ భూములు అదృశ్యమైపోతున్నాయని ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు వీటన్నింటికి మించి నదీలోయల్లో ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. కొన్ని రకాల ప్లాస్టిక్ కాగితాలు మట్టిలో కలిసిపోవడానికి కొన్నివందల సంవత్సరాలు పడుతుంది. అలాంటి వాటిని నిషేధించినా కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. ఈ ప్లాస్టిక్ పర్యావరణానికి ఎంత నష్టం చేకూరుస్తున్నదో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయని చెప్పొచ్చు. ఎన్ని చట్టాలు చేసినా, మరెందరిపై జరిమానాలు విధించినా వాహనాల సంఖ్య అంతకంతకు పెరిగి కాలుష్యాన్ని రెట్టింపు స్థాయిలో పెంచుతున్నది. ఇక పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు తదితరవన్నీ కలిసి వాయు కాలుష్యాన్ని ఊహించని రీతిలో పెంచుతున్నాయి. దేశరాజధాని ఢిల్లీ లాంటి ప్రదేశంలో వాయుకాలుష్యం ప్రమాదకరస్థాయికి చేరుకున్న సందర్భాలెన్నో ఉన్నాయి. ముఖ్యంగా నవంబర్ నెల వస్తున్నదంటే ఢిల్లీతోపాటు అనేక నగరాల్లో ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. కేవలం వాయుకాలుష్యం వల్లనే పాఠశాలలకు సెలవులు ప్రకటించే పరిస్థితి వచ్చిందంటే అర్థం చేసుకోవచ్చు. ఇక నీటికాలుష్యం పరిస్థితి అదుపు తప్పుతున్నదేమో. పెరుగుతున్న మురికివాడల నుండి వెలువడుతున్న కలుషిత నీరు అంచలంచెలుగా నదుల్లోకి చేరుకొని పెద్ద పెద్ద నదులను మురికి కూపాలుగా మారుస్తున్నాయి. ఇలాంటి కారణాలతో భూమి ఉష్ణోగ్రతపెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉన్నదని శాస్త్రవేత్తల హెచ్చరికలను ఆలకించేవారే లేకుండాపోయారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురియడం లేదు. కురిస్తే అదే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం పెరిగిపోతున్నది. గత మూడు రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా కోస్తాతీరంలో కురుస్తున్న వర్షాలు అందుకు ఉదహరించవచ్చు. మొన్న ఒక్క రోజే నెల్లూరు జిల్లా కావలి సమీపంలోని జలదంకి గ్రామంలో గతంలో ఎన్నడూ కనీవిని ఎరుగని రీతిలో కొన్ని గంటల్లోనే నలభైఎనిమిది సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదు అయింది. ఇక సముద్రం ఆటుపోట్లకు గురై దాదాపు ఇరవై మీటర్లకు పైగా ముందుకు చొచ్చుకువచ్చినట్లు వార్తలు అందుతున్నాయి. కొన్ని చోట్ల గ్రామాల్లోకి కూడా నీరు ప్రవేశించింది. రానురాను ఉపద్రవాలు పెరిగిపోతూ మానవ జీవనాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. యేటా సగటున మూడువందల ఎనభైకి పైగా ఉపద్రవాలు ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. వీటివల్ల లక్షలాది మంది ప్రాణాలు పోగొట్టుకుంటుంటే కోట్ల సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, న్యూజిలాండ్, జపాన్, నేపాల్ లాంటి దేశాల్లో తరచుగావస్తున్న భూకంపాలు బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. సిరియాలో భూకంపం కారణంగా తొమ్మిదివేల మందికిపైగా అసువులు బాశారు. మనదేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూ ప్రకంపనల వార్తలు వింటూనే ఉన్నాం. ముంబయి, కోల్‌కతా, ఢిల్లీ లాంటి దాదాపు డెబ్బైనగరాలకు భూకంపం పొంచి ఉన్నట్లు శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఈ వరదలు, తుఫాన్‌లతో వ్యవసాయ రంగం కుదేలైపోతున్నది. తుఫాన్ బారి నుంచి తీర ప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. ఏదిఏమైనా ఉపద్రవాలనియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగాకృషి చేయాలి. ప్రధానంగా ప్రజల్లో అవగాహన పెంచాలి. ఇందులో ఇలానే నిర్లక్ష్యం చేస్తే మరెన్నో విలయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

అనుభవించడం కంటే, అనుభవం కోసం ఎదురు చూడటంలోనే మనిషి జీవితం ఎక్కువ కాలం గడిచిపోతుంది.



వోల్టేర్

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వవద్దు.



రామకృష్ణ పరమహంస

# ధరల పాపం తలా పిడికెడు

**అన్నదాతలకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటు మార్కెట్‌లో వినియోగదారులు కొనలేక నానా యాతన పడుతున్నారు. ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచి మార్కెట్ నియంత్రిస్తున్నారు. కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఏదిఏమైనా సామాన్యుల జీవితాలను ఈ ధరలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి నల్లధన స్వాములకు ఏ వస్తువుధర ఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కానీ కూలినాలీ చేసుకునేవారు రెక్కాడితే కానీ డొక్కాడని వారు నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి, పరిమిత ఆదాయ వర్గాలకే సమస్య.**

దామెర్ల సాయిబాబ

పదాలకన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు. మనసు కన్నా గొప్పది సంకల్పం. మనపాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగా ప్రజలకు ఇక్కట్లమీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తోంది. ఇతర సమస్యల మాట ఎలాఉన్నా రోజురోజుకూ పెరిగిపోతూ ప్రజా జీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ త్రికరణ శుద్ధిగా జరగడం లేదనిపిస్తున్నది. ధరల నియంత్రణకు సమీక్షలకు, సమావేశాలకు కొరతలేదు. కమిటీల మీద కమిటీలు వేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం. అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామంటూ హెచ్చరికల మీద హెచ్చరికలు జారీచేస్తున్నారు. కానీ ఇవేమీపట్టించుకునే పరిస్థితిలో దళారులులేరు. ప్రస్తుత పాలకులే కాదు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం వాటిని నియంత్రిస్తామని హామీలివ్వడం అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకుని జైళ్లకు పంపుతామని బెదిరించడం ఒక రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడంలేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెటీర్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వం అన్నా అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ అవి రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులు వారివారి విధులను స్వేచ్ఛగా చేయనీయడంలేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయ జోక్యం, తమ సిఫారసులకు లొంగని సమర్థులైన అధికారులను బదలీ వేటుతో శంకరగిరి మాన్యాలకు పంపే సంస్కృతి ఏనాటినుంచో ఆరంభం అయింది. అందుకే గతంలో ఉన్న భయభక్తులు ఇప్పుడులేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పవచ్చు. అవినీతి ఆశలో కొందరు అధికారులు చేయరాని, చేయకూడని పనులకు ఎగబడుతున్నారు. మరికొందరు బిల్లు, బెల్లు అనే తీరులో వ్యవహరిస్తున్నారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు మరికొందరు అక్రమ వ్యాపారస్తులతో మమేకం అయిపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులే కుటుంబసభ్యుల పేరుతో స్వయంగా వ్యాపారాలు చేస్తున్నవారు కూడా ఉన్నారు. ఇదేమీ కొత్త విషయంకాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభం అయినది కూడా కాదు. కానీ ఈ సాంప్రదాయం రానురాను పెరిగిపోతున్నది. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతోంది. ఎన్నికలు కూడా కొంతవరకూ అలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా ఉందని చెప్పకతప్పదు. కొందరు బడా వ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పరుచుకుంటున్నారు. చివరికి ఈ భారం అంతా ప్రజలు భరించక తప్పడంలేదు. దీనితో ఎన్ని కేకలు పెట్టినా మరెన్ని హెచ్చరికలు చేసినా తనను ఏమీ చేయలేరనే ధీమా అక్రమ వ్యాపారుల్లో అంతకంతకూ పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి, అదుపు తప్పడానికి ప్రధాన కారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలంకూడా ఉందనేది నిర్వివాదం. ప్రస్తుతం కందిపప్పు, మినపప్పు తదితర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పప్పులేకాదు పేదలు నిత్యం వాడే కారం, ఉప్పు నూనెల వంటి ధరలు చుక్కలను తాకుతున్నాయి. పప్పుదినుసులు సాగు వివిధ కారణాలతో తగ్గిపోతున్న మాట వాస్తవం. ఈ ఏడాది అధిక వర్షాలు చీడపీడలతో మరింత పడిపోయే అవకాశం ఉన్నట్లు నిపుణులే అంగీకరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులను ముందుగా ఊహించి దీన్ని సొమ్ముచేసుకునేందుకు కొందరు వ్యాపారులు, దళారులు పావులు కదపడం సహజమే. కానీ ఈ విషయంలో పాలకులకు ముందుచూపులేకపోవడం దురదృష్టకరం. గతంలో ఎన్నోసార్లు నిత్యావసర

ఒక్క మాట

వస్తువుల కొరతలు ఏర్పడినప్పుడు ఇతర ప్రాంతాల నుంచి సరుకులు తెప్పించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ధరలు అదుపుచేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. అంతెందుకు ఆమధ్య ఉల్లిగడ్డల ధరలు పెరిగినప్పుడు ప్రజల్లో పాలకుల పట్ల అసంతృప్తి వ్యక్తం అవుతున్న దశలో అప్పటితెలంగాణ ప్రభుత్వం చొరవచూపి ఉల్లిగడ్డలు ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి మార్కెట్లకు తెచ్చి కొంతవరకైనా అందించి ధరలను నియంత్రించగలిగింది. ప్రస్తుతం ఉల్లిగడ్డల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. అయినా అలాంటి ప్రయత్నాలేమీ జరగడంలేదు. ఇక బియ్యం పరిస్థితి అగమ్యగోచరంగాఉంది. వాస్తవంగా గత నాలుగైదేళ్లగా ధాన్యం దిగుబడి ఇబ్బడిముబ్బడిగా పెరిగింది. నిల్వచేసుకోవడానికి కూడా గోదాములేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి స్థితిలో బియ్యం ధరలు తగ్గాలి. కానీ అవి అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రస్తుతం గతంలో ఎప్పుడూ లేనివిధంగా కిలో 60 నుంచి 70 రూపాయలవరకూ అమ్ముతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతున్నది. ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి ధరలు నియంత్రించే విషయంలో శ్రద్ధ తీసుకున్నట్లు కనిపిస్తున్నారు కానీ ఆచరణలో చూపించలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు మన పెద్దలు ఒక పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసారు. కానీ ఆ వ్యవస్థ కూడా రానురాను నిర్వీర్యమైపోయి ప్రజలకు నిత్యం అవసరమయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు, సామాన్యులకు అందుబాటులో లేకుండా ధరలు పెరుగుతున్నప్పుడు ప్రజల ఆకలి తీర్చేందుకు ఒక పద్ధతిప్రకారం కొంతవరకైనా సరుకులు అందించేందుకు ఒకవ్యవస్థను ఏర్పాటుచేసారు. కాలక్రమేణా అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. మన దేశానికి సంబంధించి 1881 ప్రాంతంలో తీవ్రక్షామం ఏర్పడి సరుకులు లభించకపోవడంతో అనేకమంది ఆకలి చావుల బారినపడ్డారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఆకలిచావుల నుంచి బీదాబిక్కి ప్రజలను కాపాడేందుకు ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆహార కొరతలకు మూలకారణం కరవులు. ఆ కరవులు ఎందుకు వస్తున్నాయి? ఎలా నివారించాలి? ఆహార ధాన్యాలు ప్రజలకు సరసమైన ధరల్లో ఎలా అందుబాటులో ఉంచాలి? తదితర అంశాలకు ఆ కమిటీ కొన్నిసూచనలుచేసింది. ఆకలి తీర్చుకునేందుకు ప్రజలు నేరుగా చౌక దుకాణాల ద్వారా కొంతవరకూ సరుకులు అందివ్వడం, ఆదాయం కల్పించేందుకు ప్రభుత్వపరంగా కొన్ని పనులు చేపట్టడం, సరుకులు కొందరి చేతిలో నిల్వ ఉండకుండా చూడటం వంటి సూచనలు చేసింది. అప్పట్లో బ్రిటిష్ పాలకులు ఆ సూచనలు అంతగా పట్టించుకోలేదు. కానీ ఆ తర్వాత 1943లో ఏర్పడిన తీవ్రక్షామంతో దేశవ్యాప్తంగా ఎంతోమంది చనిపోగా ఒక్క బెంగాల్‌లో 30 లక్షలమందికిపైగా ప్రాణాలు కోల్పోవడంతో బ్రిటిష్ పాలకులు బెంబేలెత్తారు. అప్పుడు గతంలో ఆ కమిటీ చేసిన ప్రతిపాదనలు బయటకుతీసారు. ఆనాటి నుంచి అంతోఇంతో అమలుచేస్తున్నారు. అందులో భాగంగానే 1965లో భారతఆహారసంస్థ (ఎఫ్‌సిఐ)ను ఏర్పాటుచేసారు. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పుడు రైతులు నష్టపోకుండా వారి వద్దనుంచి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు ఎఫ్‌సిఐ కొనుగోలు చేస్తుంది. మిల్లర్లు కొనుగోలుచేసే ధాన్యంలో కొంతశాతం విధిగా ఎఫ్‌సిఐకిప్రభుత్వం ప్రకటించిన ధరకు లెవీగా ఇవ్వాల్సిందిగా నిబంధనలు విధించింది. అలా ఉత్పత్తిదారులు నష్టపోకుండా వినియోగదారులకు భారం పడకుండా ధరలు అదుపులో ఉంచేందుకు ఇంకొకపక్క పేద, బడుగు బలహీన వర్గాలకు సబ్సిడీకింద అందించే కార్యక్రమంలో ఎఫ్‌సిఐ కీలక పాత్రవహిస్తోంది. అలాగే ధరలు అదుపుచేసేందుకు నల్లబజారుకు తరలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందుకోసం నిత్యావసర వస్తువుల చట్టాన్ని తీసుకువచ్చి ఆ తర్వాత రైతులు నేరుగా తమ ఉత్పత్తులను వినియోగదారులకు అమ్ముకునేందుకు ప్రత్యేకంగా రైతుబజార్ల విధానం ప్రవేశపెట్టారు. కానీఇవేమీ ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. అన్నదాతలకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటు మార్కెట్‌లో వినియోగదారులు కొనలేక నానా యాతన పడుతున్నారు. ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచి మార్కెట్‌ను నియంత్రిస్తున్నారు. కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఏదిఏమైనా సామాన్యుల జీవితాలను ఈ ధరలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి నల్లధన స్వాములకు ఏ వస్తువు ధర ఎంతపెరిగినా చీకూ చింత ఉండకపోవచ్చు. కానీ కూలీనాలీ చేసుకునేవారు, రెక్కాడితే కానీ డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమిత ఆదాయ వర్గాలకే సమస్య. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ●

# ప్రశ్నార్థకంగా మారిన మహిళల భద్రత!

బి.మధుపాళి

ఈ మధ్యకాలంలో కేంద్ర, రాష్ట్రాల వ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు, ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు లైంగిక వేధింపులు చూస్తూ ఉంటే కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమై అందరి హృదయాల్ని తీవ్రంగా కలిచి వేయకమానదు. ఎందుకంటే ఈ రోజుల్లో ఏ పేపర్ తిరిగేసినా ఏదో ఒక మూలన మహిళలపై అభం, శుభం తెలియని చిన్నారులపై జరుగుతున్న దారుణాలకు సంబంధించిన వార్తలే మనకు తరచుగా కళ్లకుకడుతూ ఉంటాయి. స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇంకను మహిళలకు భద్రత అనేది గగన కుసుమంగా పరిణమించడం అత్యంత దిగ్భ్రాంతికరం. కేంద్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసమని ఎన్ని కఠిన, దిశ చట్టాలు వంటివి తీసుకువచ్చినా మహిళలపై జరుగుతున్న అత్యాచారాల పరంపర నిరంతరం కొనసాగుతుండడం ముఖ్యంగా ఆడపిల్లలు గల తల్లిదండ్రులలో అత్యంత తీవ్రస్థాయిలో భయాందోళన రేకెత్తించే విషయం అనే మాట సత్యదూరం కాదు. పోలీసు, న్యాయవ్యవస్థ మహిళలపై జరుగుతున్న ఇలాంటి అరాచకాలు, దౌర్జన్యాలకు అడ్డుకట్టవేసేందుకు తమ శక్తి వంచన లేకుండా అవిరళ కృషి చేస్తున్నప్పటికీ, మహిళల జీవితాలతో ఆటలాడుకుంటున్న మానవ మృగాలను చాలా తీవ్రస్థాయిలో కఠినంగా శిక్షిస్తున్నప్పటికీ అవి బూడిదలో పోసిన పన్నీరుగా మిగిలిపోతుండటం అత్యంత దురదృష్టకరం. ఏదిఏమైన కేవలం ఒక్క కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు, పోలీసు శాఖ, న్యాయవ్యవస్థ వారే కాకుండా ప్రతి ఒక్క మానవతావాదులు, మానవ హక్కుల సంఘాల వారు, మహిళల భద్రతను కోరుకునే ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై జరుగుతున్న ఇలాంటి అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలో తమవంతుగా భాగస్వాములై మహిళల మాన, ప్రాణాలకు రక్షణ కవచంలా నిలబడి తీరాలి. అంతేకాకుండా గ్రామ, గ్రామాల్లో, నగరాలలోని వీధి వీధిన మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై చాలా తీవ్రస్థాయిలో ఉద్యమించేలా మహిళ అభ్యున్నతి కోరే సంఘాలు ఏర్పడితే మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, దౌర్జన్యాలకు, అరాచకాలకు కొంతలో కొంతైనా అడ్డుకట్ట వేయవచ్చు. ఏదిఏమైనా రానున్న రోజుల్లోనైనా కేంద్ర, రాష్ట్రాల వ్యాప్తంగా మహిళలకు పూర్తిస్థాయిలో రక్షణ చేకూరి, నెలకొన్న అభద్రతాభావం తెరమరుగై, వారి జీవితాలు సుఖ, శాంతి, సంతోషాలతో వర్ధిల్లాలి. యావత్తు మహిళా లోకం ఐకమత్యమే మహాబలం అనే మన పెద్దల నీతి సామెతకు లోబడి అత్యంత ధైర్యసాహసాలతో ఆనాటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సాహస నారిమణి, వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయిలా ముందుకు దూసుకువెళ్లాలి. ఈ సమాజంలో తమపై జరుగుతున్న దారుణఆకృత్యాలను పూర్తిస్థాయిలో నియంత్రించేలా రక్షణ చేకూరేలా చేయమని ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి. తమహక్కులను కాపాడుకోవాలి. వాటి అమలుకు అత్యంత చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి. మహిళలు తమ ఉనికిని గొప్పగా చాటుకోవాలి. ●

# ప్రజావాక్కు



## పాలకులకు కనువిప్పు కలిగేదెప్పుడు?

ప్రజలు ఎంతోనమ్మకంతో తమకేదో ఒరగబెడతారనే ఆశతో ప్రజాప్రతినిధులను చట్టసభలకు ఎన్నుకుంటుంటారు. వాళ్లు మాత్రం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తూ వారి ఆశలపై నీళ్లు చల్లుతుంటారు. ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కండినిండా నిద్ర, కడుపునిండా తినలేని పరిస్థితులను కల్పిస్తుంటారు. అధికారంలో ఉన్నాళ్లు నానా కష్టాలు పెట్టి చివరికి వారి తిరస్కారానికి గురై అధికారాన్నికోల్పోతుంటారు. తమ స్వయంకృతాపరాధంతో పాలకులు ప్రజలు తమకిచ్చిన అవకాశాన్ని పోగొట్టుకుంటుంటారు. అధికారానికి దూరం చేసుకుంటుంటారు. తరతరాలుగా ఇలా జరుగుతూనే ఉంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## నాన్‌స్టాప్ బస్సులు నడపాలి

**ఉదయం** పూట నాన్‌స్టాప్ బస్సులు నడుపుటకు ఆర్టీసీవారు చర్యలు తీసుకోవాలి. ఉదయం ఉద్యోగులు వివిధ కార్యాలయాలకు వెళ్లేవారు చాలా మంది ఉంటారు. నాన్ స్టాప్ బస్సులునడపటంవల్ల చాలామంది ఉద్యోగులకు సమయం ఆదా అవుతుంది. ఇక ఇతర సామాన్య ప్రజలు కూడా ఈ నాన్‌స్టాప్ బస్సుల సేవలు వినియోగించుకోగలుగుతారు. కొంత చార్జీ ఎక్కువైనప్పటికీ ఈ నాన్‌స్టాప్ బస్సుల సేవలు చాలా మంది వినియోగించుకోగలుగుతారు. దీనివల్ల ఆర్టీసీకి కూడా ఆదాయం పెరుగుతుంది. సాయంత్రం సమయంలో కూడా నాన్‌స్టాప్ బస్సులు నడపాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## విస్తరిస్తున్న వ్యాధులు

**ఇటీవల** మండల కేంద్రాలకు దగ్గర ఉన్నగ్రామాల్లో డయేరియాసోకి మరణాలు సంభవించాయి. కేవలం దీనివల్లే అయితే పేషెంట్ బంధువుల అవగాహనలోపం లేక నిర్లక్ష్యం ఉండొచ్చు. సీజనల్ వ్యాధులకు గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా ప్రథమ చికిత్స, ఫీల్డ్ స్టాఫ్ జోక్యం ప్రధానం. పరిస్థితిని బట్టి దగ్గరి వైద్య చికిత్సకు తరలించాలి. చాలావరకు శృతిమించిన తర్వాత వెళ్లి వ్యాధుల స్థాయి దాటి ప్రాణాలుపోతున్నాయి. గ్రామంలో పారిశుధ్యలోపం, కొన్ని మందులు సరిగా దొరక్క, కొనలేని ఆర్థిక దుస్థితి కూడా ఉండొచ్చు. వీటిని నివారించేందుకు గ్రామాల్లో హెల్త్ వాలంటీర్లకు శిక్షణ ఇస్తే చాలా ఉపయోగం.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

## ప్రభుత్వం అప్రమత్తం అవ్వాలి!

**రాష్ట్రానికి** తుఫాను ముప్పు ప్రమాదం పొంచి ఉన్నదని వాతావరణశాఖ ముందస్తు హెచ్చరిక చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా వర్షపు నీరుసవ్యంగా పారేలా డ్రెయిన్లలో పూడికలు తొలగించాలి. కుంటల కట్లను పటిష్టం చేయాలి. ఎక్కడైనా గతంలో పడిన గండ్లను పూడ్చుకుంటే యుద్ధ ప్రాతిపదికన గండ్లను పూడ్చాలి. చెక్ డ్యాంలలో పూడికలు తొలగించి నీటి నిల్వ సామర్థ్యం పెంచేలా తక్షణం పనులు ప్రారంభించాలి. ఇందుకు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయించాలి. వరద నీరు పంట పొలాలను ముంచెత్తకుండా సకల జాగ్రత్తలు తీసుకుంటే పంట నష్టం గణనీయంగా తగ్గించవచ్చు. చాలా ప్రాంతాల్లో వరి కోతలు ప్రారంభమైనందున వ్యవసాయశాఖ రైతులకు తగు సూచనలు ఇవ్వాలి. ఇటీవలి బుడమేరు అనుభవాలతో ప్రభుత్వం తగుజాగ్రత్తలు ముందుగానే తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలి

**భారత** త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్రప్రభుత్వం రెండేళ్ల క్రితం అగ్నిపథ్ పథకాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ పథకం తీసుకువచ్చిన కొత్తలో దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తంఅయింది. అయినా వెనక్కితగ్గని కేంద్రం ఎయిర్ ఫోర్స్, నేవీ, ఆర్మీవిభాగాల్లో ఈ అగ్నిపథ్ స్కీమ్ కింద అగ్నివీరులను రిక్రూట్ చేసుకుంటోంది. ఈ పథకంలో పాత విధానంలో ఉన్నదీర్ఘకాలిక పదవీకాలం, పెన్షన్‌వంటి ఇతర ప్రయోజనాలుండవు. సాయుధదళాలలో చేరాలని ఆకాంక్షిస్తున్న వ్యక్తులు కొత్తపథకం నిబంధనలతో నిరాశ చెందారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## చట్టాల్లో మార్పులు రావాలి

**ఏచట్టం** అయినా వ్యవస్థ ఉన్నతీకరణకు, వ్యవస్థను విశాలపరచడం కోసం ఉపయోగపడాలి. కానీ చట్టం మనిషి పట్ల కక్ష సాధింపు చర్యలకు లేదా ఆ మనిషి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను గుప్పిట పట్టుకోవడానికి ఉపయోగపడకూడదు. అటువంటి ఒక క్రూరమైనచట్టం ఉపా ఈచట్టం ఖరీదు ఒక మనిషి నిండు జీవితం అర్థాంతరం కావడమే. ఇక్కడ విషాదం అయితే ఈ చట్టంలో కేవలం అనుమానాల ఆధారంగా నెలల తరబడి జైళ్లలో పెట్టొచ్చు అనే నిబంధన న్యాయవ్యవస్థ తిరోగమనంలో ఉంది.

-భారత అవినాష్, జనగామ

# పవన్ కళ్యాణ్‌లో మార్పును ఎలా చూడాలి!



అన్నవరపు బ్రహ్మయ్య

పవన్ కళ్యాణ్ యుటర్న్ తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. జనసేన ప్రారంభించిన కొత్తలో చేగువేరాతనకు ఆదర్శమనే ధోరణిలో వ్యవహరించారు. జనసేనకుల టి షర్ట్‌లపైన, మోటారు వాహనాలపైన జనసేన పార్టీ ఎంబ్లమ్ కింద లేదా పైన చేగువేరా బొమ్మ ముద్రించడం అందరికీ తెలుసు. విలేకరుల సమావేశంలో కూడా తనకు చేగువేరా ఆదర్శమని ప్రకటించారు. కానీ బిజెపితో స్నేహం చేయడం ప్రారంభించిన నాటి నుండి ఆయన వ్యవహార ధోరణిలో పూర్తి మార్పు కనిపిస్తోంది. తిరుమల తిరుపతి లడ్డు వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ఆ మార్పు తారాస్థాయికి చేరుకుంది. తిరుపతిలో జరిగిన సభలో తాను 21 సంవత్సరాల వయస్సు నుంచే సనాతన ధర్మాన్ని ఆచరిస్తున్నట్లు ప్రకటించారు. సనాతన ధర్మాన్ని ఆచరించే వ్యక్తికి కమ్యూనిస్టు దేశమైనా క్యూబాలో ఫెడర్ కాస్ట్రోతో కలసి సంపూర్ణ విప్లవానికి కృషి చేసిన చేగువేరా ఏ విధంగా ఆదర్శమో అర్థం కావడంలేదు. లడ్డు వ్యవహారం తర్వాత జనసేన ప్రవర్తన చూస్తుంటే లడ్డు తయారీలో చౌకరకం నెయ్యి కలపడం వల్ల ఆందోళన కంటే మించి లక్ష్యం ఏదో ఉన్నట్టు కనిపిస్తోంది. సహజంగా ప్రాయశ్చిత్తం అనేది తప్పు చేసిన వారు తమ తప్పును సరిదిద్దుకోవడానికి చేస్తుంటారు. ఏదైన ప్రాయశ్చిత్తం చేసుకోవాలంటే ఆనాటి పాలకులు లేదా నాటి టిటిడి అధికారులు చేసుకోవాలి. తిరుమల లడ్డులో కల్తీనెయ్యి వాడకానికి పవన్ కళ్యాణ్ ఏమాత్రం కారణం కాదు, ఆయనకు అసలు సంబంధమేలేదు. కానీ ఆయన ఎందుకుప్రాయశ్చిత్తం చేసుకొన్నారో అర్థంకావడం లేదు. ఒకవేళ కల్తీనెయ్యితో చేసిన లడ్డు ప్రసాదంగా స్వీకరించినందుకు ప్రాయశ్చిత్తం చేసుకొన్నారనుకొంటే ఆయన కంటే ముందు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, అయోధ్యలో రామాలయం ప్రారంభం సందర్భంగా తిరుపతి లడ్డుప్రసాదం స్వీకరించిన లక్ష మంది భక్తులు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. ప్రాయశ్చిత్తం అనంతర తిరుపతిలో జరిగిన సభలో సనాతన ధర్మం అంశం ఒక్కసారిగా ముందుకువచ్చింది. సభలో ఆయన ఉన్నట్టుండి తమిళంలో ప్రసంగించడం, తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌ని పరోక్షంగా విమర్శించడం చూస్తుంటే పవన్ కళ్యాణ్ పూర్తిగా బిజెపి కనుసన్నలలో ఉన్నట్టు కనిపిస్తోంది. తమిళనాట పవన్ కళ్యాణ్‌పై పోలీసు కేసు నమోదు కావడం వంటి అంశాలతో సనాతన ధర్మం పేరిట ఆయన వార్తలలో వ్యక్తిగామారారు. ప్రస్తుతం జరిగిన, జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే దక్షిణాదిన ప్రధానంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో పట్టుకోసం బిజెపి మరోసారి ప్రయత్నం ప్రారంభించినట్టు అనిపిస్తోంది. గతంలో జయలలిత మరణం తర్వాత తమిళనాట పాగా వేయాలని ప్రయత్నించిన బిజెపి అభాసుపాలైంది. ఏ విధంగానైన దక్షిణాదికి చెందిన తమిళనాడులో పట్టుసాధించాలనే లక్ష్యంతోఉంది. అయితే బిజెపికి మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసిన 21స్థానాలకుగాను 21స్థానాలలో విజయంసాధించారు. ప్రజలలో సినిమా నటునిగా మంచి గుర్తింపు ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్డి, కమ్మ, సామాజికవర్గాల తర్వాత ముఖ్యమంత్రి కావాలని ఎంతో



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

కాలంగా ఎదురుచూస్తున్న కాపు సామాజికవర్గానికి చెందిన వాడు కావడం వంటి అనేక అంశాల నేపథ్యంలో బిజెపి పవన్ కళ్యాణ్‌ను ఎంపిక చేసుకుందనిపిస్తోంది. ఇప్పుడిప్పుడే సామాన్యప్రజలు పవన్‌కళ్యాణ్‌వైపు చూడటం ప్రారంభించారు. ఈ సనాతన ధర్మానికి జనసేనపార్టీకి సంబంధం ఏమిటో సామాన్యులకు అర్థంకావడం లేదు. సనాతనధర్మం అనే పదంలో చాలా అంశాలు ఇమిడిఉన్నాయి. పైకి కనిపిస్తున్న తేలికైన అంశంకాదు. సనాతన ధర్మంలో మానవాళికి అనుకూలమైన సానుకూల అంశాలతోపాటు ఇబ్బందికలిగించే అంశాలు ఎక్కువ. ప్రాయశ్చిత్వంలో భాగంగా విజయవాడలో అమ్మవారి మెట్టుకడుగుతున్నఫొటో పత్రికలలో పవన్ ఫొటో ప్రచురితమైన సందర్భంలో 'ఎంత ప్రాయశ్చితపడిన నీవు మెట్లవరకే పరిమితం' మెట్టుదాటి గర్భగుడిలో ప్రవేశం చలేదు అని సోషల్‌మీడియా ఒక వ్యాఖ్య వచ్చింది. సనాతన ధర్మాన్ని అనుసరిస్తే ప్రధానంగా చాతుర్వర్ణ వ్యవస్థనుఆమోదించాలి. అంటే పవన్ కళ్యాణ్ బ్రాహ్మణులు శిరస్సునుంచి క్షత్రియులు భుజాల నుంచి, వైశ్యులు ఉదర భాగం నుంచి, శూద్రులు పాదాలనుంచి ఉద్భవించారన్న సిద్ధాంతిని అంగీకరిస్తున్నారని అర్థం అవుతోంది. సనాతన ధర్మం శూద్రవర్గాలకే కాకుండా మహిళలందరికీ విద్యను నిరాకరించింది. ఇటువంటి అశాస్త్రీయ అంశాలను సనాతనంపేరిట జనసేనఆమోదిస్తుందా? వర్ణం వేరు, కులంవేరు అనేపదాలు చెప్పడానికే కానీ ఆచరణలోలేవు. సనాతనధర్మంలో విడాకులకు తావు లేదు. ముక్కోటి దేవతాలలో పెళ్లిళ్లు, పిల్లలుఉన్న కథనాలు ఉన్నాయి. కానీ విడాకులకు చెందిన కథనాలు లేవు. ఇంకా చెప్పాలంటే ప్రస్తుతం మతంకంటే కులం డామినేట్‌చేస్తోంది. అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్ చక్కటి పేరు సంపాదించారు. తాను నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి, అటవీశాఖలతోపాటుగా అనేక అంశాలపై కలెక్టర్ల సమావేశం నిర్వహించడం, పర్యావరణానికి సంబంధించి ముందుచూపు అనేక సూచనలు చేయడంద్వారా రాష్ట్ర పరిపాలనలో ఉపముఖ్యమంత్రిగా పట్టుసాధిస్తున్న తరుణంలో పవన్ కళ్యాణ్ ప్రజల దారి నుంచి సనాతన ధర్మం పేరిట దారిమళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన సమయంలో 1959లో నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో కొండా వెంకటరంగారెడ్డి తొలి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. 1972 లో కాసుబ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు జె.వి నర్సింగరావు, 1982లో భవనం వెంకట్రామిరెడ్డి కేబినెట్‌లో సి.జగన్నాథరావు, 1992లో కోట్లవిజయభాస్కర రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడుకోనేరు రంగారావు, 2011లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయినసందర్భంలో దామోదర రాజ నరసింహాలు ఉప ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఇప్పటివరకు ఏ ఉపముఖ్యమంత్రికి లభించని గౌరవ మర్యాదలు నేడు పవన్‌కళ్యాణ్‌కు లభిస్తున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఇంచుమించు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో సమానంగా మర్యాదలు పొందుతున్నారు. తన సోదరుడు చిరంజీవిప్రారంభించిన ప్రజారాజ్యంపార్టీకి, ఆ తర్వాత తాను ప్రారంభించిన జనసేన పార్టీకి వారి ప్రమేయం లేకుండా ఒక సామాజిక వర్గానికి చెందిన పార్టీ అనే ముద్రపడింది. అయితే కారణాలు ఏమైనా గత అసెంబ్లీఎన్నికల్లో ఆ కులముద్ర నుంచి కొంత మేరకు బయటపడినట్లుగా ఆయనలభించిన ఓట్లశాతంచెబుతోంది. ఈస్థితిలో ప్రజలలో మరింత చొచ్చుకుపోయి ప్రజలకు చేరువకావడానికి బదులుగా సనాతనపేరిట తనవిస్తృత పరిధిని తనకు తానే కుదించుకున్నట్టు కనిపిస్తోంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# బందీలందరినీ విడుదల చేస్తే యుద్ధం రేపే ముగిస్తాం

## ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు

**టెల్ అవీవ్, అక్టోబరు 18:** హమాస్ కొత్తచీఫ్ యాహ్యాసిన్వర్ హతం అయిన సమాచారం తెలిసిన వెంటనే ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు బందీలుగా ఉన్నతమ పౌరులను విడిచిపెడితే యుద్ధం నేటితోనే ముగుస్తుందని వ్యాఖ్యలుచేసారు. గాజాలో ప్రజలనుద్దేశించి ప్రసంగించిన బెంజిమన్ హమాస్ తమ పౌరులను బందీలుగా ఉంచిన ఇజ్రాయెల్ వాసులను విడిచిపెడితే రేపటినుంచే యుద్ధం ముగుస్తుందని వెల్లడించారు. యాహ్యా సిన్వర చనిపోయాడు. రఫాలో మా సాహస సైనికులు ఆతడిని మట్టుబెట్టారు. అయితే గాజా యుద్ధానికి ఇదేమీ ముగింపు కాదు. ముగింపునకు ఒక శుభసూచకం మాత్రమేనని నెతన్యాహు అన్నారు. గాజా ప్రజలకు తాను ఒక్కటే చెపుతున్నానని, హమాస్ తన ఆయుధాలు వీడి, తమ బందీలో ఉన్న మా దేశపౌరులను విడిచిపెడితే యుద్ధం పరిసమాప్తం అవుతుందని అన్నారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్‌కు చెందిన తమ శిక్షణలో ఉన్న సైనికులు సిన్వర్‌తోపాటు మరో ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారని అన్నారు. గాజాలో ప్రస్తుతం తమదేశానికి చెందిన 101 మందిని బందీలుగా పట్టుకుందని, వీరిలో 23మంది వివిధ దేశాలకు చెందినవారు కూడా ఉన్నారని ఆయన తెలిపారు. గాజాలో ఉన్న మాప్రాంత బందీలు 23 దేశాలకు చెందినవారని, ఇజ్రాయెల్ పౌరసత్వం ఉన్నవారని, అయితే ఇతర దేశాలకు చెందినవారన్నారు. వారందరికి విముక్తికల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని చెపుతూ ఇజ్రాయెల్ ఇపుడు వారి భద్రతకు పూర్తి హామీ ఇస్తుందని తెలిపారు. ఇజ్రాయెల్‌ను బందీలుగా ఉంచుకున్నవారు మాటవినకపోతే బందీలకు న్యాయంజరుగుతుందని, ఇటు ఉగ్రవాదులకు కూడా సరైన జవాబు లభిస్తుందన్నారు. మా దేశస్తులకు ఎవరు హాని కలిగించినా ఇజ్రాయెల్ వారిని



వెంటాడి వేటాడుతుందని హెచ్చరించారు. ఈదేశ ప్రజలు గుర్తుంచుకోవాల్సిన అంశం ఏమిటంటే ఇపుడు మీ కళ్లముందే ఇరాన్ పెంచిపోషించిన ఉగ్రవాదం నేలకొరుగుతున్నదని ఆయన స్పష్టం చేసారు. నస్రల్లా వెళ్లిపోయాడని, ఆతడి డిప్యూటి మెహసేన్ కూడా వెళ్లాడని, హనియే కూడా అదే పరిస్థితని, డైయిఫ్‌కు అదే గతి పట్టిందని, ఇపుడు సిన్వర్ కూడా వెళ్లిపోయాడని గుర్తుచేసారు. ఇరాన్ ప్రాంతంలో తమ సొంత ప్రజలపైనే ఆదేశం ఉగ్రవాదం బనాయిస్తోందని, ఇరాక్, సిరియా, లెబనాన్, యెమెన్ దేశాల్లో కూడాఉగ్రవాదం చివరికి వస్తుందని తెలిపారు. గత ఏడాది అక్టోబరు 7వ తేదీన హమాస్ గాజా స్ట్రిప్‌వైపునుంచి దూసుకువచ్చి సుమారు 2500 మంది ఉగ్రవాదులు ఇజ్రాయెల్ పౌరులను ఊచకోత కోసారు.

1200 మందిని హతమార్చి 250 మంది 30 దేశాలకు చెందినవారిని బం దీలుగా పట్టుకున్నారు. అయితే తదనంతరం చేపట్టిన ఇజ్రాయెల్ మారణకాండలో దాదాపు 40వేలమందికి పైగా పాలస్తీనా, గాజాస్ట్రిప్ పౌరు లు మరణించారు. లక్షలాది మందిపౌరులు ఇతర దేశాలకు పరారయ్యారు. ఐక్యరాజ్యసమితి ఇతర పెద్దదేశాలు కాల్పులు విరమణ పాటించాలని చేసిన విజ్ఞప్తులను కూడాఇజ్రాయెల్ ఖాతరు చేయలేదు.



## యాహ్యా సిన్వర్ సోదరుడి కోసం ఇజ్రాయెల్ వేట

**జెరూసలేం, అక్టోబరు 18:** పశ్చిమాసియా నిప్పుల కొలిమిలా మారింది. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను ఐడిఎఫ్ మట్టుపెట్టడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ తరుణంలో ఇప్పుడు ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) దృష్టి అతడి సోదరుడిపై పడింది. సిన్వర్ సోదరుడు మహమ్మద్, ఇతర హమాస్ సైనిక కమాండర్ల జాడ కోసం గాలిస్తున్నామని ఐడిఎఫ్ వెల్లడించింది. మరోవైపు, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా తాము జరుపుతోన్న పోరాటం తీవ్రతరం అవుతుందని హెజ్‌బొల్లా గ్రూప్ ప్రకటించింది. ఇరాన్ కూడ ఇదే విధంగా స్పందించింది. తమ ప్రతిఘటన బలోపేతం అవుతుందని ఐక్యరాజ్య సమితికి ఇరాన్ మిషన్ తెలిపింది. ఆక్రమణ, శత్రుత్వ ధోరణి ఉన్నంతకాలం ప్రతిఘటన కొనసాగుతుందని, అమరులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామని పేర్కొంది. ఇదిలా ఉంటే.. హమాస్ అధినేత మరణం తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. హమాస్ ఆయుధాలను వదలి.. తమ బందీలను తిరిగి పంపిస్తే ఈ యుద్ధం రేపే ముగుస్తుందని పేర్కొన్నారు.

అదేవిధంగా తమ పౌరులను వదలిన హమాస్ తీవ్రవాదులకు వారు బయటకు వచ్చి జీవించేలా అవకాశం కల్పిస్తామన్నారు. లేదంటే వేటాడి మరీ హతమారుస్తామని హెచ్చరించారు. 'బందీల కుటుంబాలకు నేను చెప్పేది ఒక్కటే. యుద్ధంలో ఇది ముఖ్యమైన ఘట్టం. మీవారు మీ ఇంటికి చేరుకునే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది' అని వెల్లడించారు.



## కూటమిలో మళ్లీ అగ్గి రాజేసిన సంజయ్‌రౌత్

**ముంబయి, అక్టోబరు 18:** మహారాష్ట్రకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత రాజకీయ పార్టీల్లో సందడి పెరిగింది. అటు అధికారంలోని మహాయుతి, ప్రతిపక్షంలోని మహావికాస్ అగాది (ఎంవిఎ) కూటముల్లో నాయకులు ఎవరికి వారు సీట్లకోసం తమతమ పైరవీలు ప్రారంభించారు. ఈసందర్భంగా శివసేన థాకరే ఆసక్తికరమైన వ్యాఖ్యలుచేసారు. కూటమిలో ముఖ్య నాయకులు అయిన శరద్‌పవార్‌తో భేటీ అనంతరం మాట్లాడుతూ తామేమీ సీట్ల పంపకాలపై చర్చలు జరపలేదని, కాంగ్రెస్ చీఫ్ నానా పాటోల్‌తో సీట్లపంపకాలకు సంబంధించి ఎలాంటి చర్చలు కూడా జరపలేదని స్పష్టంచేసారు. అయితే మూడు పార్టీల అధినేతల భేటీలో మొత్తం 288 అసెంబ్లీ సీట్లకు సంబంధించి 260 స్థానాల్లో ఏకాభిప్రాయం కుదిరిందని థాకరే చెప్పారు. అయితే థాకరే వర్గం శివసేన నాయకుడు ఎంపిసంజయ్‌రౌత్ మాట్లాడుతూ మిత్రపక్షాలు కేవం 200 సీట్లవరకే అంగీకరించాయని చెపుతూ కాంగ్రెస్ చీఫ్ నానాపాటోల్‌పై చురకలు వేసారు. మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని ఛలోక్తులు విసిరారు. సంజయ్‌రౌత్ వ్యాఖ్యలతో ఇపుడు కూటమిలో మళ్లీ అగ్గిరాజేసినట్లయింది. ఇప్పటికే శివసేన పార్టీ పత్రిక సామ్నాలో తనదైనశైలి సంపాదకీయాలు, వ్యాసాలతో రాజకీయ పక్షాలను చీల్చి చెండాడటం రౌత్‌కు అలవాటే. ఇపుడు సీట్ల సర్దుబాటుపరంగా జరిగిన కీలక సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చినట్లు అధినేతలు చెపుతుంటూ సంజయ్‌రౌత్ వ్యాఖ్యలు విభిన్నంగా ఉండటంతో ఎంవిఎ కూటమి నేతలమధ్య మళ్లీ అగ్గిరాజేసినట్లయింది.

# మహారాష్ట్ర ఎన్నికల వేళ చిక్కుల్లో సిఎం కుమారుడు

**ముంబయి, అక్టోబరు 18:** అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గర పడుతోన్న తరుణంలో మహారాష్ట్రలో రాజకీయాలు వాడివేడిగా మారాయి. ఈ తరుణంలో సిఎం ఏక్‌నాథ్ షిండే కుమారుడు శ్రీకాంత్ షిండేపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిషేదాజ్ఞలున్నా ఉజ్జయిని మహాకాళి ఆలయంలోని గర్భగుడిలోకి ఆయన్ను అనుమతించడంపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దాంతో అధికారులు విచారణకు ఆదేశించారు. శ్రీకాంత్ షిండే మహారాష్ట్ర థానె జిల్లాలోని కల్యాణ్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఆయన గురువారం సాయంత్రం ఈ ఆలయానికి వెళ్లారు. భార్యతో కలిసి గర్భగుడిలోకి వెళ్లి పూజలు చేశారని ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. సుమారు ఏడాది కాలంగా ఆ ఆలయ గర్భగుడిలోకి ప్రవేశంపై నిషేధం ఉండటంతో ఇది కాస్త విమర్శలకు దారితీసింది. సామాన్యులు గంటలకొద్దీ క్యూలో నిలబడి వేచి చూస్తుంటే నిషేధం ఉన్నా విఐపిలను మాత్రం అనుమతిస్తున్నారు. ఈ వ్యవహారం నిబంధనలకు విరుద్ధం అని కాంగ్రెస్ స్పందించింది. ఉజ్జయిని జిల్లా కలెక్టర్, ఆలయ కమిటీ చైర్మన్ నీరజ్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ మేం ఎవరినీ గర్భగుడిలోకి అనుమతించలేదు. దీనిపై వెంటనే చర్యలకు ఆదేశించాను అని వెల్లడించారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల వేళ ఈ విమర్శలేవీ పనిచేయవని, హర్యానాలో ఇలాగే తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు ఎలాంటి ఫలితాన్ని ఇచ్చారో అంతా చూశామని శ్రీకాంత్ షిండే వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం మహారాష్ట్రలో ఎన్నికల వాతావరణం నెలకొంది. 288 స్థానాలున్న అసెంబ్లీకి నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. శివసేన, ఎన్సీపి చీలిక తర్వాత జరుగుతున్న తొలి



అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశవ్యాప్తంగా ఈ రాష్ట్రంపై ఆసక్తి నెలకొంది. అసలైన శివసేన, ఎన్సీపి ఏవో ప్రజలు తేల్చనున్నారు. మొత్తంగా ఆరు పార్టీలు, బిజెపి, శివసేన, ఎన్సీపి, శివసేన, ఎన్సీపి, కాంగ్రెస్‌లకు ఈ ఎన్నికలు అగ్ని పరీక్షే అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రాణాలతో ఉండాలంటే రూ. 5 కోట్లు ఇవ్వు

### బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు బెదరింపులు

**ముంబయి, అక్టోబరు 18:** బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు మరోసారి బెదిరింపులు వచ్చాయి. లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్‌తో ఉన్న వైరానికి ముగింపు పలకాలంటే రూ.5 కోట్లు ఇవ్వాలంటూ ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. ముంబయి ట్రాఫిక్ పోలీసుల వాట్సాప్ నంబర్‌కు ఈ మెసేజ్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గురువారం రాత్రి ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఈ మెసేజ్ వచ్చింది. ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్‌ఖాన్ ప్రాణాలతో ఉండాలన్నా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలన్నా ఆయన రూ.5 కోట్లు చెల్లించాలి. ఈ డబ్బులు ఇవ్వకపోతే మాజీ ఎమ్మెల్యే సిద్దికీ కంటే ఆయన దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అని దుండగులు అందులో బెదిరించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని, మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై విచారణ జరుపుతున్నామని ముంబయి పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో బాంద్రాలోని ఆయన నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా సల్మాన్‌ఖాన్‌కు ఇలా బెదిరింపులు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ పలుమార్లు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి ఆయనకు బెదిరింపులు వచ్చాయి. ఈ యేడాది ఏప్రిల్‌లో సల్మాన్ నివాసం ఉంటున్న బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్




మెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఇక అంతకుముందు పన్వేల్ ఫామ్‌హౌస్‌లోకి చొరబడేందుకు కొందరు ప్రయత్నించడం అప్పట్లో కలకలంరేపింది. నటుడి ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో గతేడాది మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు భద్రతను పెంచింది. ఇదిలా ఉండగా సల్మాన్‌ఖాన్ స్నేహితుడు, ఎన్సీపి నేత బాబా సిద్దిఖీ గత వారం దారుణహత్యకు గురైన సంగతి తెలిసిందే. ముంబయిలోని బాంద్రాలో తన కుమారుడి కార్యాలయంలో ఉండగా ముగ్గురు దుండగులు సిద్దిఖీపై మూడు రౌండ్ల కాల్పులు జరిపారు. వెంటనే ఆయన్ను లీలావతి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ హత్య తామే చేసినట్లు బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది.

# ముడా కార్యాలయంలో ఇడి సోదాలు

### సిఎం బావమరిది ఇల్లు కూడా సోదా

**మైసూరు, అక్టోబరు 18:** మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ముడా స్కాంలో అభియోగాలు ఎదుర్కొంటున్న కర్ణాటకసీఎం సిద్ధరామయ్యతోపాటు ఆ కేసులో సంబంధం ఉన్న మరి కొందరిపై ఈడీ నజర్ పెరిగింది. తాజాగా ముడా కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. సిద్ధరామయ్య, ఆయన సతీమణి పార్వతిలు మరికొందరు కుటుంబసభ్యులు ఈకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈడీ అధికారులు ముడా కమిషనర్ రఘునందన్‌ను కలిసి ప్రశ్నించినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక భూసేకరణ కార్యాలయంలో కూడా సోదాలు, తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ కొన్ని డాక్యుమెంట్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈకేసులో ఈడీ అధికారులు సిబ్బందికి కేంద్ర పారామిలిటరీ దళాలు





రక్షణగా వచ్చాయి. మైసూరులోని మరికొన్ని ప్రాంతాల్లో ఈడీ అధికారులు ఏకకాలంలో దాడులుచేసినట్లు సమాచారం. సిద్ధరామయ్య సతీమణి బిఎన్ పార్వతి ముడా పరిధిలోని 14 ప్లాట్లను చేజిక్కించుకున్నారని, అందుకు బదులుగా 3.16 ఎకరాల భూమిని ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. కేవలం మౌలికవసరుల ప్రాజెక్టులకోసం ఈ బదలాయింపులు చేసినట్లు సమాచారం. అయితే అవినీతి నిరోధక శాఖ అంచనాలప్రకారం ఈ మార్పిడి ఖరీదు మొత్తం 45 కోట్లుగా ఉన్నట్లు అంచనా. కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ ఈకేసుకు సంబంధించి సిద్ధరామయ్యనుప్రాసిక్యూట్‌చేసేందుకు అనుమతులు ఇచ్చారు. అయితే అందుకు బదులుగా సిద్ధరామయ్య తన ప్రాసిక్యూషన్‌ను హైకోర్టులో సవాల్‌చేసారు. అయితే ఈ సవాల్‌కు ఆయన ఊరటరాలేదు. దిగువ కోర్టులో ఆయ నపై అభియోగాలను ఈడీ నమోదు చేసింది. సిద్ధరామయ్య సతీమణి 14 ప్లాట్లను వెనక్కి ఇచ్చేసినా ముడా అధికారులు మాత్రం ఇపుడు సర్దుబాట్లు చేయలేమని లేదా ఈ లావాదేవీని రద్దుచేయడం వీలుకాదని, ఆమెపై విచారణ జరుగుతున్నందున ఇక వీలుపడదని తేల్చిచెప్పారు. ఆమెతోపాటు భర్త సీఎం సిద్ధరామయ్య, ఆమె సోదరుడిపైనా ఈడీ అధికారులు కేసులు నమోదు చేసారు. బిజెపినుంచి సిద్ధూ రాజీమానా చేయాల్సిందేనన్న డిమాండ్లు పెరుగుతున్నప్పటికీ సీఎం వెనకడుగు వేయలేదు. తాను పోరాడటానికే సిద్ధమని, వెనకడుగు వేసేప్రశ్నేలేదని తేల్చి చెప్పారు. ఇపుడు తాజాగా సిద్ధరామయ్య బావమరిది ఇళ్లు, కార్యాలయాలను కూడా తనిఖీలు చేయడంతో ఈ కేసుకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది.

## ప్రముఖ బెంగాలీ నటుడు దేవరాజ్‌రాయ్ కన్నుమూత

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రముఖ వృద్ధతరం నటుల్లో ఒకరయిన బెంగాలి నటుడు వార్తా చదువరి దేబ్‌రాజ్‌రాయ్ కన్నుమూసారు. ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతూనే అన్ని అవయవాలు చికిత్సకు అనుకూలించకపోవడంతో బహుళ అవయవాల వైఫల్యంతో చనిపోయినట్లు ఆసుపత్రి ప్రకటించింది. ఆయన వయసు 69 యేళ్లు. రెండు నెలల క్రితమే దేవ్ రాజ్‌కు సెరిబ్రల్ అటాక్ వచ్చింది. అలాగే మూత్రపిండాల సంబంధిత సమస్యలతో కూడా బాధ పడుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఆయన భార్య అనూరాధారాయ్ కూడా ప్రముఖ బెంగాలీ నటి ఆమె కూడా వార్తా చదువరి (న్యూస్‌రీడర్)గానే కొనసాగారు. 1970ప్రాంతంలో ప్రముఖ చలనచిత్ర దర్శకనిర్మాత సత్యజిత్ రాయ్ తీసిన ప్రతిద్వంది నుంచి ఆయన ప్రము ఖనటుడిగా మారిపోయారు. అలాగే ఆ మరు సటి ఏడాదే మృణాల్‌సేన్ తీసిన కలకత్తా 71లో కూడా నటించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బెంగాల్ చిత్రపరిశ్రమ ఒకఅపురూప నటుడిని కోల్పోయిందని సంతాపం ప్రకటించారు.



## ప్రపంచ ఆర్థికవ్యవస్థలో మెరుగైన భారత్ వృద్ధి రేటు

### ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా



**న్యూయార్క్, అక్టోబరు 18:** ప్రపంచ ఆర్థికవ్యవస్థలో భారత్ పాత్ర గురించి ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా కీలకమైన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో భారతదేశ వృద్ధి రేటు పెరగటంలో దేశీయ మార్కెట్లు కీలకమైన పాత్ర పోషించాయని, ఆరోగ్యకరమైన వాతావరణానికి ఇది గుర్తు అని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయ వార్షిక సమావేశానికి సంబంధించిన కార్యక్రమంలో అజయ్ బంగా ఈ విధంగా వ్యాఖ్యానించారు. దేశ ప్రజల జీవన నాణ్యత, స్వచ్ఛమైన గాలి, నీటి లభ్యత గురించి భారత్ చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఆ అంశాల గురించి భారత్ మరెన్నో ప్రాజెక్టులు రూపకల్పన చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆర్థికవృద్ధిలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఉందని, దేశాల సుస్థిర అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు తోడ్పాటునందిస్తుందన్నారు.

## బెంగళూరు పోస్టాఫీస్‌లో రూ.21 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

**బెంగళూరు, అక్టోబరు 18:** బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు పెద్ద మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని ఫారిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద చేపట్టిన తనిఖీల్లో రూ.21 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బెంగుళూరులోని ఫారిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద నార్కోటిక్స్ కంట్రోల్ యూనిట్ కస్టమ్స్ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలో దాదాపు 606 డ్రగ్స్ పార్సిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వీటిని అమెరికా, బెల్జియం, యుకె, థాయ్‌లాండ్, నెదర్లాండ్స్ వంటి దేశాల నుంచి అక్రమంగా రవాణా చేస్తు న్నట్లుగా గుర్తించామన్నారు. స్వాధీనం చేసు కున్న



డ్రగ్స్‌లో హైడ్రో గంజాయి, ఎల్ఎస్‌డి, ఎండిఎంఎ క్రిస్టల్ తదితర మత్తు పదార్థాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. వీటిని బెంగళూరులో అధిక ధరలకు విక్రయించేందుకు నిందితులు ఇండియన్ పోస్టల్ సర్వీస్ ద్వారా దిగుమతి చేసుకున్నట్లు దర్యాప్తులో తేలిందని క్రైమ్ బ్రాంచ్ పోలీసులు వెల్లడించారు. తదుపరి విచారణ కొనసాగుతుందన్నారు.

# వీడ్కోలు సభలో అవినీతి విమర్శలు

## మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన జిల్లా అదనపు మేజిస్ట్రేట్



**తిరువనంతపురం, అక్టోబరు 18:** అదనపు జిల్లా కలెక్టర్‌ను ఆత్మహత్యకు పురిగొలిపే విధంగా వ్యాఖ్యలుచేసినందుకుగాను సీపిఎం నాయకురాలిపై కేరళలోకేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఆమెను పార్టీనుంచి కూడా తొలగించారు. వామపక్ష పార్టీ అధికారంలో ఉన్న కేరళలో కన్నూర్ అదనపు జిల్లామేజిస్ట్రేట్ నవీన్ బాబు మరికొన్ని నెలల్లో పదవీవిరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సొంతజిల్లా పతనంతిట్టకు ఆయన బదలీ అయ్యారు. అక్టోబరు 14వ తేదీ వీడ్కోలు కార్యక్రమం ఏర్పా టయింది. ఎలాంటి ఆహ్వానం లేకపోయినా కన్నూర్ జిల్లా పంచాయతీ అధ్యక్షురాలయిన పిపి దివ్య, ఎడిఎం నవీన్‌బాబు వీడ్కోలు కార్యక్రమానికి హాజరైంది. ఈ సందర్భంగా ఆయపై అవినీతి ఆరోపణలుచేసింది. చెంగలైలో పెట్రోలు బంక్‌కు అనుమతి ఇవ్వకుండా చాలా నెలలు ఆయన జాప్యం చేసినట్లు విమర్శించింది. ఈ ఆరోపణలపై నవీన్‌బాబు మనస్తాపం చెంది ఆయన క్వార్టర్‌లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. నవీన్‌బాబును ఆత్మహత్యకు పురిగొలిపారని దివ్యపై ఆరోపణలు వచ్చాయి. ఆమెపై కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని కేరళలోని ప్రతిపక్షాలు కాంగ్రెస్, బిజెపిలు డిమాండ్‌చేసాయి. ఈ నెల 17న దివ్యపై పోలీసులు కేసు నమోదుచేసారు. ఈ క్రమంలోనే సిపిఎం చర్యలు చేపట్టింది. పార్టీ పదవి నుంచి దివ్యను తొలగించినట్లు గురువారం ప్రకటించింది.

కన్నూర్ ఝిల్లా పంచాయతీ అధ్యక్షురాలి బాధ్యతలను న్యాయవాది కెకె రత్నకుమారికి అప్పగించింది. ఎడిఎం నవీన్ మరణంపట్ల దివ్యకూడా సంతాపం వ్యక్తం చేసింది. ఆయన కుటుంబసభ్యులకు సాను భూతిని తెలిపింది కేవలం మంచి ఉద్దేశ్యంతోనే అవినీతిపై వ్యాఖ్యలు చేసినట్లు తెలిపింది. పోలీస్ దర్యాప్తునకు సహకరిస్తానని, న్యాయపరమైన మార్గాల ద్వారా తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటానని తెలిపింది, పోలీస్ దర్యాప్తు నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవాల్సిన అవసరం వచ్చిందని అందుకే ఆ పదవికి రాజీనామా చేసినట్లు దివ్య వెల్లడించింది.

# మూత్రంపోసి చపాతీలు చేస్తున్న వంటమనిషి

## యజమానుల ఫిర్యాదుతో అరెస్టు చేసిన పోలీసులు

**ఘజియాబాద్, అక్టోబరు 18:** ఇంట్లో వంట మనిషిగా చేరిన మహిళ తన ఇంటి యజమానులు తనను వేధిస్తున్నారన్న కక్షతో ప్రతినిత్యం తయారుచేసే చపాతిల పిండిలో తన మూత్రాన్ని కలిపి ముద్దచేసి ఆపై చపాతీలను చేసి ఇస్తున్నట్లు తేలింది. షాకింగ్ వివరాలు తెలుసుకున్న ఆ ఇంటిసభ్యులు మొత్తం ఇపుడు ఆసుపత్రి పాలయ్యారు. 32 ఏళ్ల రీనా స్థానిక రెసిడెన్షియల్ సొసైటీలోని ఒక వ్యాపారవేత్త ఇంట్లో ఎనిమిదేళ్లుగా వంటమనిషిగా చేస్తోంది. అయితే ఇన్నేళ్ళుగా ఆమెచేస్తున్న ఈ అసహ్యకరమైన పనిని ఆ కుటుంబం గుర్తించలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన నితిన్ గుప్తా భార్య రూపమ్ గుప్తాకు అనుమానం వచ్చింది. కుటుంబసభ్యులు అందరూ ఒకేలా కాలేయ సమస్యలతో బాధపడుతుండటంతో వారి అనుమానాలు మరింత బలపడ్డాయి. వారి అనుమానం పనిమనిషిపై పడింది. దీంతో ఇంట్లో ఏంజరుగుతుందో తెలుసుకునేందుకు కిచెన్‌లో రహస్యంగా కెమేరాలనేర్పాటుచేసారు. ఆ తర్వాత ఫుటేజి పరిశీలించగా వారి కళ్లు బైర్లు కమ్మాయి. అందరూ ఆశ్చర్యపోయారు. రోటీలు



తయారుచేసేందుకు పిండిలో మూత్రం కలపడం చూపి షాకయ్యారు. దీనితో ఈ విడియోను తీసుకెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసారు. తొలుత ఈ ఆరోపణలను నిందితురాలు రీనా ఖండించింది. విడియో చూపించాక నేరాన్ని అంగీకరించింది. అరెస్టుచేసిన తర్వాత ఆమెను ప్రశ్నించగా షాకింగ్ విషయాలను వెల్లడించింది. చిన్నచిన్న విషయాలకు కూడా తనను తిడుతున్నారని, ప్రతీకారం తీర్చుకోడానికే తానీపని చేసినట్లు ఆమె పోలీసులకు వెల్లడించడంతో ఇంటి యజమానులు మొత్తం ఇపుడు ఆసుపత్రిపాలయ్యారు. పదేపదే కాలేయ సమస్యలతో సతమతం అవుతున్నా తగ్గడంలేదు. దీనితో వైద్యులు కూడా ఇంట్లో సిసికెమేరాలు పెట్టాలని సూచించారు. చపాతీల పిండిని తీసుకుని ఆ తర్వాత వంటపాత్రల్లో మూత్రంపోసి ఆ కలుషిత ద్రావకంతోనే చపాతీలు తయారు చేస్తున్నట్లు తేలింది.

# జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీయే సీట్ల సర్దుబాటు

**రాంచి, అక్టోబరు 18:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్డీయే పక్షాలు సీట్లు సర్దుబాటుపై ఏకాభిప్రాయం కుదిరింది. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో అస్సాం సీఎం, జార్ఖండ్ ఇన్‌ఛార్జి హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ ఎజెఎస్‌యు పదిస్థానాల్లోను, జెడియు రెండుస్థానాలు, ఎల్జేపీ ఒకస్థానంలో పోటీచేస్తాయని మిగిలిన 68 స్థానాల్లో బిజెపి పోటీచేస్తుందని వెల్లడించారు. చివరినిమిషంలో కొన్ని మార్పులు కూడా చేయవచ్చని, ఒకటిరెండు స్థానాలు మినహా ఎలాంటి మార్పులు లేకపోవచ్చని తెలిపారు. నామినేషన్ల దాఖలు చివరితేదీనాటికి ఏదైనా మార్పులుంటే మళ్లీ ప్రకటిస్తామన్నారు. అంతకుముందు కేంద్ర మంత్రి జార్ఖండ్ ఇన్‌ఛార్జి శివరాజ్‌సింగ్‌చౌహాన్ మాట్లాడుతూ బిజెపి, అజ్సు, జెడియు, రామ్‌విలాస్ ఎల్జేపీలు ఎన్డీయే బ్యానర్‌కిందనే పోటీచేస్తాయని, ప్రచారం కూడా సమిష్టిగానే నిర్వహిస్తాయన్నారు. జార్ఖండ్ బిజెపి అధ్యక్షుడు మాజీ సీఎం బాబూలాల్ మరాండి, ఎజెఎస్‌యు చీఫ్ సుదేశ్‌మ హతోలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. రెండుదశల్లో



జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 13, 20 తేదీల్లో ఈఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు మాత్రం నవంబరు 23వ తేదీ నిర్వహిస్తారు. శుక్రవారం నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించారు. ఈనెల 25వ తేదీవరకూ నామినేషన్లను స్వీకరిస్తారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటలవరకూ నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చన్నారు. జనరల్ అభ్యర్థులకు పదివేలు, ఎస్సీఎస్టీ అభ్యర్థులకు ఐదువేల రూపాయలు వంతున ధరావత్తు నిర్ణయించారు. ప్రతి అభ్యర్థి గరిష్టంగా 40 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చుచేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో సుమారు 2.60 కోట్లమంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 11.84 లక్షలమంది కొత్త ఓటర్లు కూడా నమోదయ్యారు. వికలాంగులు 1.13 లక్షల మంది కాగా థర్డ్ జండర్ వ్యక్తులు సీనియర్లు 85 ఏళ్లకుపైబడినవారుకూడా ఉన్నారు. 2.23 కోట్లనుంచి ఈసారి ఓటర్లు గణనీయంగా పెరిగి 2.60 కోట్లకు చేరారు.



మూసీ పునరావాస మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సీతక్క తదితరులు

## మూసీ పునరావాస మహిళా సంఘాలకు రూ 3.44 కోట్ల విలువైన చెక్కుల పంపిణీ

### ఉచిత విద్య, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రవేశం, డబుల్‌బెడ్ ఇళ్ల పంపిణీ: మంత్రి సీతక్క

**హైదరాబాద్ (బేగంపేట), అక్టోబరు 18, ప్రభాతవార్త :** మూసీ పరీవాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి పునరావాసం కల్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని, మంత్రి సీతక్క పేర్కొన్నారు. శుక్రవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మూసీ పరీవాహక ప్రాంతాల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి సీతక్క అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లేటప్పుడు వచ్చే బాధను గుర్తుచేస్తూ ఇటీవల ఖమ్మం, మహబూబాబాద్ వంటి ప్రాంతాలు వరదల వల్ల నష్టపోయాయని, అలాగే మూసీ మురికినీటి కారణంగా అనారోగ్య సమస్యలు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న కాలంలో మూసీ నీటిని తాగునీరులా, స్నానాలు చేసేందుకు వాడుకునేలా, రైతులు ఉపయోగించుకునేలా తీసుకు రావడానికి కృషి చేస్తున్నారన్నారు. బాధిత మహిళకు రూ 2లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, అందులో రూ 1.40లు సబ్సిడీగా ఉంటాయని మిగిలిన రూ 60వేల రూపాయలు మూడుసంవత్సరాలలో చెల్లించే విధంగా వారికి అవకాశం కల్పించామన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ ఉపాధి అవకాశాలు మహిళలకు కల్పిస్తున్నామన్నారు.

పునరావాసం పొందిన బాధిత కుటుంబాలకు ఉచిత విద్య, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రవేశం, అలాగే రెండుపడక గదుల నిర్మాణం ఉచితంగా అందించామన్నారు. మూసీ రివర్ పరిరక్షణలో జీహెచ్‌ఎంసీ అర్బన్ డెవలంమెంట్ విభాగం ఆధ్వర్యంలో బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాగా కృషి చేసారని మంత్రి సీతక్క ప్రశంసించారు.

మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల మాట్లాడుతూ మలక్ పేట నియోజకవర్గంలో మూసీ పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చినపుడు పునారావాస కేంద్రాలకు తరలించేవారమని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, మూసీ నిర్వాసితులకు పిల్లి గుడిసె డబుల్ బెడ్రూం కాలనీలో 130కుటుంబాలకు పునరావాసం కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో సేర్ప్‌సీఈఓ దివ్యదేవరాజ్, మూసీ జేడీఎం గౌతమి, శ్రీనివాసరెడ్డి, మూసీ ఈ డీ ఎస్ సీ కార్పోరేషన్ ఎండి మల్లయ్యభట్టు, డీఈఓ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తుదారుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 627

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 18, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో తమ సమస్యలను లిఖిత పూర్వకంగా అందజేసే వారి సంఖ్య వారం వారం పెరుగుతుంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో నిర్వహించే ప్రజావాణీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వస్తున్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం రోజుల్లో ఇక్కడ నిర్వహిస్తున్న ప్రజావాణీకి ప్రజలు పోటెత్తుతున్నారు. తాజాగా శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి దరఖాస్తులు సమర్పించారు. శుక్రవారం రోజు మొత్తం 627 దరఖాస్తులు అందాయి.

వీటిలో హౌసింగ్ కోసం 185దరఖాస్తులు, సాంఘీక సంక్షేమ శాఖకు సంబంధించి 108దరఖాస్తులు, రెవెన్యూశాఖకు సంబంధించి 60దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 57దరఖాస్తులు, ప్రవాసీ ఎన్ ఆర్ ఐ విభాగానికి సంబంధించి 4, ఇతర శాఖలకు సంబంధించి 213దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యలు ప్రజావాణీకి వచ్చిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

## మూసీ పునరుజ్జీనం అడ్డుకోవాలని బిఆర్ఎస్ నేతల రాద్ధాంతం : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మూసీ పునరుజ్జీవం అడ్డుకోవాలని బిఆర్ఎస్ నేతలు రాద్దాంతం చేస్తు నిర్వాసితులను రెచ్చగొడుతున్నారని సీనియర్ కాంగ్రెస్ నేత ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మల్లన్న సాగర్ మూసి బాధితుల వద్దకు పోదాం అంటూ సిఎం రేవంత్‌రెడ్డి కి మాజీ మంత్రి హరీష్‌రావుకు సవాల్ చేయడం పట్ల జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్ వద్దకు వెళ్ళితే హరీష్‌రావును జనమే అడ్డుకున్న సంగతి మరువరాదని ఆయన గుర్తుచేశారు. మేం నిర్వాసితులకు అండగా ఎప్పుడు ఉంటామని కానీ కెసిఆర్ మల్లన్నసాగర్ నిర్వాసితుల పట్ల దుర్మార్గంగా వ్యవహరించిందని ఆయన చెప్పారు. హుస్సేన్‌సాగర్ కొబ్బరినీళ్ళవలే చేస్తా అని ఏంచేశారని జీవన్‌రెడ్డి హరీష్‌రావును ప్రశ్నించారు. మూసి ప్రక్షాళనకు సలహాలు ఇవ్వండి అని కోరారు. మూసీతోపాటు హుస్సేన్‌సాగర్ ప్రక్షాళన చేయాలని ఆయన కోరారు. తెలంగాణ వనరులను బిఆర్ఎస్ కొల్లగొట్టింది. గ్రూప్ వన్ వాయిదా వేయాలని మూసీ ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్‌కు పేరొస్తుందని బిఆర్ఎస్ బిజెపి అడ్డుపడుతున్నాయని ఆరోపించారు.

## మూసీపై మూర్ఖంగా ప్రవర్తిస్తున్న బిఆర్ఎస్ నేతలు

### నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నాయకులు మూసీ నది సుందరీకరణ పై మూర్ఖంగా ప్రవర్తిస్తున్నారని నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి ఒక ప్రకటించారు. ప్రజలు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో బుద్ది చెప్పిన కూడా వారికి గుణపాఠం రాలేదు అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మూసీ నది పునర్జీవనం ఎంతో పవిత్రమైనది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మూసి నది పునర్జీవన కార్యక్రమంలో సజావుగా సాగడానికి సహకరించాలని సిఎం ప్రతిపక్ష నాయకులను కోరారు. సహకరించకపోగా విమర్శించడం వారి అవివేకం అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ళ పాలనలో మూసీ కలుషితమైందని దానిని ప్రక్షాళన కోసం వారి పాలన రోజుల్లోనే కృషిచేస్తే ఈ రోజు ఈ పరిస్థితి ఉండేది కాదని ఆయన అన్నారు. మా ప్రభుత్వం రెండులక్షల రుణమాఫీ రైతులకు చేసింది. నాలుగులక్షలు ఇళ్ళు ఇస్తాం, ఉద్యోగాల నియాకాలు ఫ్రీ బస్సు ఇవన్నీ మేమే చేస్తాము అని ఆయన అన్నారు. మీరు అధికారంలో ఉండి ప్రజాసంక్షేమం మరిచారు మేం చేస్తుంటే సహకరించకుండా అడ్డుకుంటున్నారు. ప్రజలు వీటిని గమనిస్తున్నారని సరైన సమయంలో మీకు సమాధానం ఇస్తారని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ ఐటి ఎగుమతులకు మిడ్‌మార్కెట్ జిసిసిలు కీలకం

### ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ ఐటి ఎగుమతులు, ఆర్థిక వృద్ధిని నడపడానికి మిడ్ మార్కెట్ గ్లోబల్ కెపబిలిటి సెంటర్లు(జిసిసిలు) కీలకమైనవి ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం స్టార్టప్ ఇంక్యుబేటర్ అయిన టి హబ్ హోస్ట్ చేసిన జిసిసి ఇన్నోవేషన్ సమ్మిట్ -2024లో మాట్లాడారు. తెలంగాణ ఐటి ఎగుమతులలో జిసిసిలు కీలకం అన్నారు. ఈ సమ్మిట్‌లో బిఎఫ్ఎస్ఐ, లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్, ఆటోమొబైల్, ఏరోస్పేస్, టెక్నాలజీ వంటి పరిశ్రమల నుంచి 200 మందికి పైగా నాయకులతో సహా 400 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏఐ, డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్‌లో హైదరాబాద్‌కు ఉన్న అసాధారణ ప్రతిభతో పాటు సహాయక విధానాలు, బలమైన మౌలిక సదుపాయాలతో, తామే ఈ కీలక ప్లేయర్స్‌ను ఆకర్షించడానికి ప్రాధాన్యతనిచ్చామన్నారు. మా ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ టి హబ్‌లో కీలకమైందన్నారు. స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, కార్పోరేషన్‌లను ఏకం చేసి అసాధారణమైన విలువను అందించడంతో పాటు స్టార్టప్‌లను యూనికార్న్ స్థితికి చేరుకునేలా చేస్తుంది. అందరం కలిసి గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం.

ఈ పరివర్తన ప్రయాణంలో మాతో సహకరించాల్సిందిగా పారిశ్రామివేత్తలు, జిసిసి నాయకులు, భాగస్వాములందరినీ ఆహ్వానిస్తున్నా మన్నారు. డైనమిక్, సహకారం వాతావరణాన్ని సృష్టించే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా టి హబ్, ఐఈఈఈ, టోరంటో బిజినెస్ డెవలప్‌మెంట్ సెంటర్ కెనడా, మెడ్ ట్రానిక్‌తో సమా కీలమైన ఎనిమిది వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలను ప్రకటించిం దన్నారు. ఈ భాగస్వామ్యాలు, జిసిసి సెక్టార్‌లో ఆవిష్కరణలు, శ్రేష్టతను వేగవంతం చేయడం, గ్లోబల్ కార్పోరేషన్‌లు, అత్యాధునిక సాంకేతికతను కేంద్రంగా తెలంగాణ స్థానాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. టి హబ్ సిఈఓ సుజిత్ జాగీర్దార్ మాట్లాడుతూ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌లకు తెలంగాణ కీలక కేంద్రంగా మారబోతుందన్నారు. గ్లోబల్ కంపెనీలకు హైదరాబాద్ పెరుగుతున్న ఆకర్షణను సమ్మిట్ ప్రదర్శించింది. జిసిసి వృద్ధిని పెంపొందించే, ఈ కేంద్రాల కోసం భారతదేశాన్ని అగ్ర గమ్యస్థానంగా ఉంచే ఈవెంట్‌ను హోస్ట్ చేసినందుకు తాము గర్విస్తున్నామన్నారు.

# మూసీ పునరుజ్జీవం పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం

### నీ సవాల్‌కు నేను రెడీ : సిఎంనుద్దేశించి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ నిర్మాణ సమయంలో అక్కడి ప్రజలను బలవంతంగా తరలించారని సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. మూసీ నుంచి మల్లన్న సాగర్, రంగనాయకసాగర్‌కు వెళ్దామని శుక్రవారం సవాల్ విసిరారు. స్వయంగా తానే కారు డ్రైవింగ్ చేస్తా, తన పక్కన కూర్చో, ఇద్దరం కలిసి వెళ్దామని చెప్పారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల ఈశ్వర్‌తో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. అబద్ధమే ఆశ్చర్యపడేలా సిఎం రేవంత్ సచివాలయంలో గురువారం ప్రెస్‌మీట్ నిర్వహించారని, ఎలాంటి ఆలోచన లేకుండా సిఎం మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. శనివారం ఉదయం 9 గంటలకు తాను సిద్దంగా ఉంటానని హరీశ్‌రావు చెప్పారు. ముందు మూసీ బాధితుల దగ్గరకు వెళ్దామని, ఆ తర్వాత మల్లన్న సాగర్‌కు వెళ్దామన్నారు. ప్రజలు ఏమనుకుంటున్నారో చూద్దామన్నారు. 2013 చట్టానికి మించిన ప్రయోజనాలు మల్లన్నసాగర్ ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు.



సిఎం రేవంత్‌రెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. సిఎం స్థాయిని దిగజార్చారని చెప్పారు. కెసిఆర్ హయాంలోనే మూసీలోకి నీళ్లు తెచ్చేందుకు డిపిఆర్ కూడా సిద్ధమైందని హరీశ్‌రావు అన్నారు. మూసీలోకి వ్యర్థాలను తరలించే పరిశ్రమలను ఫార్మా సిటీకి తరలించాలనుకున్నామని పేర్కొన్నారు. మూసీలోకి వస్తున్న వ్యర్థాలను ఆపాల్సిన అవసరం ఉందని చెప్పారు. మూసీ పునరురుజ్జీవం అంటే నదీ జలాల శుభ్రంతో ప్రక్రియ ప్రారంభించాలని చెప్పారు. మూసీ పునరుజ్జీవం అని చెబుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. పేదల ఇళ్ల కూలగొట్టడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. రివర్ ఫ్రంట్ ఏంటీ, దాని వెనుక ఉన్న స్టంట్ ఏంటని ప్రశ్నించారు. మూసీ సుందరీకరణలో భాగంగానే మేం 31 ఎస్టీపీలు నిర్మించాం, పారిశ్రామిక వ్యర్థాలు నదిలో కలవకుండా చర్యలు చేపట్టాలన్నారు. అసలు పని వదిలిపెట్టి ఇళ్లు కూలగొట్టడంపై దృష్టి పెట్టారని, శని, ఆదివారాలు చూసి పేదల ఇళ్లపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో, ఫార్మాసిటీకి మేం సేకరించిన భూమితో రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని దుయ్యబట్టారు. మూసీపై సిఎం రోజుకో మాట మాట్లాడుతున్నారని, ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. ఇక తనకు ఎమ్మెల్యే పదవి లేనప్పుడు మంత్రి పదవి ఇచ్చారని రేవంత్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, ఆ టైమ్‌లో నువ్వు యేడున్నవ్, బిఆర్ఎస్ పార్టీలో నా శిష్యుని కింద ఉన్నవ్, నేను మంత్రి అయిన నాడు నా కారు ముందు నాతో పాటు డ్యాన్స్ చేసినోడివి నువ్వు, నేను మంత్రి పదవికి రాజీనామా చేసినప్పుడు గన్‌పార్క్ వద్ద నా వెనుక నిలబడి నువ్వు చిన్నగ ఉంటవ్ కాబట్టి నిక్కి నిక్కి టీవీలో కనబడేందుకు చూసినోడివి నువ్వు, మా బిఆర్ఎస్ పొత్తుతోనే నువ్వు మొదటిసారి ఎమ్మెల్యే అయినవ్, నీకు కృతజ్ఞత ఉన్నదా... బిఆర్ఎస్ పార్టీ మీద? అసలు కాంగ్రెస్ గురించి మాట్లాడే నైతికత నీకు ఎక్కడిది? సోనియా గాంధీ బలిదేవత.. వెయ్యి మందిని చంపింది అన్న నువ్వు ఇవాళ కాంగ్రెస్ గురించి మాట్లాడవడితివి అని రేవంత్‌పై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వ్యవసాయ వర్సిటీని సందర్శించిన కర్ణాటక మంత్రి



వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తున్న కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి ఎన్.చలువరాయస్వామి

### విశ్వవిద్యాలయంలో చేపడుతున్న కార్యక్రమాల వివరణ

**హైదరాబాద్ (అత్తాపూర్) అక్టోబరు 18, ప్రభాతవార్త :** నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి ఎన్.చలువరాయస్వామి శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని సందర్శించారు. పరిపాలన భవనం వద్ద ఆయనకు రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామిరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉన్నతాధికారులతో చలువరాయస్వామి ముఖాముఖి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం చేపడుతున్న బోధన, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విశ్వవిద్యాలయం రిజి స్ట్రార్, కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రికి వివరించారు. వివిధ విభాగాల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయం సాధించిన విజయాలను, అందిన పురస్కారాలను గురించి వ్యవసాయ శాఖ మంత్రికి వివరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం చేపడుతున్న కార్యక్రమాలను తెలు సుకోవడం పట్ల కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చలువరాయస్వామి ఆసక్తిని వ్యక్తపరిచారు.

అనంతరం రాజేంద్ర నగర్‌లోని వ్యవసాయ పరిశోధన కేంద్రం లో ఏర్పాటు చేసిన డ్రోన్ అకాడమీని వ్యవసాయ శాఖ మంత్రి సందర్శించారు. డ్రోన్ అకాడమీ ద్వారా చేపడుతున్న శిక్షణ కార్యక్రమాలు, అందిస్తున్న సేవలు గురించి ఆయన శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పరిపాలనా భవనంలోని అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌ను కూడా వ్యవసాయ శాఖ మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి ఒఎస్‌డి ప్రొఫెసర్ పాటిల్‌తోపాటు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారలు పాల్గొన్నారు.




## మూసీ వ్యతిరేకులను రోడ్లపై తిరుగనివ్వం

### దొరబాటలో మతిభ్రమించి మాట్లాడుతున్న 'ఈటల'

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మూసీ వ్యతిరేకించే నాయకుల లాగులు ఉడబీకుతాం రోడ్లమీద తిరుగనివ్వం అంటూ భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈటల రాజేందర్ మూసీ నీళ్ళతో స్నానం చేయాలని సవాల్ విసిరారు. వాసన రావడంలేదని మీరు స్నానం చేసి అంటే మూసి ప్రక్షాళన అవసరంలేదని అప్పుడు అందామని ఆయనకు హితవు చెప్పారు. ఈటెల రాజేందర్ బిజెపిలోకి పోయి కలుషితమైందని పాతబాస్‌లు కెసిఆర్, కెటిఆర్‌లను ఆయన అనుసరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌ను ఇస్తాంబుల్ చేస్తానని గతంలో కెసిఆర్ హౌలా మాటలు మాట్లాడినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హౌలా మాటాలు మాట్లాడటంలేదని లక్షకోట్లు అనే పదం పట్టుకొని సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సిఎం రేవంత్‌రెడ్డి మూసీకి పునర్జీవనం తీసుకొనిరావాలని భావిస్తున్నాడని ఇప్పుడు పదేండ్ల బిఆర్ఎస్‌పాలనకు పదినెలల రేవంత్‌రెడ్డి పాలనకు మధ్య యుద్ధం జరుగుతోందని ఆయన అన్నారు. పేదలు మురికి కూపంలోనే బతకాలని బిఆర్ఎస్ బిజెపి నేతలు భావిస్తున్నారని విమర్శించారు.

## ఒయు విశ్రాంత ప్రొ. సత్యనారాయణ అకాలమరణం



ప్రొ.సత్యనారాయణ (ఫైల్)

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఒయు ఫిజికల్ ఎడ్యు కేషన్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ ప్రొ.వద్దేపల్లి సత్యనారాయణ(60) గుండెపోటుతో మరణించారు. గత జూలై పదవీవిరమణ చేసిన ఆయన సబ్జెక్టు నిపుణుడిగా గజ్వేల్ సమీపంలో ఒక ప్రైవేటు యూనివర్సిటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ నియామకాల ఇంటర్వ్యూలో శుక్రవారం పాల్గొన్నారు. మధ్నాహ్నం 12 గంటల సమయంలో ఆయనకు ఆకస్మాత్తుగా గుండె పోటు వచ్చింది. దీంతో ఆయన అక్కడే కుప్పకూలిపోయాడు. సమీపంలోని ఓ ఆసు పత్రికి తీసుకెళ్లగా ఆయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఒయులో ఆయన అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 1997లో చేరారు. ఆయన గతంలో ఒయులో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం హెడ్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్, ప్రిన్సిపల్, ఫిజికల్ డైరెక్టర్ తదితర బాధ్యతలను నిర్వర్తించారు. ఆయన మృతి పట్ల ఒయు రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ, పాలమూరు యూనివర్సిటీ మాజీ ప్రొ. లక్ష్మీకాంత్ రాథోడ్ ఒయు ఫిజికల్ ఎడ్యూకేషన్ డైరెక్టర్ ప్రొ.రాజేష్ కుమార్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్ మెట్రో- మనయాత్రి మధ్య ఒప్పందం

### రోజుకు 5 లక్షల మంది ప్రయాణికులు మెట్రోలో ప్రయాణం

### ఎల్‌అండ్‌టి మెట్రో ఎండి కెవిబి రెడ్డి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 18, ప్రభాతవార్త:** ప్రయాణికుల చివరి గమ్యస్థానం వరకు కనెక్టివిటీ కోసం హైదరాబాద్ మెట్రో మనయాత్రితో ఎంఒయు చేసుకుంది. ప్రయాణికులకు ఇళ్ల నుంచి మెట్రో వరకు, మెట్రో నుంచి ఇళ్లకు రవాణా సదుపాయాన్ని మనయాత్రి చేపట్టనుంది. ఈమేరకు శుక్రవారం గచ్చిబౌలిలోని టిహబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మనయాత్రి, హైదరాబాద్ మెట్రో అధికారులు భాగస్వామ్య ఒప్పందాల మీద సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎల్‌అండ్‌టి మెట్రో రైల్ ఎండి, సిఈఓ కెవిబి రెడ్డి మాట్లాడుతూ మరో నెలలో హైదరాబాద్ మెట్రో రైల్ 7వ వార్షికోత్సవం జరుపుకోబోతుందని అన్నారు.

ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోను రోజుకు 5లక్షల మంది ప్రయాణికులు ఉపయోగించు కుంటున్నారని తెలిపారు. 2027 నాటికి ఈ సంఖ్య 7లక్షలకు దాటుతుందని అంచనా వేస్తున్నామని అన్నారు. ప్రయాణికుల సౌకర్యం కోసం ఇప్పటికే పలు సంస్థలతో హైదరాబాద్ మెట్రో రైల్ ఒప్పందాలు చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. తాజాగా మనయాత్రి సంస్థతో హైదరాబాద్ మె ట్రో ఎంఒయు చేసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే గత మూడు నెలలుగా ఈ విషయమై సమీక్షలు, ట్రయల్ రన్ నిర్వహించామని అన్నారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పేరుతో ప్రయాణికులకు చివరి గమ్యస్థానం వరకు చేర్చే ప్రయత్నంలో భాగంగా ఈ భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మెట్రో ప్రయాణికులకు ఇళ్ల నుంచి మెట్రో వరకు, మెట్రో నుంచి ఇళ్లకు వెళ్లడం ఇబ్బందిగా మారిందన్నారు. మనయాత్రి ఆన్‌లైన్ సర్వీసుల బుకింగ్‌తో ప్రయాణికులు సులభంగా ఇళ్ల నుంచి మెట్రోకు చేరుకోవచ్చని తెలిపారు. మనయాత్రి సంస్థ ఎటువంటి లాభాపేక్ష లేకుండా, సర్వీసు చార్జి వసూలు చేయకుండా ఈ కార్యక్రమంలో మొత్తం చార్జీని డ్రైవర్లకే చెల్లించే విధంగా ఏర్పాట్లు చేసిందన్నారు. బెంగళూరు, కొచ్చిలలో అక్కడి మెట్రోలతో మనయాత్రి అనుసంధానమై విజయవంతంగా పనిచేస్తుందని తెలిపారు. నామమాత్రపు చార్జీతో ప్రయాణికులు ఇళ్ల నుంచి మెట్రోకు, మెట్రో స్టేషన్ నుంచి ఇళ్లకు వెళ్లే అవకాశం మనయాత్రితో ఉందన్నారు. ప్రయాణికులు పెరుగుతున్న కారణంగా హైదరాబాద్ మెట్రోలో ఉన్న 3బోగీలను 5బోగీలుగా పెంచాలనే ప్రతిపాదన ఉందన్నారు.

హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు అందిస్తున్న పలు ఆఫర్లు అక్టోబరు 1వ తేదీన ముగియగా, వాటిని మార్చి వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనయాత్రి సిఈఓ మంగళం సెల్వన్, ఎల్‌అండ్‌టి హైదరాబాద్ మెట్రో చీఫ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ మురళీ వరదరాజన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుదీర్, వైస్ ప్రసిడెంట్ రవిశంకర్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రిషీ వర్ధన్, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ అనురీ శర్మ, హెచ్‌ఆర్ హెడ్ అనుప్తో మండల్‌లతో పాటు మనయాత్రి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఒప్పందం చేసుకుంటున్న హైదరాబాద్ మెట్రో, మనయాత్రి అధికారులు

## నేటి నుంచి ఎప్‌సెట్(బైపిసి) కౌన్సెలింగ్

### 21 నుంచి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్

### 21 నుంచి 25 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూపుకు సంబంధించిన విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఎప్‌సెట్-2024లో (బైపీసీ) విభాగంలో కౌన్సెలింగ్‌ను నేటి(శుక్రవారం.. అక్టోబర్19) నుంచి ప్రారంభం కానుంది. బీఫార్మసీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను ఎప్‌సెట్(బైపీసీ)-2024 కౌన్సెలింగ్ ద్వారా చేపట్టనున్నారు. అన్ని కోర్సుల్లో కలిపి 9531 ఉన్న సీట్ల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియను చేపట్టనున్నారు.

శనివారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించి.. ఈ నెల 22 వరకు ఆన్‌లైన్‌లో అభ్యర్థి వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ నెల 21 నుంచి 23 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకోవాలి. ఈ నెల 22 నుంచి 25 వరకు విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. ఈ నెల 28న మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు.

ఈ నెల 28 నుంచి 30 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్‌న చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 212 బీ ఫార్మసీ కాలేజీల్లో 7835 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 72 ఫార్మా డీ కాలేజీల్లో 1449 సీట్లు అందుబాటులో ఉండగా.. రెండు కాలేజీల్లో 51 బయో మెటికల్ ఇంజనీరింగ్ సీట్లు.. 4 కాలేజీల్లో 166 బయో టెక్నాలజీ సీట్లతోపాటు ఒక కాలేజీలో 30 ఫార్మాస్యూటికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో దారుణం

### కనుమరుగైన మానవత్వం.. మరుగుదొడ్డిలో శిశువు మృతదేహం



హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** శాస్త్ర, సాంకేతిక నైపుణ్యం పెరుగుతున్న నేటి తరుణంలో మానవత్వం మచ్చుకైన కానరావడం లేదు.. సృష్టికి మూలం అమ్మ.. ఆ అమ్మతనానికే మాయని మచ్చ తెచ్చేలా ఓ మహిళ తన కడుపులో పెరుగుతున్న బిడ్డను అబార్షన్ చేయించుకుని, ఆ మృతదేహాన్ని లాట్రిన్‌లో పడవేసి, సభ్య సమాజం తలదించుకునేలా చేసిన సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో ఓ గుర్తు తెలియన మహిళ ఆసుపత్రి ఎమర్జెన్సీ విభాగం పక్కన ఉండే మరుగుదోడ్ల వద్ద అప్పుడే అబార్షన్ చేసిన మృత ఆడశిశువును లాట్రిన్‌లో వదిలివేసిన సంఘటన కలకలం సృష్టించింది. గురువారం రాత్రి మహిళ లాట్రిన్ లోపలికి వెళ్లి అక్కడే అబార్షన్ చేసి తీసివేసిన శిశువును వదిలివేసి వెళ్లినట్లు ఆ బాత్రూమ్‌లోకి వెళ్లిన మహిళల కంటపడడంతో విషయం బయటకు పొక్కింది. 24గంటలు రోగులతో కిటకిటలాడే ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ ఉన్న ఆ మహిళ ఎమర్జెన్సీ వార్డు పక్కన ఉన్న బాత్రూమ్‌లోకి ఎలా వెళ్లింది..? గర్భం దరించిన మహిళనే అబార్షన్ చేసిన శిశువును వదిలివేసిందా..? లేక ఆమె సహాయకురాలు ఎవరైన వదిలివేసి వెళ్లిపోయారా..? అన్న విష యం తెలియాల్సి ఉంది. కాగా, బాత్రూమ్‌లో మృతదేహాన్ని చేసిన మహిళలు డ్యూటీ వైద్యుడి దృష్టికి తీసుకెళ్లడంతో వారు పోలీసులకు ఉన్నత వైద్యాధికారులకు సమాచారాన్ని అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, ఆసుపత్రిలో జరిగిన తీరును పరిశీలించి, సీసీ ఫుటేజ్‌లను స్వాధీనం చేసుకుని, తమదైన కోణంలో ఆరా తీస్తున్నట్లు సిఐ తిరు మల్‌గౌడ్ తెలిపారు. హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొద్ది రోజుల క్రితమే గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ చేయడంలో జాప్యం చేయడంతోపాటు వచ్చిన రోగులకు సైతం సరైన వైద్యం అందించడం లేదనే ఆపోహలు అందరి మదిలో కదులుతున్నాయి. దాని నుండి బయటపడక ముందే మరో సంఘటన ప్రభుత్వ ఆసుపత్రిలో జరగడం పట్ల స్థానికంగా చర్చానీయంశం అవుతుంది.

# తమిళనాడులో గవర్నర్ వర్సెస్ సిఎం

## రాజుకున్న 'ద్రవిడ' వివాదం

## గవర్నర్‌ను రీకాల్ చేయాలని కేంద్రానికి స్టాలిన్ లేఖ



**చెన్నై, అక్టోబరు 18:** తమిళనాడులో మరోసారి ప్రభుత్వానికి గవర్నర్‌కు మధ్య వివాదం రాజుకుంటున్నది. గవర్నర్ ఆర్‌ఎన్ రవిని వెంటనే రీకాల్‌చేయాలని తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ డిమాండ్‌చేసారు. గవర్నర్ రవి ఉద్దేశ్యపూర్వకంగానే ద్రవిడ అనే పదం పలకకుండా దాటవేసారని ఆరోపిం చారు. జాతి ఐక్యతను దెబ్బతీసేవిధంగా వ్యవహరించిన గవర్నర్‌ను వెంటనే రీకాల్‌చేయాలని కేంద్రానికి లేఖరాసారు. చెన్నైలోని దూరదర్శన్ గోల్డెన్ జూబ్లి కార్యక్రమం జరిగితే ఈ కార్యక్రమంలో హిందీ మాసం కూడా నిర్వహించారు. హిందీని, హిందీ భాషేతర రాష్ట్రాల ఈవెంట్‌ను కలిపి నిర్వహించడాన్ని సీఎం స్టాలిన్ తొలుత తప్పుపట్టారు. ఈవెంట్ సందర్భంగా రాష్ట్రగేయాన్ని ఆలపిస్తూ ద్రవిడ అనే పదాన్ని గాయకులు దాటవేయడంపై వివాదం రాజుకుంది. ఇందుకు సంబంధించి తమిళ దూరదర్శన్ క్షమాపణ కూడా చెప్పింది. గాయకుల పొరపాటని సర్దుబాటుయత్నం చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొనన గవర్నర్‌కూడా ద్రవిడ అనే పదాన్ని ఉచ్ఛరించకపోవడంపై స్టాలిన్ అభ్యంతరం వ్యక్తంచేసారు. దేశ ఐక్యతను దెబ్బతీసేవిధంగా వ్యవహరించిన ఆయన గవర్నర్‌పదవికి ఏమాత్రం అర్హులు కాదంటూ ఆరోపించారు. రాష్ట్ర గేయంలెఓ ఆ పదాన్ని ఉచ్ఛరించకపోవడం చట్టరీత్యానేరమన్నారు. ఒకవేళ జాతీయ గీతంలో ద్రవిడ అనే పదం వస్తే ఇలాగే వదిలిపెడతారా అని ఆయన అన్నారు. ఉద్దేశ్యపూర్వకంగానే తమిళనాడు, మారాష్ట్రప్రజల మనోభావాలను దెబ్బతీసేవిధంగా గవర్నర్ వ్యవహరిస్తున్నారని, వెంటనే ఆయన్ను రీకాల్‌చేయాలని కేంద్రానికి సీఎం లేఖరాసారు. ఇదే వివాదంపైగవర్నర్ కార్యాలయం స్పందిస్తూ గవర్నర్ తప్పేమీలేదని వెల్లడించింది. ఆయన పాల్గొన్న ఈవెంట్‌లో గేయాన్ని ఆలపించిన బృందం పొరపాటని వివరించింది. ఇదే విషయమై నిర్వాహకుల దృష్టికి తీసుకువచ్చామని, సంబంధిత అధికారులతో కూడా చర్చలుజరిపినట్లు గవర్నర్ కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలిపారు.

# కొడంగల్ అభివృద్ధి కోసం రూ.43 కోట్లు విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** కొడంగల్ అభివృద్ధి కోసం కొడంగల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కడా)కి రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రూ.43.75 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు కొడంగల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి కోసం వికారాబాద్,నారాయణపేట జిల్లా కలెక్టర్లు,కడ స్పెషల్ అఫీసర్ల సారథ్యంలో ప్రత్యేక ప్రణాళికలను రూపొందించారు.ఇందులో భాగంగా కడ అభివృద్ధి కోసం మొదటగా రూ.120 కోట్ల అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి పంపారు. ఇప్పటికే రూ.15 కోట్లు మంజూరు కాగా వివిధ పనులు చేపట్టారు. రెండో విడతగా రూ.43.75కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.

# ప్రజాసమస్యలపై పోరాటం చేస్తాం

## బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

## రాష్ట్ర బిజెపి నేతలతో తెలంగాణ ఇన్‌చార్జి సునిల్‌బన్సాల్ భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాసమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టేలా వివిధ కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అంతకంటే ముందు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సునిల్ బనాసల్, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, శాసనమండలి సభ్యులు, సీనియర్ నేతలు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదుకు సంబంధించి అంశంపై చర్చించారు. సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని, మరింత గడువును పెంచాలని నేతలు కోరారు. సభ్యత్వ నమోదు మరింత ఉత్సాహంగా, పెద్ద ఎత్తున కొనసాగేలా ప్రత్యేక ఎజెండా ముందుకు సాగాలన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై కూడా చర్చించారు. రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అంశాలపై కూడా చర్చించారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో బిజెపి వ్యూహాత్మకంగా ముందుకెళ్లాల చర్చించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో విస్తృతంగా కార్యాచరణను ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు త్వరలోనే అభ్యర్థిని పార్టీ నిర్ణయిస్తుందన్నారు. రాష్ట్రంలో హైడ్రా విషయంలో, మూసి ప్రక్షాళన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న చేస్తున్న విధ్వంసాన్ని వ్యతిరేకిస్తూ అక్టోబరు 23,24 తేదీలలో వివిధ ప్రాంతాలలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు పర్యటించి పరిశీలించి 25వ తేదిన బిజెపి ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.

# ఎన్‌ఇపిని అమలుచేస్తామని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ చెప్పడం దుర్మార్గం

## ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ తీవ్ర ఖండన

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం-2020ని అమలు చేస్తామని కొత్తగా నియమితులైన ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి చెప్పడం దుర్మార్గమని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్‌ఎఫ్‌ఐ) తెలిపింది. ఎన్‌ఈపీని అమలు చేస్తేనే యూజీసీ నిదులు వస్తాయని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు చెప్పారు. దేశంలో ప్రైవేటు విద్యా విధానాన్ని ప్రోత్సహించి, విద్యను వ్యాపారమయం చేయడం నూతన విద్యా విధానం లక్ష్యమని మండిపడ్డారు. పేదలకు ఉన్నత విద్య అందకుండాపోయే పరిస్థితి, పాఠశాలల మూసివేత, యూనివర్సిటీల పాత్రను తగ్గించడం, కార్పొరేటీకరణ, కాషాయీకరణను ప్రోత్సహిస్తున్న ఎన్‌ఈపీని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సామాజిక న్యాయానికి పారేసి ఉన్నత విద్యా అవకాశాలను వెనుకబడిన తరగతుల వారికి లేకుండా చేసే అసమానతలు సృష్టించే విద్యావిధానంను రాష్ట్రంలో అమలు చేయకుండా.. కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మూర్తి, నాగరాజు డిమాండ్ చేశారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని రాష్ట్రంలో ఉన్నత విద్యను బలోపేదం చేయాలని, యూనివర్సిటీల అభివృద్ధిపై కేంద్రీకరణను పెంచాలని వారు డిమాండ్ చేశారు.

# పంట నష్ట పరిహారంలో భారీ కోత

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం ఇచ్చే విషయంలో వ్యవసాయ శాఖ భారీగా కోత పెట్టింది. దెబ్బతినన పంటల విస్తీర్ణం అంచనాలను పెద్ద ఎత్తున కుదించిందనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. అగస్టు 31 నుండి సెప్టెంబరు 6వ తేదీ వరకూ తెలంగాణలో కురిసిన భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 4.25 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ తొలుత ప్రాథమిక అంచనా వేసింది. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున పరిహారం ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన నేపథ్యంలో వ్యవసాయ శాఖపంట నష్టంపై మరోసారి సర్వే నిర్వహించింది.

# ఇక వైద్య కేంద్రంగా హైదరాబాద్

## ఇఎన్‌టి శస్త్రచికిత్స నిపుణుల సామర్థ్యానికి గుర్తింపు : గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

## ఘనంగా ప్రారంభమైన సౌత్‌జోన్ ఇఎన్‌టి సర్జన్ల కాన్ఫరెన్స్



శామీర్‌పేట మండలం తూంకుంటలోని అలంకృత రిసార్టులో సౌత్‌జోన్ ఇఎన్‌టి సర్జన్స్ కాన్ఫరెన్స్ ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, ఛైర్మన్ డాక్టర్ డిఎస్ దీన్‌దయాల్ తదితరులు

**శామీర్‌పేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఇక వైద్య కేంద్రంగా మారుతుందని, ఈఎన్‌టి శస్త్ర చికిత్స నిపుణుల సామర్థ్యానికి గుర్తింపు లభిస్తుందని, వైద్యుల సదస్సుల అత్యున్నత విజ్ఞాన వేదికగా మారిందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. శుక్రవారం సాయంత్రం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని తూంకుంట అలంకృత రిసార్టులో సౌత్‌జోన్ ఈఎన్‌టి సర్జన్స్ మూడు రోజుల పాటు జరిగే కాన్ఫరెన్స్-2024ను గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ విచ్చేసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. తెలంగాణలో 9వది, సౌత్‌జోన్‌లో 19వది ప్రకృతి, సంస్కృతి సైన్స్ అండ్ టెక్నాలజీ కలిసి బేసిక్స్ అండ్ బియాండ్ అనే అతివృత్తంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్ ది అసోసిషియేషన్ ఆఫ్ ఒటలారింగాలజిస్ట్ ఆఫ్ ఇండియా సౌత్‌జోన్ (ఎఒఐఎస్ జెడ్) ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ సందర్భంగ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మాట్లాడుతూ ఈఎన్‌టిలో అధునాతన పురోగతులపై చర్చించేందుకు సదస్సును నిర్వహించటం అభినందనీయమని అన్నారు. ఈ సదస్సు సహకారం, భాగస్వామ్య అభ్యాస స్ఫూర్తిని పెంపొందిస్తుందన్నారు. చెవి, ముక్కు, గొంతు స్పెషాలిటీల సంరక్షణ అభివృద్ధికి అంకితమైన నిపుణుల నిబద్ధతకు సంతోషిస్తున్నారు. ఈఎన్‌టి విపరీతమైన అభివృద్ధి సాధించిందన్నారు. ఈఎన్‌టి శస్త్ర చికిత్స నిపుణుల నైపుణ్యం అసాధరణమైనదని తెలిపారు. న్యూరోసర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, తల,మెడ శస్త్ర చికిత్స సూపర్ స్పెషాలిటీలో పనిచేయటానికి అనుమతి ఇస్తున్నారని ఆయన తెలిపారు. ఈ అభివృద్ధి కేవలం వైద్య పురోగతికి కాకుండ ఈ రంగంలోని నిపుణులు వృత్తిలో చూపే నిబద్ధతకు నైపుణ్యానికి నిదర్శనంగ నిలుస్తుందన్నారు. భారతదేశం నుంచి కాకుండ విదేశాల నుంచి కూడ రోగులను ఆకర్షిస్తుందన్నారు. ప్రత్యేకంగ ఈశాన్య రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తును రోగులు వస్తున్నారన్నారు. ఈ సదస్సుకు దక్షిణాది రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి అధ్యాపకులు రావటం ఆలోచనల మార్పిడికి ఒక వేదికగా నిలుస్తుందని ఆయన తెలిపారు. చెవి ద్వారా శబ్దం, ముక్కు ద్వారా సుగంధ మార్గం, గొంతు ద్వారా మాట వ్యక్తం అవుతుందని ఒక సంస్కృత శ్లోకాన్ని వ్యక్తం చేశారు. ఈ మూడు జీవితానికి సారంశంగా నిలుస్తుందన్నారు. సునితమైన భాగాలతో ఈఎన్‌టి నిపుణులు శస్త్ర వైద్యులు మాత్రమే కాదని, మన ఇంద్రియాల జీవన నాణ్యతను కాపాడే వారు అని అన్నారు. వారానికి ఒక రోజు మీ సేవలు ఉచితంగ అందించటం ద్వారా ఉన్నతమైన వృత్తిని ప్రదర్శించాలని గవర్నర్ కోరారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అవసరమైన వారికి అందుబాటులో ఉండేలా ధరలను ఘననీయంగా తగ్గించాలని అన్నారు. అసోసిషియేషన్ ఆఫ్ ఒటలారింగాజిస్ట్ ఆఫ్ ఇండియా టిజి సౌత్ కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ డిఎస్ దీన్‌దయాళ్ మాట్లాడుతూ ఈ ఈవెంట్ సాంకేతికత ఈఎన్‌టి సేవలను ఎలా మారుస్తుందో అన్వేషించే కీలకమైన పరిస్థితితులను సూచిస్తుందన్నారు. ఈ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈఎన్‌టి నిపుణుల మధ్య సహకారం, జ్ఞానం పెంపొందించటానికి ఈ సదస్సు దోహదపడుతుందన్నారు. తాజా పరిశోధనలు, సాంకేతికలపై చర్చలు జరుగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుంచి పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్.వెంకట్రామ్‌రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ ద్వారకానాథ్‌రెడ్డి, విసి కరుణాకర్‌రెడ్డి, రమేశ్, రణబీర్‌సింగ్, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత

## మంత్రి పొంగులేటితో కేంద్ర ప్రభుత్వ గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ కులదీప్ నారాయణ్ భేటీ



సమావేశంలో గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ద ప్రసాద్, ప్రత్యేక కార్యదర్శి విపి గౌతమ్ పాల్గొన్నారు.

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని దీన్ని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రానికి వీలైనంత వరకు సహాయాన్ని అందించాలని రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ గృహ నిర్మాణ,పట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ,కులదీప్ నారాయణ్ శుక్రవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా స మావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడిచిన 10 సంవత్సరాలలో పేదల ఇళ్ల నిర్మాణాలను గత ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎంతో మంది నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారని వారందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని తమ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి అవసరం మేరకు రాష్ట్రానికి ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ

## మార్గదర్శకాలను విడుదల చేసిన సర్కార్

# బోనస్ సన్నాల కింద 33 రకాల గుర్తింపు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఆ ఈ సీజన్ నుండి 500 రూపాయల మేర బోనస్ ఇవ్వనున్న నేపద్యంలో అదుకు అర్హత కలిగిన సన్న రకం ధాన్యాలను ప్రభుత్వం నిర్ధారించింది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. బోనస్‌కు 33 రకాలను అర్హతగా తేల్చింది. వీటితో పాటు, ధాన్యం పొడవు, వెడల్పులు కొలచిన తదుపరే బోనస్‌ను వర్తింప చేయనుంది.

బోనస్‌కు వర్తింప చేసేందుకు గుర్తించిన 33 సన్న రకాల్లో కేపీఎస్ 2974, జేజీఎల్27356, బిపిటి 5204, జేజీఎల్ 28545, డబ్లూజీఎల్ 32100, డబ్ల్యుజీఎల్ 14, జేజీఎల్ 384, జేజీఎల్ 11470, ఆర్‌ఎన్‌ఆర్ 15048, జేజీఎల్ 3828, ఆర్‌ఎన్‌ఆర్ 2458, డబ్ల్యుజీఎల్ 962, వరంగల్ వరి 1119 కేఎన్‌ఎం 1638, ఎంటియు 1271, కేఎన్‌ఎం 733, ఆర్‌ఎన్‌ఆర్ 21278, జేజీఎల్ 3855, జేజీఎల్ 11118, జేజీఎల్ 3844, 1798, డబ్ల్యుజిఎల్ 347, ఎంటియూ 1262, 1224, జేజీఎల్ 33124, కెపిఎస్ 6251, హెచ్‌ఎంటి సోనా, ఆన్‌ఆర్‌ఆర్ 31479, ఎన్‌ఎల్‌ఆర్ 34449, ఆర్‌ఎన్‌ఆర్ 2465, జేజీఎల్ 17004, ఆర్‌ఎన్‌ఆర్ 2354 ఉన్నాయి. ఇకప్రతీ కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం గింజ పొడవు, వెడల్పు నిబంధనలకు అనుగుణంగా ఉండాలి. పొడవు 6 మిల్లీ మీటర్ల కంటే తక్కువ, వెడల్పు 2 మిల్లీ మీటర్ల కంటే ఎక్కువ కాకుండా ఉండాలి. ఈ కొలతలను తెలుసుకునేందుకు మైక్రో మీటర్లను ఏర్పాటు చేస్తారు.

# కల్లుగీత వృత్తి ఆధారిత కుటుంబాలను ఆదుకోవాలి

## నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

## కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ



'కల్లు గీత కార్మిక సంఘం 57 వార్షికోత్స వాలు-తెలంగాణలో పదేళ్ల ప్రయాణం' సంచికను ఆవిష్కరిస్తున్న బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఐదులక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, వీరి జీవనోపాధి మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్దంగా కృషి చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ డిమాండ్ చేశారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం 57 వార్షికోత్స వాలు-తెలంగాణలో పదేళ్ల ప్రయాణం', 'కల్లుగీత వృత్తి-ఉపాధి అవకాశాలు' అంశంపై రాష్ట్ర సెమినార్ జరిగింది. ఈ సంద ర్భంగా వెంకటరమణ మాట్లాడారు. అంతకుముందు సంఘం తెలంగాణలో పదేళ్ళ ప్రయాణం ఆల్బమ్‌ను ఆవిష్కరించారు. సంఘం జెండాను మాజీ అధ్యక్షుడు మాటూరి బాలరాజ్‌గౌడ్ ఆవిష్కరించగా గౌరవ సలహాదారు భూపతి వెంకటేశ్వరు స్వాగతం పలికారు. ముఖ్యంగా చెట్ల పెంపకానికి భూమి, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించడంతోపాటు నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ కిట్స్, ద్విచక్రవాహనాలు ఇవ్వాలని, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. బీసీ ఫైనాన్స్‌కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. తన దృష్టికి వచ్చిన 22 అంశాలను అమలు చేసే విధంగా కృషి చేస్తానన్నారు. టాడీ కార్పొరేషన్ పూర్వ ఛైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ వృత్తిలో ఉపాధి కలిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకతీతంగా సంఘాల ఐక్యమై సమస్యలపై పనిచేస్తామన్నారు. బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాలలక్ష్మి మాట్లాడుతూ సమగ్ర కులగణన చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కలిగే విధంగా చూస్తామన్నారు. సుప్రజ హాస్పిటల్ ఎండి శిగ విజయకుమార్‌గౌడ్, గౌడ సంఘం సీనియర్ నాయకులు చింతల మల్లేశం గౌడ్, సమన్వయకమిటీ కన్వీనర్ అయలి వెంకన్నగౌడ్, ఐక్యసాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగా సదానందం గౌడ్, సర్వాయిపాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు జిక్కి వీరస్వామిగౌడ్, అఖిలభారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములయ్యగౌడ్, ఆంజనేయులు గౌడ్, సంఘం ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దైన్యం!

>> యించిన బస్తాలు కూడా ప్రభుత్వం నిల్వ చేసి అందించే ఆలోచన చేస్తోంది. మిల్లుకా, ప్రభుత్వ గిడ్డంగికా అనే స్పష్టత లేక కొనుగోలు కేంద్రాల్లో వాటిని నిల్వ చేయడం ఎందుకనే ఆలోచన కారణంగా ధాన్యం సేకరణ చేయడానికి మరో అంతరాయంగా మారింది. ప్రభుత్వం జివో ఎంఎస్ నెంబర్ 27 ద్వారా 2024 జులై 4న 33 రకాల ధాన్యంను సన్నాలుగా గుర్తించింది. వాటికి క్వింటాల్‌కు ఐదు వందల రూపాయలు బోనస్‌గా ఇవ్వడానికి ప్రమాణాలు ఉన్నాయి. బియ్యం గింజ కెర్నల్ లెంథ్ 6ఎంఎం,కెర్నెల్ ఎల్/బి నిష్పత్తి 2.5కంటె ఎక్కువ కెర్నల్ వెడల్పు 2ఎంఎం కంటే ఎక్కువ కాకుండా ఉండాలి అపుడే వాటికి సన్నాలుగా గుర్తింపు లభిస్తుంది. ఈ కొలతలు నిర్ధారించడానికి "హస్కరిమూవర్"(ఊకతీసేపరికరం), డయల్ వెర్నియర్ కాలిపర్ వంటి పరికరాలు ఇంకా కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో లేవు. సన్నాలు నిర్ధారించే పరికరాల కొనుగోలు టెండర్లు పిలిచారు. రాష్ట్రంలో 36.80లక్షల ఎకరాలలో సన్నాలు సాగు చేశారు.. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ నిజామాబాద్ జిల్లాలో గురువారం మధ్యాహ్నం లాగిన్ చేసే అవకాశం ఇచ్చారు. కొనుగోలు వివరాలు నమోదు చేసే సాఫ్ట్‌వేర్ పోర్టల్ శుక్రవారం కూడా రాష్ట్రంలోని అనేక కొనుగోలు కేంద్రాలకు అందుబాటులోకి రాలేదు. కొనుగోలు చేసిన ధాన్యంతోపాటు ఇందులో ధాన్యం పంపే మిల్లు వివరాలుకూడా నమోదు చేస్తారు. ఇందుకు మిల్లర్లతో ఒప్పొందాలు ధాన్యం విలువకు బ్యాంకు పూచీకత్తుల అంశం, ప్రభుత్వం కింటాల్‌కు 67 కిలోలు బియ్యం తీసుకొంటున్నది ఆ అంశంపై మిల్లర్లకు సమ్మతి లేదు.దోమ కాటు వల్ల గింజ నల్లగా ఉంటే 5కిలోలు ఎఫ్‌సిఐ కట్ చేస్తుందని మిల్లర్లు ఆరోపిస్తున్నారు.

సిఎంఆర్‌లో సన్నాలకు తక్కువ బియ్యం వస్తుందని మిల్లర్లు అంటున్నారు. క్వింటాల్‌కు 58కిలోలు మాత్రమే బియ్యం వస్తుందని వారి వాదన. సన్నాల ధాన్యం కొసల ముక్కులు విరుగుతూ ఉంటాయి నూక 6 శాతం అని ప్రభుత్వం నిర్ధారించింది అది కూడా వారు విభేదిస్తున్నారు. ప్రస్తుతం 6 ఎంఎం గింజ పరిమాణంతో ఉండే యంత్రాలు రైసు మిల్లర్ల వద్ద ఉంది 5.5ఎంఎం బియ్యం గింజ పరిమాణం మర ఆడించాలంటే నూక పెరుగుతుందని మిల్లర్లు అంటున్నారు. సటాక్,బుల్లర్ రైస్ మిల్లులు ఇప్పుడు సన్నాల కోసం కొత్తగా యంత్రాలు కొనాల్సి ఉంటుందని అయినా మన వద్ద సన్నాలు బ్రోకెన్ ఎక్కువగా ఉంటుందని కోట్లు వెచ్చించి ఆధునిక యంత్రాలు తెచ్చిన లాభంలేదని రైస్‌మిల్లర్‌లు అంటున్నారు.

కస్టమ్ మిల్లింగ్ చార్జీలు చత్తీస్‌గఢ్‌లో క్వింటాల్‌కు రూ.170, పంజాబ్‌లో రూ. 140 చెల్లిస్తున్నారని ఇక్కడ పది రూపాయలు సరిపోవని మిల్లర్లు వాదిస్తున్నారు దీనితో స్పష్టత రాలేదు. గత పక్షం రోజులుగా వరి కోతలు మొదలైనాయి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో వివిధ రకాల అడ్డంకులు ఉండటతో వ్యాపారులకు రైతులు పచ్చిధాన్యం విక్రయిస్తున్నారు. బంగాళఖాతంలో ఏర్పడుతున్న అల్పపీడనం వాయిగుండాలు అక్టోబర్ నెలలో కూడా పెద్ద పెద్ద వర్షాలు పడుతుండటంతో వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తున్నారు. తేమ శాతం 23నుంచి 33 వరకు ఉన్నా వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం మద్దతు ధర పెంచినా, తెలంగాణ ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించినా రైతులను పంటను వ్యాపారులకు విక్రయించకుండా ఆపలేకపోతున్నారు.



# మియాపూర్‌లో చిరుత కలకలం

## స్థానికుల సమాచారంతో గాలింపు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్(శేరిలింగంపల్లి), అక్టోబరు 18, ప్రభాతవార్త:** నగర శివార్లలోని మియాపూర్ మెట్రోస్టేషన్ సమీపంలోని చిరుత సంచారం కలకలం రేపింది. జనారణ్యంలో,కాంక్రిట్ జంగిల్‌గా మారిన ప్రాంతంలోనికి చిరుత రావడంతో స్థానికులను ఒక్కసారిగా భయాందోళనలకు గురిచేసింది.కొందరు వ్యక్తులు మియాపూర్ మెట్రోస్టేషన్ వెనుకవైపు నిర్జన ప్రదేశంలో చిరుత సంచరిసు ్తండగా వీడియోలో చిత్రీకరించి సోషల్ మీడియాలో వాటిని పోస్టేచేయటంతో ఈ సంఘటన వైరల్‌గా మారింది. స్థానికులు సమాచారం అందించటంతో మియాపూర్ పోలీసులు రంగంలోనికి దిగారు. చిరుత పులి కోసం పోలీసులు గాలింపుచర్యలు ముమ్మరం చేశారు.

**చిరుత ఎలా వచ్చిందో?**

నిత్యం జనరద్దీ,వాహనాల రద్దీతో ఎప్పుడూ బీజీగా ఉండే మియాపూర్ ప్రాంతంలో చిరుతపులి కనిపించటంతో స్థానికులల్లో ఒక్కసారిగా గుండెల్లో గుబులుపుట్టింది. జనారణ్యంలోనికి వన్యప్రాణులు రావడంపై పలు అనుమానాలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.ఎవరైనా చిరుతలను పెంచుతూ వాటిని నిర్జనప్రదేశాలలో వదిలివేశారా, చుట్టుపక్కల ఆటవి ప్రాంతాల నుంచి తప్పిపోయి వచ్చిందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు నగరంలో గతంలో ఈలాంటి సంఘటనలు జరిగినప్పటికీ చిరుతలను పెంచుతూ వాటిని వదిలివేస్తున్న వారిని గుర్తించిన దాఖలాలు లేవు. తాజాగా మియాపూర్ మెట్రోస్టేషన్ వెనుకవైపు చిరుత పులి సంచారం పలు ప్రశ్నలకు తెరలేపుతుంది. అధిక జనభా ఉంటూ, ఆటవి ప్రాంతం లేని నిర్జన ప్రదేశంలో చిరుత ప్రత్యక్ష్యం కావడమేమిటని ఆటవిశాఖ అధికారులే తలలు పట్టుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.చిరుత సంచారాన్ని గమనించిన స్థానికులు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించటంతో చిరుత కనిపించిన దృశ్యాలు సోషల్‌మీడియాలో సైతం వైరల్‌గా మారాయి.అసలు చిరుతపులి మియాపూర్ మెట్రోస్టేషన్ సమీపంలోనికి ఏలావచ్చిందనే కోణంలో పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.



# టంగుటూరి అంజయ్యకు సిఎం రేవంత్, స్పీకర్ ప్రసాద్‌కుమార్ నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత నేత టంగుటూరి అంజయ్య వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వారికి నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ టి. అంజయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం లుంబిని పార్కు వద్ద ఉన్న విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్పీకర్‌తో పాటు నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఏపి జితేందర్‌రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు,అభిమానులు ఉన్నారు.

# విదేశాల్లో చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్ విడుదల చేయండి

## సిఎం రేవంత్‌రెడ్డికి మాజీ ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 18,ప్రభాతవార్త:** గత మూడు సంవత్సరాలుగా విదేశీవిద్య స్టైఫండ్ విడుదల చేయకపోవడంతో విదేశాల్లో చదవుతున్న బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, బ్రాహ్మణ విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నాని ప్రభుత్వం స్పందించి వెంటనే బడ్జెట్ విడుదల చేయాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈమేరకు శుక్రవారం పలుఅంశాలతో కూడిన లేఖను ముఖ్యమంత్రికి రాశారు. విదేశల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు గతప్రభుత్వం 20 లక్షల ఓవర్సిస్ స్కాలర్‌షిప్ ప్రకటించిందని దానిపై ఆధారపడి చాలామంది విద్యార్థులు ఉన్నత విద్యకోసం విదేశాలకు వెళ్ళారన్నారు. అయితే ఆవిద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్‌లు అందకపోవడంతో ఆయా యూనివర్సిటీల్లో ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారన్నారు. దీంతో పలువురు విద్యార్థులు సరిపడ ఆర్థిక స్తోమత లేక అప్పులు పుట్టక చదువును మధ్యలో ఆపేసి ఇండియాకు తిరిగి వస్తున్నారు. ముఖ్యంగా యుఎస్‌ఏ, ఇంగ్లాండ్, కెనడాలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారని వీరిపై సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకదృష్టిపెట్టాలని కోరారు. ఫ్లైఓవర్లు, స్కైఓవర్లు, మూసీ సుందరీకరణకు వేలకోట్లు ఖర్చుపెడుతున్న ప్రభుత్వం ఒక విద్యార్థికి 20లక్షల ఇవ్వడానికి బడ్జెట్ సరిపోవడం లేదా అని ప్రశ్నించారు.

# డిసెంబర్ 6న 'పుష్ప-2' ది రూల్..



**ఇప్పుడు** ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టి పుష్ప-2 ది రూల్ మీదే. ఈ సినిమాకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా భారతీయ సినీ పరిశ్రమ యావత్ ఎదురుచూస్తున్న సినిమా ఇది. అది మన తెలుగు సినిమా కావడం గర్వకారణం. ఇక పుష్ప-2 ది రూల్ డిసెంబర్ 6న ప్రారంభం కానున్న పుష్పరాజ్ రూల్‌కు కౌంట్ స్టార్ అయ్యింది. మరో 50 రోజుల్లో అంటే డిసెంబర్ 6 పుష్ప-2 రూల్ బాక్సాఫీస్‌పై ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ఐకాన్‌స్టార్ మాసివ్ లుక్‌తో పుష్ప రాజ్‌గా రూల్ చేయడానికి సింహాసనం అధిష్టించిన ఓ పోస్టర్‌ను వదిలారు. అంతేకాదండి డిసెంబర్ 6న భారతీయ సినిమాలో ఆ రోజు ఓ సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుందని హింట్ ఇచ్చారు. మేకర్స్ ప్రతి సీన్‌కు గూజ్‌బంప్స్‌తో పాటు పుష్ప ది రూల్‌కు అందరూ ఫిదా అయి పోవాల్సిందే అంటున్నారు. మీరు ఎంత ఊహించుకుంటే అంతకుమించి అస్సలు తగ్గేదెలే లా చిత్రం ఉండబోతుందనే విశ్వాసంతో ఉన్నారు చిత్ర మేకర్స్. పుష్ప ది రైజ్‌తో బార్డర్లు దాటిన ఇమేజ్‌తో, అద్వితీయమైన నటనతో, ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయని క్రేజ్‌తో దూసుకుపోతున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప-2లో మైస్మరైజింగ్ నటనకోసం, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ టేకింగ్, మేకింగ్ కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ సంస్థల పతాకంపై ప్రముఖ నిర్మాతలు, నవీన్ ఏర్నేని, వై రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన రెండు సాంగ్స్, టీజర్‌కు ఎంతటి అనూహ్యమైన స్పందన వచ్చిందో తెలిసిందే. దేవి శ్రీ ప్రసాద్ అందించిన ట్రెండీ పాటలకు అద్వితీయమైన స్పందన వచ్చింది. ఇక పుష్ప-2 ది రూల్ నుంచి రానున్న ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కూడా అంతే క్రేజీతో రాబోతుంది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రం, మరోవైపు నిర్మాణానంతర పనులను కూడా శరవేగంగా జరుపుకుంటోంది. ఐటీవలే ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌హాఫ్ పర్ఫెక్ట్ లాక్ అయిన సంగతి విదితమే. కంటెంట్‌పరంగానేకాకుండా టెక్నికల్‌గా కూడా పుష్ప-2 అత్యున్నత స్థాయిలో ఉండబోతుంది. ఇక డిసెంబర్ 6న అందరూ పుష్ప ది రూల్ డే అని ఎదురుచూస్తున్నారు. అల్లు అర్జున్, రష్మిక మందన్న, ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు నటించిన ఈ చిత్రానికి కథ-కథనం-దర్శకత్వం:సుకుమార్.బి, నిర్మాతలు: నవీన్ ఏర్నేని, వై రవి శంకర్, సినిమాటోగ్రాఫర్: మిరోస్లావ్ క్యూబా బ్రోజెక్, సంగీతం: దేవి శ్రీప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: ఎస్.రామ కృష్ణ- మోనిక నిగొత్రే,లిరిసిస్ట్: చంద్రబోస్, బ్యానర్స్: మైత్రి మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్.

# 'వెట్టయన్ ది హంటర్'కి సీక్వెల్ చేయాలని ఉంది

దసరా సందర్భంగా విడుదలైన సూపర్‌స్టార్ రజనీకాంత్ యాక్షన్ థ్రిల్లర్ 'వెట్టయాన్ ది హంటర్' చిత్రం బ్లాక్ బస్టర్ అయిన సంగతి తెలిసిందే. టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వం వహించిన వెట్టయ్యన్ ది హంటర్ అందరినీ ఆకట్టుకుంటోంది. అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాజిల్,రానా నటించిన ఈ చిత్రం థియేటర్లలో దుమ్ము లేపేస్తోంది. ఈ మూవీకి ఇంత ఆదరణ దక్కడం, బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో దర్శకుడు టి.జే.జ్ఞానవేల్ మీడియాతో మాట్లాడుతూ తన ఆనందాన్ని పంచుకుంటూ చిత్రానికి సంబంధించిన విషయాలెన్నో తెలిపారు.

**జైలర్ వంటి బ్లాక్ బస్టర్ తరువాత రజనీకాంత్ గారితో ఇలాంటి ప్రాజెక్ట్ ఎలా అనుకున్నారు?**
రజనీకాంత్ అభిమానులను అలరించే అంశాలతో పాటు ఆకట్టుకునే కంటెంట్‌తో సినిమాను రూపొందించడమే నా మెయిన్ టార్గెట్ ఈ చిత్రంలో అనేక అంశాలపై లోతుగా చర్చించినప్పటికీ.. ఆయన అభిమానులు ఇష్టపడే ఆ ఐకానిక్ మూమెంట్స్‌ను పెట్టాను. ఈ కథకి రజినీ స్టైల్, మ్యానరిజంను జోడించడమే నాకు ఎదురైన సవాల్.

**జర్నలిస్టుగా మీకున్న అనుభవం ఈ సినిమాకు ఎలా ఉపయోగపడింది? రజనీకాంత్‌కు ఎమైనా సలహాలు, సూచనలు అందించారా?** రజనీకాంత్‌ను ఎలా చూడాలి, ఎలా చూపిస్తే అభిమానులు సంతోషిస్తారనే అవగాహన నాకు ఉంది. నేను ఆయనకు ఓ ఎలివేషన్ సీన్స్ చెబితే.. ఆయన ఫుల్ ఎగ్జైట్ అయ్యేవారు.

**'వెట్టయన్' లో రజనీకాంత్, అమితాబ్ బచ్చన్‌లను ఎలా బ్యాలెన్స్ చేశారు?**
సూపర్ స్టార్‌లను బ్యాలెన్స్ చేయడానికి ప్రయత్నించడం కంటే, నేను వారి పాత్రల భావజాలాన్ని బ్యాలెన్స్ చేయడంపై దృష్టి పెట్టాను. అమితాబ్ బచ్చన్ పాత్రను మొదట పరిచయం చేశాను. ఆ పాత్ర తాలూకూ వ్యక్తిత్వాన్ని చూపెట్టాను. అయితే రజనీకాంత్ పాత్ర మరింత తటస్థ వైఖరితో ప్రారంభం అవుతుంది. **సినిమా కథ ఎన్‌కౌంటర్లు, న్యాయ వ్యవస్థ చుట్టూ తిరిగింది. వీటిని పరిశోధించడానికి మిమ్మల్ని ప్రేరింపించింది ఎంటి?**
దేశవ్యాప్తంగా జరిగిన ఎన్‌కౌంటర్ హత్యల గురించి అనేక వార్తలు చదివాను. వాటితో ప్రభావితుడ్ని అయ్యాను. ఈ ఎన్‌కౌంటర్లలో ఎంత వాస్తవం ఉంది? అసలు ఇలా చేయడం కరెక్టేనా? దోషుల్ని శిక్షిస్తున్నామా అనే వాటిని చూపించాను. ఎర్రచందనం స్మగ్లర్లు అంటూ చెట్లు నరేకిసిన అమాయకుల్ని ఎన్‌కౌంటర్ చేసిన ఘటన నన్ను కదిలించింది. నా పరిశోధనలో పేదలు తరచూ ఇటువంటి ఎన్‌కౌంటర్ల బాధితులవుతున్నారని, సంపన్నులు న్యాయం నుండి తప్పించుకుంటారని తెలిసింది. విద్యావ్యవస్థ లోపాలను కూడా ఈ చిత్రం స్పృశిస్తుంది. **అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ ప్రాజెక్ట్‌కి ఆయన్ని ఎవరు? ఎందుకు ఎంపిక చేశారు?** అనిరుధ్‌కు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న క్రేజ్ తెలిసింది. ఆడియెన్స్ పల్స్ పట్టుకోవడంలో అతను నిష్ణాతుడు. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కూడిన సంగీతాన్ని అందించడంలో దూసుకుపోతున్నారు. అతను సినిమా సోల్‌ను పూర్తిగా అర్థం చేసుకుంటారు. దానికి తగ్గ సంగీతాన్ని అందిస్తారు. **ఎన్‌కౌంటర్ నేపథ్యంలో వచ్చిన మలయాళ చిత్రం 'జనగణమన'తో పోల్చడం గురించి మీ అభిప్రాయం ఏంటి?**
నేను 'జన గణమన' చూశాను. కానీ నా ఉద్దేశ్యం ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌ల జీవితాను వేరే కోణం నుండి చూపించడం. నేను వారి వృత్తి సంక్లిష్టతను, పరిణామాలను అన్వేషించాలనుకున్నాను.

**మీరు నిజ జీవితంలో ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ సజ్జనార్ గురించి పరిశోధించారా?** నా పరిశోధన ప్రధానంగా సుప్రీం కోర్టు తీర్పులు, మానవ హక్కుల కమిషన్‌తో చర్చలపై దృష్టి సారించడంపై జరిగింది. ఎన్‌కౌంటర్ల చట్టపరమైన నైతిక అంశాలను అర్థం చేసుకోవడానికి ఇవి బలమైన పునాదిని అందించాయి. **సినిమా కమర్షియల్‌ఎలిమెంట్స్ సీరియస్ కథతో ఎలా బ్యాలెన్స్ చేసారు?**
అలా బ్యాలెన్స్ చేయడమే అతి కష్టమైన పని.'వెట్టయన్' వినోదాన్ని కోరుకునే రజనీ కాంత్ అభిమానులకు, ఆలోచింపజేసే కథనాలను మెచ్చుకునే ప్రేక్షకులకు ఇలా అందరికీ నచ్చుతుంది. నేను రాజ్యాగం, న్యాయ ప్రక్రియ యొక్క శక్తిని విశ్వసిసానతను. అదే మీకు సినిమాలో కనిపిస్తుంది. **ప్యాట్రిక్ పాత్రకు ఫహద్ ఫాజిల్ మాత్రమే కరెక్ట్ అనికున్నారా?** ఖచ్చితంగా. ఆ పాత్రకు ఫహద్ సరైన ఎంపిక. పాత్రకు కీలకమైన ఇంటెన్సిటీ, డెప్త్ తీసుకొచ్చారు.

**ఫహద్ పాత్ర కథా కథనాన్ని ఎందుకు అలా ముగించారు?**
ఫహద్ పాత్ర స్కీన్ ప్లేలో కీలకంగా వుంటుంది.అతను దోపిడీ చేయడానికి ప్రయత్నిస్తున్న వ్యవస్థకే అతను బాధితుడయ్యాడు. ఫహద్ పాత స్క్రీన్ ప్లేలో కీలకంగా ఉంటుంది. అతను దోపిడీ చేయడానికి ప్రయత్నిస్తున్న వ్యవస్థకే అతడు బాధితుడయ్యాడు.

టి.జి. జ్ఞానవేల్



# 'ఇద్దరు' వరల్డ్ వైడ్‌గా విడుదల

యాక్షన్ కింగ్ **అర్జున్,** జెడి చక్రవర్తి కాంబినేషన్లో డి.ఎస్.రెడ్డి సమర్పణలో ఎఫ్ ఎస్ ఎంటర్టైన్మెంట్స్‌పై మహమ్మద్ ఫర్హీన్ ఫాతిమ నిర్మాతగా ఎస్ఎస్ సమీర్ దర్శకత్వంలో వస్తున్న సినిమా ఇద్దరు. ఈ సినిమాకి సంబంధించిన రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ ప్రెస్ మీట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రతాని రామకృష్ణగౌడ్, టి.ప్రసన్న కుమార్, జెవిఆర్ పాల్గొన్నారు. ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ, ఈ సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన మా అన్న టి.ప్రసన్నకుమార్‌కి, జె.వి.ఆర్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. సమీర్ నాకు ఎంతో మంచి ఆప్తులు. నేను డైరెక్ట్ చేసిన సినిమాకి ఆయన కో డైరెక్టర్‌గా పని చేశారు. కష్టపడ్డారు. ప్రేక్షకులు సినిమా ఆదరించి పెద్ద సక్సెస్ చేయాలని కోరు కుంటున్నాను అన్నారు. టి.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, చిన్న సినిమా పెద్ద సినిమాని చూడకుండా సినిమాని సపోర్ట్ చేస్తున్న మీడియాకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. జెడిచక్రవర్తి సాంగ్‌కి డాన్స్ చేసింది మా సినిమాకే అది మాల్గడి సాంగ్ హిట్ అయింది. జెడి చక్రవర్తి, అర్జున్, ఇద్దరు టెక్నికల్ వాల్యూస్ తెలిసిన వ్యక్తులే. సమీర్ జెడి చక్రవర్తి పనిచేస్తూ ఆ టెక్నికల్ వాల్యూస్‌తో ఈ సినిమా తీశారు. ఈ సినిమా ఖచ్చి తంగా ప్రేక్షకులు పెద్ద సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు. నిర్మాత డిఎస్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన టి.ప్రసన్నకుమార్‌కి, ప్రతాని రామకృష్ణగౌడ్‌కి, జె.వి.ఆర్‌కి కృతజ్ఞతలు. ఇది ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా మంచి క్వాలిటీతో తీసిన సినిమా. ప్రేక్షకులందరూ ఈ సినిమా చూసి మంచి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. హీరోయిన్ సోని చరిష్ట మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ సమీర్‌కి కృతజ్ఞతలు. అర్జున్ చక్రవర్తి సినిమాలో నాకు చాలా సపోర్ట్ చేశారు. వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రేక్షకులు, మీడియా మా సినిమా సపోర్ట్ చేసి మంచి సక్సెస్‌చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత, దర్శకుడు సమీర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి విచ్చేసి మమ్మల్ని సపోర్ట్ చేసిన ప్రసన్న కుమార్‌కి,రామకృష్ణగౌడ్‌కి, జే విఆర్‌కి, రవికి, డిఎస్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా మంచి మంచి లొకేషన్స్‌లో హై క్వాలిటీలో చేసాము. అర్జున్, చక్రవర్తి పోటీ పడుతూ నటించారు. హీరోయిన్స్‌గా రాధిక కుమారస్వామి, సోనీ ఇద్దరూ బాగా నటించారు. కళాతపస్వి కె.విశ్వనాథ్‌కి ఇది చివరి సినిమా. కె.విశ్వనాథ్ ఇష్టంగా చేసిన సినిమా ఇది. అంతే కాకుండా ఒక పాటలో స్టెప్స్ కూడా వేశారు. అమీర్‌ఖాన్‌తమ్ముడైన ఫైజల్ ఖాన్ కూడా ఈ సినిమాలో నటించడం జరిగింది. అందరూ సపోర్ట్ చేయడం వల్ల ఈ సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమా అందరూ ఆదరించి పెద్ద సక్సెస్ చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. నటీనటులు: యాక్షన్‌కింగ్ అర్జున్, జెడిచక్రవర్తి, రాధికకుమారస్వామి, కె విశ్వనాథ్, సమీర్, సోని చరిష్ట. బ్యానర్: ఎఫ్ఎస్ ఎంటర్‌టైన్మెంట్స్, దర్శకుడు: ఎస్ఎస్ సమీర్, నిర్మాత: ఎమ్‌డి. ఫర్హీన్ ఫాతిమా, డిఓపి: అమీర్‌లాల్: సంగీతం: సుభాష్ ఆనంద్, ఎడిటింగ్: ప్రభు.




# డిసెంబర్ 22న శిల్పకళావేదిక 'చిత్రామృతం'

**ఎన్ ఛాంట్ మీడియా,** ఎమ్3 ఎంటర్టైన్‌మెంట్ నిర్వహణలో 2024 డిసెంబర్ 22న శిల్పకళా వేదికలో ప్రముఖ గాయని కెఎస్ చిత్ర.. 'చిత్రామృతం' మ్యూజిక్ కన్సర్ట్ నిర్వహించనున్నారు. ప్రముఖ గాయని కేఎస్ చిత్ర 45 ఏళ్ల ప్రస్థానానికి స్మరణార్థంగా నిర్వహించనున్న ఈ చిత్రామృతం ప్రెస్ మీట్ హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లోని ఒక హోటల్‌లో జరిగింది. ఈ వేడుకలో కేఎస్‌చిత్ర ప్రముఖ దర్శకుడు ఆర్పీ పట్నాయక్ పాల్గొని కన్సర్ట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇందులో ఇండియన్ ఐడల్ తెలుగు నుండి రజిని, దృతి రజిని పూర్ణిమ, కీర్త, శ్రీ కీర్తి, వల్లభ, కుశాల్, సాయి మాధవ్‌లు చిత్ర ప్రసిద్ధ పాటలను ఆలపిస్తూ హృదయపూర్వకమైన ప్రదర్శన ఇచ్చారు. ఈ ప్రదర్శన తో చిత్ర ఎంతో భావోద్వేగానికి గురై, వారిని ఆశీర్వదించి, ఈ స్మరణీయ ప్రదర్శన కోసం వారికి ధన్యవాదాలు తెలిపారు.
ఆర్పీ పట్నాయక్, చిత్రతో కలిసి పనిచేసిన అనుభవాన్ని పంచుకొని, ఆమె వినయం, వృత్తిపరమైన నిబద్ధత గురించి పేర్కొన్నారు. ఇది ఆమెతో పనిచేసిన ప్రతి ఒక్కరిపై చెరగని ముద్ర వేశామన్నారు. ఎన్‌ఛాంట్ మీడియా, ఎమ్3 ఎంటర్టైన్‌మెంట్ చిత్రామృతం కచేరీ 2024 డిసెంబర్ 22 శిల్పకళావేదికలో జరగనుంది. టికెట్లు ఇప్పటికే బుక్‌షోలో అందుబాటులో ఉన్నాయి. ఈ కచేరీ చిత్ర అమరగానాలు, సహగాయనుల నివాళులతో నిండిన రాత్రిని ఆహ్వానిస్తోంది. ఈ వేడుకను నిర్వహించిన ఎన్ ఛాంట్ మీడియా, ఎమ్3 ఎంటర్టైన్‌మెంట్ వారు చిత్రకి ఈ అద్భుతమైన ఉత్సవం ద్వారా ఆమెను గౌరవించే ఈ సంగీత విహారంపై మరిన్ని నవీకరణల కోసం మీరంతా వేచి ఉండండి!




# 'బఘీర' ఫస్ట్ సింగిల్ రిలీజ్

**ఉగ్రమ్ ఫేమ్** రోరింగ్ స్టార్ శ్రీమురళి ఎక్సయిటింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బఘీర'తో అలరించబోతున్నారు. ఇది శ్రీమురళికి ఫస్ట్ తెలుగు రిలీజ్. ప్రశాంత్ నీల్ ఈ చిత్రానికి కథ అందించారు. డాక్టర్‌సూరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలింస్‌బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ నిర్మించిన ఈ చిత్రానికి బి అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ రుధిర హరను విడుదల చేయడంద్వారా మేకర్స్ మ్యూజిక్ జర్నీ ప్రారంభించారు. న్యాయానికి సంబంధించిన ఈసాంగ్ అనేక రకాల భావోద్వేగాలలో పవర్ ఫుల్ కంపోజిషన్‌తో ఆకట్టుకుంది. రాంబాబు గోసాల ఇంపాక్ట్ ఫుల్ లిరిక్స్ బ్యాక్ డ్రాప్‌ని పవర్ ఫుల్‌గా ప్రజెంట్‌చేశాయి. అనిరుద్ధ శాస్త్రి భావోద్వేగాలతో పవర్‌ఫుల్ కంపోజిషన్‌తో ఆకట్టుకుంది. రాంబాబు గోసాల ఇంపాక్ట్ ఫుల్ లిరిక్స్ బ్యాక్ డ్రాప్‌ని పవర్ ఫుల్‌గా ప్రజెంట్ చేశాయి. అని రుద్ధ శాస్త్రి డైనమిక్ వోకల్స్‌తో మరింత ఎనర్జీ తీసుకొచ్చారు. సినిమాలో ఇంటెన్స్ యాక్షన్, థ్రిల్లింగ్ సన్నివేశాలతో పాటు, ఎమోషనల్ డెప్త్ కూడా ఉంటుందని ఈ సాంగ్ తెలియ చేస్తుంది. బఘీరలో రుక్మిణి వసంత్, ప్రకాష్ రాజ్, రంగాయణ రఘు, అచ్యుత్ కుమార్, గరుడ రామ్ వంటి ప్రతిభావంతులైన నటీనటులు ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. టాప్‌టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. ఎజె శెట్టి డివోపి కాగా, ప్రణవ్ శ్రీ ప్రసాద్ ఎడిటర్, రవి సంతేహక్లు ఆర్ట్ డైరెక్టర్. పలు బ్లాక్‌బస్టర్‌లను విజయవంతంగా డిస్ట్రిబ్యూషన్ చేసిన టాలీవుడ్ టాప్ డిస్ట్రిబ్యూషనల్ హౌస్ ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి ఈచిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తోంది. దీపావళి కానుకగా అక్టోబర్ 31నప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో బఘీర చిత్రం విడుదల కానుంది. తారాగణం: శ్రీమురళి, రుక్మిణి వసంత్, ప్రకాష్ రాజ్, రంగా యణ రఘు, అచ్యుత్ కుమార్, గరుడ రామ్, తదితరులు. సాంకేతిక సిబ్బంది: నిర్మాత: విజయ్ కిరగందూర్, బ్యానర్: హోంబలే ఫిల్మ్స్, కథ: ప్రశాంత్ నీల్, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, దర్శకత్వం: డాక్టర్ సూరి.



# 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' నుంచి 'హే తారా' సాంగ్

**కార్తికేయ2** చిత్రంతో నేషనల్ రేంజ్ పాపులారిటీని సంపాదించుకున్న హీరో నిఖిల్ ప్రస్తుతం అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అంటూ ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. స్వామి రారా, కేశవ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత సుధీర్ వర్మ, నిఖిల్ కాంబోలో రాబోతున్న సినిమా కావడంతో భారీ ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ఈ చిత్రంలో కన్నడ క్రేజీ హీరోయిన్ అయిన రుక్మిణి వసంత్ హీరోయిన్ నటించారు. మరో బ్యూటీ డాల్ దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలో నటించగా, హర్ష చెముడు ముఖ్యపాత్రను పోషించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సునీ చిత్ర ఎల్ఎల్‌పి బ్యానర్‌పై ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. యోగేష్ సుధాకర్, సునీల్ షా, రాజా సుబ్రమణ్యం ఈ సినిమాకు కో ప్రొడ్యూసర్స్. బాపినీడు.బి ఈ చిత్రానికి సమర్పణ, తాజాగా ఈ చిత్రం నుంచి ఓ మెలోడియస్ గీతాన్ని యూనిట్ విడుదల చేసింది. కార్తీక్ స్వరపరచిన ఈ బాణీకి కృష్ణ చైతన్య సాహిత్యాన్ని అందించారు. కార్తీక్, నిత్యశ్రీల గాత్రంలో ఈ పాట ఎంతో వినసొంపుగా శ్రోతలకు హాయినిచ్చేలా ఉంది. హీరోహీరోయిన్ మధ్య ప్రేమ, కెమిస్ట్రీని తెలిపేలా ఈ పాట సాగింది. మనోహరమై సాహిత్యం హృద్యమైన ట్యూన్‌ని కలిగి ఉన్న ఈ మెలోడీతో ప్రతి ఒక్కరూ కచ్చితంగా ప్రేమలో పడతారనిపిస్తోంది. సింగర్ కార్తీక్ ఈ చిత్రానికి సంగీతాన్ని, సన్నీ ఎం.ఆర్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను అందిస్తున్నారు.



# 'మట్కా' పవర్ ప్యాక్డ్ న్యూ పోస్టర్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా' రిలీజ్‌కు రెడీగా ఉంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలు కూడా జోరందుకున్నాయి. ఫస్ట్ సింగిల్ లే లే రాజా చార్ట్ బస్టర్ రెస్పాన్స్‌తో మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ అయ్యాయి. నవంబర్ 14న సినిమా గ్రాండ్‌గా విడుదలకానుంది. తాజాగా మేకర్స్ మట్కా 30 డేస్ కౌంట్ డౌన్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. వరుణ్ తేజ్ సోఫాలో కూర్చుని ఒక చేతిలో గన్, మరో చేతిలో సిగరెట్‌తో కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. వైలెన్స్ విత్ విజన్ అనే క్యాప్షన్‌తో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్‌లో వరుణ్ తేజ్ వింటేజ్ అవతార్ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. మట్కా వరుణ్ తేజ్ మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం జివి ప్రకాష్‌కుమార్ అందించగా, ఎ కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫి అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. తారాగణం: వరుణ్ తేజ్, నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి.రవి శంకర్, తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి,బ్యానర్లు: వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డివోపి: ఎ కిషోర్ కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్., సిఇఒ: ఇవివి సతీష్, ఎగ్జిక్యూటివ్: ప్రొడ్యూసర్: ఆర్కే జానా, ప్రశాంత్ మండవ, సాగర్, కాస్ట్యూమ్స్: కిలారి లక్ష్మి, పిఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: హ్యాష్‌ట్యాగ్ మీడియా.





# ఐఎంఎఫ్ చీఫ్ ఎకనమిస్ట్‌గా..



శ్రామిక శక్తిలో మహిళలు ఎక్కువమంది లేకుండా దేశం అభివృద్ధి చెందదు. స్త్రీలు ఉద్యోగాల్లోకి రావాలంటే.. పని ప్రదేశంలో భద్రతపై దృష్టిపెట్టాలి అంటారు అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథ్. ఇప్పటివరకూ ఈ స్థాయికి చేరినవారిలో గీత ఒక్కరే మహిళ. గాజుతెరల్ని బద్దలుకొట్టి ఐఎంఎఫ్ ప్రధాన ఆర్థికవేత్తగా ఎంపికై ప్రపంచ స్థాయి ఆర్థిక దిగ్గజాల సరసన నిలబడిన పిన్నవయస్కురాలు కూడా. గీతకి ఫ్యాషన్‌పై ఆసక్తి ఎక్కువ. సంగీత శిక్షణా తీసుకున్నారు. ఢిల్లీ వర్సిటీలో చదువుతున్నప్పుడు సహాధ్యాయి ఇక్బాల్ సింగ్‌ని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. మాజీ ఐఏఎస్‌గా పనిచేసిన ఈయనా ఆర్థికవేత్తే. రాహిల్ అనే అబ్బాయి ఉన్నాడు. అర్థం చేసుకోగలిగితే చాలు. ఆర్థశాస్త్రం ఎంతో ఆనందాన్ని, ఆత్మసంతృప్తిని కలిగిస్తుందంటారు గీత. ఆ ఇష్టమే వాణిజ్యం, పెట్టుబడి, ద్రవ్య విధానం, అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభాలు వంటి అంశాలపై పట్టు తెచ్చుకునే స్ఫూర్తినిచ్చిందట. 2019లో గీత చీఫ్ ఎకానమిస్ట్‌గా పదవిని చేపట్టినప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనిశ్చితిలో ఉంది. ఆపై కరోనా మహమ్మారితో మరింత అతలాకుతలమైంది. ఈ పరిస్థితుల్లో ఆమె తన అసాధారణ నాయకత్వ పటిమతో ప్రపంచాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించారు. డిజిటలైజేషన్, రిసెర్చ్ విభాగాల్ని బలోపేతం చేశారు. కొత్తతరం మహిళా ఆర్థికవేత్తలను వారి, నాయకత్వాలను ప్రోత్సహించారు. ముఖ్యంగా అప్పులు, ఆదాయాల అసమానతలపై గీత సమయానుకూలంగా చేసిన హెచ్చరికలు, సూచనలు ఆర్థిక వ్యవస్థనుగాడిలో పెట్టాయి. ఇవే ఈమెకు అత్యున్నత పదవిని అప్పజెప్పాయి.

**లెక్కల్లో వందకు 45 మార్కులే...** భారతీయ అమెరికన్ ఆర్థికవేత్తగా పేరుపొందిన గీతా గోపీనాథ్ కోల్‌కతాలోని మలయాళీ కుటుంబంలో జన్మించారు. తండ్రి టివి గోపీనాథ్, తల్లి విసి విజయలక్ష్మి. వారి ఇద్దరమ్మాయిల్లో గీతే చిన్న. ప్రాథమిక విద్య మైసూర్‌లోని నిర్మలా కాన్వెంట్‌లో చదివారు. ఏడో తరగతి వరకూ ఆమె సాధారణ విద్యార్థే. లెక్కల్లో అయితే 100కి 45మార్కులకి మించేవి కాదట. అయినా అమ్మానాన్నలు తనని ఏనాడూ దండించలేదని చెబుతారామె. కూతురు మార్కుల్లో వెనకబడటానికి సరిగా అర్థం చేసుకోలేకపోవడమే అని గ్రహించిన గోపీనాథ్.. ఇంట్లోని వస్తువులతోనే సులవైన పద్ధతుల్లో పాఠాలు నేర్పించడం మొదలుపెట్టారు. అలా ఆసక్తి పెంచుకున్న గీత. తరవాత ఇక వెనుదిరిగి చూడనేలేదు. ఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కాలేజ్‌లో బిఎ చేశారు. ఆపై ఢిల్లీ యూనివర్సిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో పిజి చేశారు. నిజానికి అప్పటివరకూ ఐఏఎస్ కావాలన్నది ఆమె కల. కానీ, అమెరికలోని వాషింగ్టన్ యూనివర్సిటీలో ఎంఎ ఎకనామిక్స్ చదివే అవకాశం రావడంతో అటువైపు వెళ్లారు. ఆపై ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయంలో ఉపకారవేతనంతో పిహెచ్‌డి పూర్తి చేశారు. జటిలమైన ఆర్థిక విషయాలను వేగంగా అర్థం చేసుకోవడంలోనేకాదు, వాటిని సులభంగా బోధించడంలోనూ పట్టు సాధించారు గీత. షికాగో విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, 2010 విశ్వవిద్యాలయంలో పూర్తి స్థాయి ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్ ఆర్థిక సలహాదారుల ప్యానల్ సభ్యురాలిగానూ వ్యవహరించారు. 2018లో హార్వర్డ్‌లో ఉన్నప్పుడే ఐఎంఎఫ్‌లో పనిచేసే అవకాశం తలుపుతట్టింది. తాను ఎకనామిక్స్‌ని ఎంచుకోవడానికి తొంభైల్లోని ఆర్థిక సంక్షోభ వార్తలే కారణమని చెబుతారామె. ఐఎంఎఫ్ చీఫ్ ఎకానమిస్ట్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళ గీత. ఈ ఘనత సాధించిన రెండో భారతీయురాలు. □

# నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది..



'నా జీవితంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి నేనే. నా బలాలను నేను గుర్తించుకున్నప్పుడల్లా ఇంకా సాధించాలన్న తపన నాలో పెరుగుతుంది. అది ప్రతిరోజూ నన్ను నేను ఉత్తమంగా తీర్చి దిద్దుకునేలా చేస్తుంది. అంటూ మిస్ ఇండియా వేదికపై ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించింది. నిఖితా పోర్వాల్. అంతేనా.. 30 మంది పోటీదారులను దాటి, కిరీటాన్నీ కైవసం చేసుకుంది. ఒకరిని అనుసరించొద్దు.. ప్రశ్నించు, నేర్చుకో.. అలా నీకంటూ సొంత దారిని సృష్టించుకో అని చెప్పే కుటుంబ వాతావరణంలో పెరిగిందీమె. ఆ మాటల ప్రభావమే తనను నడిపిస్తోంది అంటుంది 24 ఏళ్ల నిఖిత. స్వస్థలం మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని. బరోడాలోని మహరాజా సయాజీరామ్ యూనివర్సిటీలో ఉన్నత విద్యాభ్యాసం చేస్తోంది.



కథలు, పురాణగాథలు వింటూ పెరిగిన ఈమెకి కథకురాలు అవ్వాలని కోరిక. దానికి నాటకరంగమే సరైనదని భావించి థియేటర్ ఆర్టిస్ట్‌గా మారింది. అరవై నాటకాల్లో నటించడమే కాదు.. 250 పేజీల కృష్ణ లీలను రచించింది కూడా. 18 ఏళ్లకే టివి యాంకర్ అయ్యింది. తన ఫొటోని బిల్‌బోర్డ్స్‌పై చూసుకున్న క్షణం చాలా గర్వంగా తోచిందట. అందుకే సినిమాల్లోనూ రాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నా అంటుంది నిఖిత. ఆ కల నెరవేర్చుకోవడానికే ఓ ఫీచర్ ఫిల్మ్‌లోనూ నటించింది. ఇది అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమైంది కూడా. త్వరలో భారత్‌లోనూ విడుదల కానుంది. నిఖితకి భక్తి ఎక్కువ. జంతువులంటే ప్రేమ. ఎన్‌జీవోలతో కలిసి వాటి సంరక్షణకు పాటుపడుతోంది. ఈ భూమి మన సొంతం కాదు. మనం కేవలం దీని పరిరక్షకులం. దాని రక్షణ మన బాధ్యత మన ఆలోచనలు, తెలివితేటలను మనకోసమే కాదు.. మనపై ఆధారపడే మూగజీవాల సంరక్షణకీ వినియోగించాలనే నిఖిత జంతువధకు వ్యతిరేకంగా పోరాడుతోంది కూడా. తనకు ప్రకృతి అన్నా కళలన్నీ ప్రేమే. ఓ వైపు చదువుతూనే తన కలలపైనా దృష్టిపెడుతోంది. అంతేకాదు, గ్యాడ్జెట్లు, పెరుగుతోన్న సాంకేతికతతో సమయం ఆదా అవుతోందని సంబరపడుతున్నాం. కానీ దాని మాయలోపడి సమయం వృథా చేసుకోవద్దు. జీవితంలో ఏం సాధించాలి అనుకుంటున్నారో దానిపై ఎక్కువ దృష్టిపెట్టండి అని యువతకి సలహానిస్తోంది. 60వ ఫెమీనా మిస్ ఇండియా పోటీలు ముంబయిలో జరిగాయి. దాద్రా అండ్ నగర్ హవేలీకి చెందిన రేఖా పాండే, గుజరాత్ అమ్మాయి ఆయుశీ ధోలకియా 2,3 స్థానాల్లో నిలిచారు. విజేతగా ప్రకటించాక ఇప్పుడు నేను అనుభవిస్తోన్న ఆనందాన్ని వర్ణించలేను. ఇదంతా ఇపనపటికీ నమ్మలేకపోతున్నా. కానీ నా తల్లిదండ్రుల కళ్లలోని ఆనందం చూసి గర్వంగా ఉంది. నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది. ఇంకా నేను సాధించాల్సింది చాలా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేసింది నిఖిత. అన్నట్టూ తనకు ఐశ్వర్యా రాయ్ అంటే చాలా ఇష్టమట. మిస్ ఇండియా గెలుపుతో మిస్ వరల్డ్ వేదికపై పోటీ పడే అవకాశాన్ని దక్కించుకుంది నిఖిత. ఆ కిరీటాన్నీ అందుకోవాలని కోరుకుందామా మరి. □

# అందమైన పట్టు అనార్కలీ



పట్టు లేని పండగలను మనం ఊహించగలమా? చూపులకు రాయల్ లుక్‌నీ.. కట్టుకుంటే శరీరానికి హాయినీ ఇస్తుంది. అందుకే పట్టు అంటే మన ఆడవాళ్లకి అంత ప్రేమ. పండగల సందడంతా మనదే! ఈ ఆటపాటకి మనతోపాటుగా దుస్తుల మెరుపూ నృత్యం చేసున తన్నట్టుగా ఉంటే చూడటానికి కళ్లు మాత్రం ఏం సరిపోతాయి. ఇవన్నీ సాధ్యమవ్వాలంటే మరి పట్టు ఉండాలిగా! అలాగని చీర, పట్టు పరికిణీ ప్రతి పండగకీ అదేనా అనిపిస్తే.. ఈ సారి లాంగ్ ఫ్రాక్‌లు ఎంచుకోండి. చిన్న చిన్న ఫ్రిల్స్‌తో వస్తున్న అనార్కలీ, లాంగ్‌ఫ్రాక్‌లు ఇప్పుడు తెగ సందడి చేస్తున్నాయి. ఓవైపు చేత్తో పట్టుకుని అలా అలా కాలు కదిపితే ఫ్రిల్స్ అలల్లా ఎగిసిపడుతున్నట్టే కనిపిస్తాయి. బనారసీ, టస్సర్, చందేరీ, నారాయణపేట, కాంచీపురం, పైథానీ.. ఒకటా రెండా కోరుకున్న పట్టు చక్కని డ్రెస్‌గా కళ్లముందుకు వచ్చేస్తుంది. చీరనే కుట్టించేసుకోవచ్చు. సమయం లేదా రెడీమేడ్‌వీ దొరికేస్తున్నాయి కోరుకున్న రంగుల్లో.. నచ్చిన కలంకారీ, పిచ్‌వాయీ, నెమళ్లు మొదలైన డిజైన్లలో మీకు నచ్చిందేదో ఎంచుకోవమే తరవాయి. ఆధునిక లుక్‌తో అదిరిపోయే పట్టులో మెరిసిపోదామా మరి?



# నిమిషాల్లో బియ్యం మిఠాయి

మనం తరచూ తినే వాటితో పాటు అప్పుడప్పుడూ ప్రయోగాలు చేస్తే బాగుంటుంది.



మరి బియ్యం మిఠాయి ఎలా చేయాలంటే.. నెయ్యిలో బియ్యం వేయించాలి. జాలీ గరిటెతో పళ్లెంలోకి తీసి, చల్లారాక మిక్సీ జార్‌లో వేయాలి. పావు కేజీ బియ్యానికి పన్నెండు చొప్పున బాదం, జీడిపప్పులను కూడా వేయించాలి. అన్నీకలిపి గ్రైండ్ చేయాలి. కడాయిలో అర్ధపావు పంచదారను వేడిచేసి క్యారమెల్ తయారు చేయాలి. అందులో బియ్యం, డ్రైఫ్రూట్స్ కలిసిన పొడి, పావు చెంచా యాలకుల పొడి, ఒక గ్లాసు పాలు, రెండు చెంచాల నెయ్యి జతచేయాలి. ఉండలు కట్టకుండా కలియ తిప్పుతిండాలి. దగ్గరగా అయ్యాక సెగ తీసేయాలి. ఒక పళ్లెంలో నెయ్యి రాసి. ఈ మిశ్రమాన్ని సమంగా సర్ది, నచ్చిన ఆకృతిలో ముక్కలుగా కోసి, పిస్తా పలుకులు చల్లితే సరి. బియ్య మిఠాయి సిద్ధం పిల్లలు ఒకసారి రుచి చూశారంటే మళ్లీమళ్లీకావాలంటురు ఇదెంతో టేస్టీగా ఉంటుంది. ఆరోగ్యానికీ మంచిది నచ్చితే మీరూ చేసి చూడండి, తేలిగ్గానే అయిపోతుంది. □

ఆరోగ్య భాగ్యం

# కార్డియో వాస్కులార్ ట్యూబెర్క్యులోసిస్



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ట్యూబెర్క్యులోసిస్ దీన్నేకార్డియాక్ టాంపనేడ్, ట్యూబెర్క్యులస్ పెరికార్డటిస్, గుండెకు వచ్చే క్షయవ్యాధిగా వ్యవహరిస్తారు. ఇది అరుదుగా వస్తుంది. గుండెలోని కండరాలకు, చుట్టూ ఉన్న కణజాలానికి క్షయ రావడం వల్ల ఇన్‌ఫ్లమేటరీ ఛేంజ్స్ మరియు ద్రవం చేరడం వల్ల దీన్ని 3 రకాలుగా విభజించవచ్చు. 1. అక్యూట్ పెరికార్డైటిస్, 2. పెరికార్డియల్ ఎఫ్యూజన్ 3.కన్‌స్ట్రక్టివ్ పెరికార్డైటిస్ కార్డియో వాస్కులార్ ట్యూబిర్క్యులోసిస్ ప్రపంచ వ్యాప్తంగా 3-8% మందిలో వస్తుంది. **వ్యాప్తి:.** ఇది పల్మోరీ లేదా బోన్ టి.బి. మిడియస్టీయినల్ టి.బి. ఉన్నప్పుడు వస్తుంది. ఇది రక్తం ద్వారా, లింఫాటిక్స్ (లింఫ్ ద్రవం) ద్వారా , లింఫ్ గ్రంథుల నుండి డైరక్ట్‌గా వస్తుంది. ఇది శరీరంలో క్షయలేదా టి.బి. వున్నప్పుడు గుండె జబ్బులున్నవారిలో, ఊపిరితిత్తుల వ్యాధులున్న వారిలో, పోషకాహార లోపం ఉన్న వారిలో, అతి పేదరికం, హెచ్.ఐ.వి. ఇన్ఫెక్షన్ ఉన్నవారిలో, సరైన వైద్య వసతులు లేనప్పుడు, అపరిశుభ్రత, చిత్తడి, మురికి వాడల్లో, సరైన వసతులు లేని చోట, తీవ్ర అనారోగ్య పరిస్థితులున్నప్పుడు, సరైన వ్యాధి నిర్ధారణ జరగనప్పుడు, క్షయ వ్యాధి ముదిరినప్పుడు, క్షయవల్ల కాంప్లికేషన్స్ ఏర్పడి నపుడు వస్తుంది. పిల్లల్లో, ముసలివారిలో, అనాథలు, నిరాశ్రయులు, వలసలు వెళ్ళేరు, క్షయ వ్యాధి ప్రబలిఉన్న ప్రాంతాల్లో (ఎండమిక్ ఏరియా) నివశించేవారిలో ఇది ఎక్కువగా కన్పిస్తుంది. 1% మంది మధ్య వయస్కుల్లో కన్పిస్తుంది. గుండె కండరాల పొరల్ని, చుట్టు ఉన్న కణజాలాన్ని ప్రభావితం చేయడం వల్ల గుండెకు క్షయవ్యాధి వచ్చే అవకాశాలు, సరైన జీవన వసతులు, సాంఘిక, ఆర్థిక వ్యత్యాసాల వల్ల వచ్చే ఆస్కారం ఉంది. గుండెకు టి.బి. బాసిల్లై (మైకోబాక్టీరియమ్ ట్యూబర్క్యులోసిస్) చేరే విధానాన్ని బట్టి దీన్ని మూడు విధాలుగా గుర్తిస్తారు.

**రకాలు :** 1 ఆక్యూట్ పెరికార్డైటిస్: గుండెలోని సీరో ఫైబ్రికస్ లేవుర్ (పొర) ఇన్‌వాల్వ్ కావడం వల్ల ఇది వస్తుంది.నగ్రాన్యులోమాటస్ ఇన్‌ఫ్లమేటరీ ఛేంజ్స్ పెరికారినడయమ్‌లోని పై పొర అయిన పెరైటల్ లేయర్‌లో ఏర్పడడం వల్ల దీన్ని అక్యూట్ పెరికార్డైటిస్ అని అంటారు.

**వ్యాధి లక్షణాలు :** వ్యాధి లక్షణాలు నిదానంగా ఏర్పడతాయి. వీక్‌నెస్, నిస్సత్తువ, వళ్ళు నొప్పులు, బరువు తగ్గడం ఆకలి లేకపోవడం, జ్వరం, దగ్గు, దగ్గినప్పుడు రక్తం ఏడ డం, ఛాతీనొప్పి గాలి బలంగా తీసుకున్న ఎక్కువవుతుంది. ఛాతీనొప్పి దగ్గిన, ముందుకు వంగిన, ఎంగిలి మ్రింగిన తగ్గుతుంది. ఛాతీ నొప్పి ఛాతీ ముందు భాగంలో ఉండి ఎడమ భుజం, మెడ చెయ్యి వరకు ఉంటుంది. గుండె వేగంగా కొట్టుకోవడం, ఊపిరి బలంగా తీసుకోవడం ఉంటుంది. పెరికారినడయల్ రబ్ ఉంటుంది.

**రెండవ రకం పెరికార్డియల్ ఎఫ్యూజన్:** ఇది వ్యాధి తీవ్రతను బట్టి అక్యూట్, సబ్ అక్యూట్, మరియు క్రానిక్ అని మూడు విధాలుగా ఉండి చివరిగా ఫైబ్రోసిస్ మార్పులు పెరికారినడయంలో, చూట్టూ ఏర్పడతాయి. ఇది నిదానంగా ఏర్పడుతుంది. క్రమేణా 200-300 మి.లీ. ద్రవం గుండె పొరల మధ్య చేరుతుంది. దీని వల్ల కార్డియాక్ కంప్రెషన్ ఏర్పడి, తద్వారా కంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ ఏర్పడుతుంది. ఫ్లూయిడ్ (ద్రవం) సీరో సాంగ్వినస్‌గా లేదా హెమరేజిక్‌గా (రక్తంతో) ఉంటుంది.

**వ్యాధి లక్షణాలు:** దీని వల్ల వ్యాధి లక్షణాలు వ్యాధి తీవ్రతను బట్టి మారుతూ ఉంటాయి. ఆయాసం, పడుకున్న ఛాతీలో బరువుగా ఉండం, ఛాతీనొప్పి, వళ్ళునొప్పులు, జ్వరం ఆగి ఆగి రావడం, వికారం, వాంతులు, త్రేన్పులు, రోగి సన్నబడి శుష్కించిపోవడం, ఎక్కిళ్ళు, పైభాగం కడుపు దగ్గర బరువుగా ఉండడం, గుండె జబ్బులు, దగ్గు, ఆహారం మ్రింగలేకపోవడం, బ్రాంభియల్ బ్రీతింగ్ ఉంటుంది. మెడ నరాలు ఉబ్బి ఉంటాయి. ఫ్లూరాలో కూడా సీరస్ ద్రవం చేరి ఫ్లూరల్ ఎఫ్యూజన్ ఉంటుంది. అసైటిస్, లివర్ వాపు, పల్స్‌లో,పల్స్ ప్రెషర్‌లో తేడా, బ్రాంభియల్ బ్రీతింగ్, ఛాతీలో గురగురలు, పెరికారినడయల్ రబ్, లంగ్ కొలాప్స్, యోకారినడయల్ ఇన్‌ఫ్రాక్షన్ ఉంటుంది. కార్డియో మెగాలీ ఉంటుంది. గుండె దడ, గుండె కొట్టుకో వడంలో లోపాలుంటా యి. వ్యాధి లక్షణాలు మెల్లగా

ఆధ్యాత్మికం

# నామస్మరణ

ఎవరైనా, ఎంత గొప్పవారైనా ప్రారబ్ధ కర్మను అనుభవించి తీరాల్సిందే అని చాలమంది చెబుతుంటారు. అయితే భగవన్నామస్మరణ చేస్తే సూర్య కిరణాలకు మంచు కరిగినట్లుగా ప్రారబ్ధం కరిగి పోతుందని, బిల్వమంగళుని కథలోని పరమార్థం ఇదే అని అంటారు భగవాన్ సత్యసాయి. బిల్వమంళుడు 500 సంవత్సరాల క్రితం కేరళలో జీవించినవాడు. శ్రీకృష్ణుని భక్తుడు. ఎంత గొప్ప భక్తుడంటే ఆయన పిలిచిన వెంటనే శ్రీకృష్ణుడు ఆయన ముందు ప్రత్యక్షమయ్యేవాడు. ఒకసారి చాలా కాలంగా కడుపునొప్పితో బాధపడే ఒక వ్యక్తి బిల్వమంగళునితో నా ఈ కడుపునొప్పిఎలా తగ్గుతుందో, ఎప్పుడు తగ్గుతుందో, ఎప్పుడు తగ్గుతుందో నీవు కృష్ణున్నీ అడిగి తెలుసుకొని చెప్పు అన్నాడు. అతని ప్రారబ్ధం అతడు అనుభవించవలసినదే, కానీ దొర్లటం ఆగితే మాత్రం తగ్గిపోతుంది, అన్నాడు శ్రీకృష్ణుడు. దొర్లటం అంటే బాధ కల్గినపుడు అటు, ఇటు దొర్లటం అనుకున్నాడు ఆ దురదృష్టవంతుడు. ఒక జన్మనుంచి మరొక జన్మకు దొర్లటం అని అనుకున్నాడు బిల్వమంగళుడు.ఆ బాధపడేవ్యక్తి దొర్లకుండా ఉండటం దుర్లభమనుకొని ఇంకా గొప్ప జ్ఞానిని కలిసి నివారణా మార్గాన్ని కనుగొనటానికి కేరళనుండి కాశీకి వెళ్లదలిచాడు. దారిలో ఒకచోట కూరూరమ్మను కలిశాడు. ఆమె ఒక అన్నదాన సత్ర నిర్వాహకురాలు. ఆమెతో తన కష్టాన్ని తెలిపాడు తాను గంగానదిలో దూకి చావాలనుకొన్నట్టు చెప్పాడు. ఆమె అతనిని తెలివితక్కువతానికి నిందించి 'గోపీజన వల్లభాయి నమః' అను మంత్రాన్ని నిరంతరం స్మరించు, అన్ని బాధలు తొలగుతాయి అని చెప్పింది. అతడు అలాగే చేశాడు. ఆశ్చర్యంగా అతని బాధ అదృశ్యమైంది అతడు కాశీయాత్ర పూర్తి చేసికొని ఇంటికి తిరిగి వచ్చాడు. అది ఎలా సాధ్యం, కృష్ణుని మాటల అర్థం ఏమిటి? అనుకొన్నాడు బిల్వ మంగళుడు.కృష్ణుడి కనపడి ప్రాపంచిక విషయాల్లో మనసు దొర్లకుండా ఉండే తగ్గుతుందని తాను చెప్పినట్లు వివరించాడు. భగవన్నామ స్మరుణచేస్తూ అన్యచింతన లేక పోవటం వల్ల అతనికి నొప్పి తగ్గింది, ప్రారబ్ధకర్మ నశించింది.

- రాచమడుగు శ్రీనివాసులు.

# గోరు లాంటి కత్తి



ఈ కాలంలో కొత్తిమీర, పుదీనా, గోంగూర వంటివి గిల్లడానికి, మిరప కాయలు తొడిమెలు తీయ డానికి, ఉల్లి, వెల్లుల్లి, అల్లం లాంటివి పొట్టు తీయ డానికి బొటన వేలి గోరు వాడు తుంటాం. కానీ ఇలాంటి పనులు ఎక్కువ సేపు చేస్తే గోరు నొప్పెడు తుంది. అలాంటి బాధేం లేకుండా.. ఆ పనులు తేలిగ్గా చేసేందుకు సిలికాన్ థంబ్ ఫింగర్ నైఫ్ వచ్చేసింది. ఈ చిన్న తొడుగు వంటి సాధనాన్ని బొటనవేలుకు తగిలిస్తే చాలు చిట్టికత్తిలా సులువుగా పని చేసేస్తుంది. బంగాళదుంపల్ని కూడా పీల్ చేయకుండా దీంతోనే పొట్టు తీసేయొచ్చు. వీటిల్లో చూపుడు వేలుకు మరో తొడుగు ఉండే లాంటివీ దొరుకు తున్నాయి. □

# రంగులు మార్చే రుద్రాక్ష పూలు



ప్రకృతి అంతా పూలతో సింగారించుకుని మురిసిపోతుంది. అందుకే, బతుకమ్మ వేడుకలో పూలదే సందడి. వాటిల్లో రుద్రాక్ష పూలది ప్రత్యేక స్థానం. సాయంత్రం వేళ విచ్చుకునే ఈ పూలను తాజాగా కోసి.. బతుకమ్మపై పేరుస్తారు. వీటినే చంద్రకాంత, సాయంత్రం పూలని కూడా పిలుస్తారు. ఇవి ముదురు గులాబీ, పసుపు, ఎరుపు, కాషాయం వంటి ఎన్నో వర్ణాల్లోనూ విచ్చుకుంటాయి. అంతేకాదు, ఒకే మొక్కకి రెండు మూడు రంగుల్లోనూ పేలు వస్తాయి. అంతేకాదు, అప్పటివరకూ ఓ కలర్‌లో పూసిన మొక్కే కొన్నాళ్ల తరవాత మరో రంగులో పుష్పించడమూ వీటివల్లో చూడొచ్చు. ఈ రుద్రాక్ష పూలను మన సంస్కృతికి నెలవైన పలు పండగలు, పూజల్లో వాడతాం. అయితే, ఈ మొక్క పుట్టింది మాత్రం పెరూ దేశంలోనట. ఆహార రంగుల తయారీలో ఈ పూలను వినియోగిస్తారు. వీటికి ఔషధ గుణాలు ఎక్కువ. ముఖ్యంగా ఆయుర్వేద వైద్యంలో మూత్ర సమస్యలు, వాపులు తగ్గేందుకూ, గాయాలకు చికిత్సగానూ వాడతారు. వీటి వేర్లకు విరేచనాలను తగ్గించే శక్తి ఉందట. ముఖ్యంగా ఇందులోనికొన్ని రకాల వితనతనాలను కాస్మెటిక్ డైలుగానూ వినియోగిస్తారట. □

ఆట

# తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ భారీ స్కోరు



న్యూఢిల్లీ: న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో మూడో రోజు టీమిండియా వెనుకబడి ఉంది. శుక్రవారం ఆట ముగిసేసరికి టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 231 పరుగుల స్కోరుతో ఉంది.

## 125 పరుగుల వెనుకంజలో టీమిండియా

అయితే ప్రస్తుతం న్యూజిలాండ్ కంటే 125 పరుగుల వెనుకంజలో కొనసాగుతోంది. క్రీజులో సర్ఫరాజ్ ఖాన్ 70 పరుగులతో ఉన్నాడు. న్యూజిలాండ్ బౌలర్లలో అజాజ్ పటేల్ 2 వికెట్లు, గ్లెన్ ఫిలిప్స్ 1 వికెట్ దక్కించుకున్నాడు. రోహిత్ శర్మ 52 పరుగులు, విరాట్ కోహ్లీ 70 పరులు చేసి హాఫ్ సెంచరీలతో రాణించారు. అంతకు ముందు భారత్‌తో జరుగుతున్న తొలిటెస్టు తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ భారీ స్కోరు 402 పరుగులు చేసి ఆలౌట్ అయింది. దీంతో కివీస్ జట్టు 356 పరుగులు ఆధిక్యం సాధించింది. మ్యాచ్ మూడో రోజైన శుక్రవారం న్యూజిలాండ్ 3 వికెట్ల నష్టానికి 180 పరుగులు స్కోరుతో ఆట ప్రారంభించింది. 22 పరుగులతో ఇన్నింగ్స్ ప్రారంభించిన రచిన్ రవీంద్ర సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 157 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 134 పరుగులు చేశాడు. రచిన్ ఒక వైపు నుండి బ్యాటింగ్ చేస్తూనే ఉండగా, మరోక వైపు నుండి వికెట్లు పడుతూనే ఉన్నాయి.

తొలి సెషన్‌లో డారిల్ మిచెల్ 18 పరుగులు, టామ్ బ్లండెల్ 5 పరుగులు, గ్లెన్ ఫిలిప్స్ 14 పరుగులు, మాట్ హెన్రీ 8 పరుగులతో ఔటయ్యారు. తొలి ఓవర్లలో 4 వికెట్లు పతనమైన తర్వాత టిమ్ సౌథీ రచిన్‌రవీంద్రకు అండగానిలిచి జట్టు స్కోరును 370 పరుగులకు చేర్చాడు. వీరిద్దరి మధ్య 8వ వికెట్‌కు 137 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. భారత్ గడ్డపై 8 వికెట్లకు ఇదేఅత్యధిక భాగస్వామ్యం కావడంతో వీరిద్దరూ 50 ఏళ్ల రికార్డును బద్దలు గొట్టారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే ఆలౌట్ అయింది.





## వరల్డ్ కప్ షూటింగ్‌లో భారత్‌కు మరో రెండు పతకాలు

### వివాన్‌కు రజతం, అనంత్‌కు కాంస్యం

న్యూఢిల్లీ: అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ కప్ ఫైనల్స్‌లో భారత్ ఖాతాలో మరో రెండు పతకాలు చేరాయి. టోర్నమెంట్ వకరల్డ్ కప్ ఫైనల్స్ చివరి రోజున భారత్‌కు ఒక రజతం, ఒక కాంస్య పతకాలు లభించాయి. దీంతో వరల్డ్ కప్ టోర్నమెంట్ ముగిసే సరికి భారత్‌కు మొత్తం 4 పతకాలు దక్కాయి. పురుషుల ట్రాప్ ఈవెంట్‌లో జైపూర్‌కు చెందిన వివాన్ కపూర్ రజత పతకాన్ని సొంతం చేసుకోగా, పురుషుల స్కిట్ ఈవెంట్‌లో అనంత్ జిత్ సింగ్ నరూకా కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఆరుగురు షూటర్లు పోటీపడ్డ ట్రాప్ ఫైనల్లో 22 ఏళ్ల వివాన్ 44 పాయింట్లు స్కోరు చేసి రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. వివాన్ కెరీర్‌లో ఇది తొలి అంతర్జాతీయ వ్యక్తిగత పతకం. గతంలో అతడు మూడుసార్లు వరల్డ్ కప్ టీమ్ ఈవెంట్స్‌లో రజత పతకాలు సాధించాడు. ఇక స్కిట్ ఈవెంట్ ఫైనల్లో పారిస్ ఒలింపియన్ అనంత్ జిత్ 43 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానాన్ని పొందాడు. అనంత్ కెరీర్‌లో ఇదే తొలి వరల్డ్ కప్ మెడల్ కావడం విశేషం. కాగా మహిళల స్కిట్ ఈవెంట్ ఫైనల్లో భారత్ షూటర్ గనీమత్ సెఖోన్ ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ టోర్నీలో మొత్తంగా భారత్ 2 రజతాలు, 2 కాంస్యాలతో 4 పతకాలు నెగ్గి తొమ్మితో ర్యాంకులో నిలిచింది.

## టీ20 సిరీస్ శ్రీలంక కైవసం

### వెస్టిండీస్‌పై 2-1తో గెలుపు

న్యూఢిల్లీ: సొంత గడ్డపై తాజాగా శ్రీలంక జట్టు మెరుపులు మెరిపించింది. వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో లంక జట్టు ఘన విజయం సాధించింది. 9 వికెట్లు తేడాతో విండీస్ సేనను చిత్తు చేసింది. ఈ నేపథ్యంలో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 2-1 ఆధిక్యంతో శ్రీలంక చేజిక్కించుకుంది. కాగా దంబుల్ల వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో టాస్ గెలిచిన విండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు మాత్రమే స్కోరు చేయగలిగింది.

కెప్టెన్ రావ్‌మన్ పావెల్ 37 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, గుడకేశ్ మోతీ 32 పరుగులతో మంచి స్కోరును అందించి జట్టును ముందుకు నడిపించాడు. మిగిలిన వారందరూ ఇన్నింగ్స నిర్మించడంలో దారుణంగా విఫలమయ్యారు. ఇక లంక బౌలర్లలో మహీశ్ తీక్షణ 2 వికెట్లు, వనిందు హసరంగ 2 వికెట్లు తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక వెస్టిండీస్ నిర్ధేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని లంక జట్టు 18 ఓవర్లలో ఒక్క వికెట్‌ను మాత్రమే కోల్పోయి సాధించింది.

స్టార్ వికెట్ కీపర్ కుశాల్ మెండిస్ 68 పరుగులు చేసి అర్ధశతకంతో రాణించగా, కుశాల్ పెరీరా 55 పరుగులతో జట్టుకు స్కోరును అందించాడు. ఈ ఇద్దరితో పాటు, పాతుమ్ నిసాంక 39 పరుగులతో అద్భుతంగా ఆడి అదరగొట్టాడు. కాగా ఇరు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభం కానుంది.

## టెస్టు మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలుపు

### 152 పరుగుల తేడాతో ఇంగ్లండ్ చిత్తు



న్యూఢిల్లీ: ఎట్టకేలకు పాకిస్థాన్ జట్టు విజయం సాధించింది. సొంత గడ్డపై టెస్టు మ్యాచ్‌లో గెలుపు సాధించాలనే కోరికను నిజం చేసింది. ముల్తాన్ వేదికగా జరిగిన రెండో టెస్టులో పాకిస్థాన్ 152 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. చాలా కాలం తర్వాత టెస్టు క్రికెట్‌లో బాబర్ అజామ్‌ను తొలగించిన ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు ఈ విజయం దక్కింది. రెండో టెస్టులో ఇంగ్లండ్ వికెట్లన్నింటినీ పాక్ స్పిన్నర్లు పడగొట్టడం విశేషం. మొత్తం 20 వికెట్లు పడగొట్టిన స్పిన్నర్ పాక్ విజయంలో హీరోగా నిలిచాడు. ఈ అద్భుత విజయంతో పాకిస్థాన్ 1,338 రోజుల సుదీర్ఘ నిరీక్షణ కూడా ముగిసింది. ఈ రెండో టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో పాక్ 297 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ లక్ష్యాన్ని ఛేదించేందుకు వచ్చిన ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్స్ ముల్తాన్ పిచ్‌పై పాక్ స్పిన్నర్లకు లొంగిపోయారు. ఇంగ్లండ్‌కు చెందిన 8 మంది బ్యాట్స్‌మన్‌లను నోమన్ అలీ ఒక్కడే పెవిలియన్‌కు చేర్చాడు. ఫలితంగా జట్టు మొత్తంకలిసి 150 పరుగులు కూడా చేయలేకపోయింది. లక్ష్యాన్ని ఛేదించలేకపోయిన ఇంగ్లండ్ జట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో 144 పరుగులకే ఆలౌట్ అయింది. తొలుత పాకిస్థాన్ బ్యాటింగ్ చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో క్రమాన్ గులామ్ చేసిన సెంచరీ ఆధారంగా 365 పరుగులు చేసింది.

బాబర్ ఆజాం స్థానంలో జట్టులోకి అడుగు పెట్టిన క్రమాన్ 118 పరుగులు చేశాడు. దీంతో ఇంగ్లండ్ తన తొలి ఇన్నింగ్‌సలో 291 పరులు చేసింది. పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్‌లో సల్మాన్ అఘా 63 పరుగులు చేశాడు. పాకిస్తాన్ రెండో ఇన్నింగ్స్ 221 పరుగుల వద్ద ముగిసింది. దీంతో ఇంగ్లండ్ 297 పరుగులలక్ష్యాన్ని అందుకుంది. 298 పరుగుల లక్ష్యాన్ని సాధించడానికి ఇంగ్లండ్‌కు పూర్తి సమయం ఉన్నా వారు చేరుకోలేకపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో సాజిద్ ఖాన్ 7 వికెట్లు, నోమన్ అలీ 3 వికెట్లు తీయగా, రెండో ఇన్నింగ్స్‌లో నోమన్ అలీ 8 వికెట్లు, సాజిద్ 2 వికెట్లు తీశాడు. అంటే 20 మందిలో నోమన్ అలీ 11 వికెట్లు తీయగా, సాజిద్ ఖాన్ 9 వికెట్లు తీశాడు.

## న్యూజిలాండ్‌తో వన్డేకు భారత్ మహిళా టీమ్ ఖరారు



న్యూఢిల్లీ: మహిళల టీ20 ప్రపంచ కప్‌లో నిరాశజనక ప్రదర్శన అనంతరం ఈ నెల 24 నుండి న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరగనున్న వన్డే సిరీస్‌కు హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా కొనసాగనుంది. తాజా వరల్డ్ కప్‌లో భారత్ మహిళా జట్టు గ్రూప్ దశ నుంచే నిష్క్రమించగా, సారధ్య మార్పు అంశం తెరపైకి వచ్చింది. కానీ సెలక్టర్లు మాత్రం ప్రస్తుతానికి నాయకత్వ మార్పు జోలికి వెళ్లకుండా హర్మన్‌పైనే నమ్మకం ఉంచారు. దీంతో అహ్మదాబాద్ వేదికగా ఈ నెల 24, 27, 29న జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం సెలక్షన్ కమిటీ 16 మందితో కూడిన భారత్ మహిళల జట్టును ప్రకటించింది. ఇందులో నలుగురు కొత్త ప్లేయర్లకు చోటు దక్కింది. 12వ తరగతి బోర్డు పరీక్షల నేపథ్యంలో వికెట్ కీపర్ రిచా ఘోష్‌ను ఈ సిరీస్‌కు ఎంపిక చేయ లేదు. ఆల్ రౌండర్ పూజ వస్త్రాకర్‌కు విశ్రాంతి నివ్వగా, ఆశ శోభనను గాయం కారణంగా పరిగణించ లేదు. ఇటీవల ఆస్ట్రేలియాలో పర్యటించిన భారత్ ఎ జట్ట నుండి తేజల్ హస్నాబిస్, సయాలీ సత్ఘారె, ప్రియా మిశ్రాతో పాటు, మహిళల ఐపీఎల్‌లో రాణించిన సైమా ఠాకూర్ తొలిసారి జాతీయ జట్టులోకి వచ్చారు. ఇక భారత్ మహిళల జట్టులో హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, షఫాలీ వర్మ, హేమలత, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, యస్తిక భాటియా, ఉమా ఛెత్రి, నయాలీ, అరుంధతిరెడ్డి, రేణుక సింగ్, తేజల్ హసాబ్నిస్, సైమా ఠాకూర్, ప్రియా మిశ్రా, రాధయాదవ్, శ్రేయాంక పాటిల్ ఉన్నారు.

## ఆకాశ ఎయిర్‌లైన్‌కు రూ.30 లక్షల జరిమానా..

న్యూఢిల్లీ, అక్టోబరు 19: ప్రముఖ విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్‌కు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) రూ.30 లక్షలు జరిమానా విధించింది. ఎస్ఎన్‌వి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తున్న ఆకాశ ఎయిర్ పలు నియంత్రణ ఉల్లంఘనలకు పాల్పడిందని పేర్కొంది. ఈ జరిమానాను 30 రోజుల్లోపు చెల్లించాలని స్పష్టం చేసింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఐసిఎఒ) ఆధ్వర్యంలోని ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ రెగ్యులేషన్ ప్యానల్ (ఎటిఆర్‌పి) ఆమోదం లేకుండా పైలట్లకు శిక్షణ ఇస్తున్నట్లు డిజిసిఎ పేర్కొంది. దాంతో పాటు పైలట్ల శిక్షణ సమయం అధికంగా ఉందని చెప్పింది. క్యాట్ 2/3 ఆపరేషన్ కోసం అర్హత లేని ఎగ్జామినర్‌లను నియమించడం వంటివి ఉల్లంఘనల్లో ఉన్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి అనేక అవకాశాలు ఇచ్చినప్పటికీ ఆకాశ ఎయిర్ సరైన విధంగా స్పందించలేదని డిజిసిఎ పేర్కొంది. మే 20, 2024న డిజిసిఎ స్పాట్ ఇన్‌స్పెక్షన్ చేయడంతో ఈ ఉల్లంఘనలు బయటపడినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆగస్టు 29, 2024న జారీ చేసిన షోకాజ్ నోటీసుకు సంస్థ వివరణ ఇచ్చింది. అయితే దీనిపై డిజిసిఎ సంతృప్తి వ్యక్తం చేయ




లేదు. దాంతో ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్ 1937లోని రూల్ 162 ప్రకారం రూ.30 లక్షలు జరిమానా విధించినట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై ఆకాశ ఎయిర్ స్పందిస్తూ డిజిసిఎ నుంచి జరిమానా విధించాలంటూ అక్టోబరు 17, 2024న నోటీసు అందింది. సంస్థ ప్రపంచ భద్రత ప్రమాణాలకు కట్టుబడి ఉంది. ఈ విషయంలో డిజిసిఎతో కలిసి పని చేస్తాం అని పేర్కొంది. ఒకవేళ కంపెనీ దీనిపై అప్పీల్ చేయడానికి లేదా పెనాల్టీ చెల్లించడానికి 30 రోజుల సమయం ఉంటుంది.

## ఎంప్లాయీస్‌కు విప్రో గుడ్‌న్యూస్..

ముంబై, అక్టోబరు 19: దేశీయ టాప్-5 ఐటి సేవల కంపెనీలో ఒకటిగా కొనసాగుతున్న విప్రో ఈ యేడాది తన ఉద్యోగులకు వరుసగా శుభవార్తలు చెబుతూనే ఉంది. తాజాగారెండవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన విప్రో, కంపెనీలో పనిచేస్తుననన టెక్కీలు సంతోషం లో పండుగ చేసుకుం టున్నారు. తాజాగా విప్రో తన ఉద్యోగులకు వేతన పెంపులను ప్రకటించింది. సెప్టెంబర్ 1, 2024 నుంచి పెంచిన హైక్స్ చెల్లించ బడతాయని చీఫ్ పీపుల్స్ ఆఫీసర్ శ్రీనివాస్ పిళ్లై మీడియాకు వెల్లడించారు. తాజాగా రెండవ త్రైమాసిక ఫలితాలను వెల్లడిస్తున్న క్రమంలోనే కంపెనీ ఉద్యోగుల వేతన పెంపుల గురించి ఈ ప్రకటన చేసింది. హైక్స్ తర్వాత కూడా టెక్ దిగ్గజం తన ఆదాయాల మార్జిన్ పెంచు కోగలిగినట్లు వెల్లడైంది. ప్రస్తుత వ్యాపార వాతావరణంలో టిసిఎస్ ఇప్పటికే శాలరీ పెంపు కొనసాగిస్తుండగా, హెచ్‌సిఎల్ టెక్ కనీసం 7శాతం నుంచి అత్యుత్తమ పనితీరు కనబరిచిన వ్యక్తులకు 12-15 శాతం హైక్ అందిస్తున్నట్లు పేర్కొంది. ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ మాత్రం ఆర్థిక సంవత్సరం రెండవ అర్థ భాగానికి వేతన పెంపును పోస్ట్‌పోన్ చేసినట్లు వెల్లడించింది. విప్రో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అపర్ణ అయ్యర్ 2023లో ఒక ప్రత్యేకమైన బిజినెస్ సైకిల్ శాలరీ ఇంక్రిమెంట్‌లో జాప్యానికి కారణమైందని, అయితే సెప్టెంబర్ రోల్‌అవుట్ ముందుకు సాగడానికి సాధారణ హైక్ సైకిల్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇదే క్రమంలో ఫ్రెషర్ల హైరింగ్ గురించి చెబుతూ కంపెనీ మొదటి త్రైమాసికం నుంచి స్థిరం గా త్రైమాసికానికి 2500-3000 మధ్య ఉద్యోగులను ఆన్ బోర్డ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇదే క్రమంలో విప్రో 2025 ఆర్థిక సంవత్సరానికి క్యాంపస్‌లో, బయట సహా 10వేల నుంచి 12వేల మందిని నియమించుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ సౌరభ్ గోవిల్ వెల్లడించారు. అలాగే ఫ్రెషర్ బ్యాక్‌లాగ్ గురించి అడిగినప్పుడు మూడవ త్రైమాసికం చివరి నాటికి అది క్లియర్




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, అక్టోబరు 19: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం లాభాలతో ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాల మధ్య సూచీలు రాణించాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కొనుగోళ్ల మద్దతుతో లాభాల బాటపట్టాయి. ముఖ్యంగా ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో పాటు ఆటో షేర్లలో కొనుగోళ్లతో సూచీలు లాభాలను దక్కించుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ 80,749.26 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై, చివరికి 218 పాయింట్లు పెరిగి 81,224.75 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 104 పాయింట్లు పెరిగి 24,854 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.80.06గా నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటామోటార్స్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ, అదానీ పోర్ట్స్ వంటి షేర్లులాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.43 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,726 డాలర్ల వద్ద కొనసాగింది.



# వాణిజ్యం

## 'ఆఫీసుకు రావాల్సిందే': అమెజాన్

ముంబై, అక్టోబరు 19: వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలుకుతూ ఉద్యోగులను కార్యాలయాలకు రావాలంటూ పలు సంస్థలు పిలుపునిచ్చాయి. ఇప్పటికే చాలా మంది ఉద్యోగులు ఆఫీసుకే వచ్చి పనిచేస్తున్నారు. కానీ మరికొందరు ఇంటి నుంచి పని చేయడానికే మక్కువ చూపుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలకాలని అమెజాన్ ఎడబ్ల్యూఎస్ సిఇఒ మాట్ గార్మాన్ అన్నారు. వారానికి ఐదు రోజులు కార్యాలయానికే వచ్చి పనిచేయాలనే నిర్ణయాన్ని ఆయన బహిరంగంగా వెల్లడించారు. ఇది ఇష్టం లేని వారు ఉద్యోగం వదిలేయొచ్చన్నారు. కార్యాలయంలో తాజాగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన మాట్ గార్మాన్ వారంలో ఐదు రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు వచ్చి పనిచేయాలని సూచించారు. 10 మంది ఉద్యోగుల్లో 9 మంది ఈ విధానాన్ని స్వాగతించారు. ఆఫీసు వాతావరణంలో పని చేయడానికి ఇష్టపడని వారు, వర్క్ ఫ్రమ్ హోమ్ కావాలనుకునే వారికి ఇతర కంపెనీలు ఉన్నాయంటూ గర్మాన్ హెచ్చరించారు. నూతన విధానాల అమలుకు కృషి చేస్తున్నాం. రిమోట్ వర్క్ కారణంగా కొత్త ఆవిష్కరణలు తీసుకురావడంలో సహకారం కష్టంగా మారుతోంది. మూడు రోజులు కార్యాలయానికి వచ్చి పనిచేస్తే కంపెనీ లక్ష్యాలను చేరుకోవడం చాలా కష్టం అని ఆయన అన్నారు. అమెజాన్ సిఇఒగా యాండీ జెస్సీ బాధ్యతలు చేపట్టిన తర్వాత వర్క్ ఫ్రమ్ హోమ్ సంస్కృతికి ముగింపు పలకాలని నిర్ణయించారు. వారంలో మూడు రోజులు తప్పనిసరిగా ఆఫీస్‌కు రావాలని ఆయన ఆదేశించారు. కంపెనీలో ఆవిష్కరణలను మెరుగుపరచడానికి ఐదు రోజులు కార్యాలయానికి రావడం అవసరమని ఆండీ జాస్సీ గత నెలలో ప్రకటించారు. ప్రస్తుతం అమెజాన్ వారానికి మూడు రోజులు ఆఫీసుకు రావాలనే విధానాన్ని అమలు చేస్తోంది. వచ్చే యేడాది నుంచి ఈ కొత్త విధానం అమల్లోకి తీసుకురావాలని కంపెనీ భావిస్తోంది.




## గూగుల్ కొత్త చీఫ్ టెక్నాలజిస్ట్ ప్రభాకర్ రాఘవన్

ముంబై, అక్టోబరు 19: గూగుల్ కంపెనీకి చీఫ్ టెక్నాలజిస్ట్‌గా ప్రభాకర్ రాఘవన్ నియమితులైనట్లు సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. గత 12 సంవత్సరాలుగా కంపెనీకి సేవలందిస్తున్న రాఘవన్, గూగుల్‌సెర్చ్, అసిస్టెంట్, జియో, యాడ్స్, కామర్స్ వంటి వాటికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. భారత దేశంలో పుట్టి పెరిగిన ప్రభాకర్ రాఘవన్ 1981లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. ఆ తర్వాత 1982లో శాంటా బార్బరాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజినీ రింగ్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 1986లో బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్‌లో డాక్టరేట్ పూర్తి చేశారు. 2012లో ప్రభాకర్ రాఘవన్ గూగుల్‌లో చేరారు. అంతకంటే ముందు ఈయన యాహూలో పనిచేశారు. యాహూ నుంచి గూగుల్‌లో చేరిన తర్వాత సెర్చ్ అండ్ యాడ్ ర్యాంకింగ్‌తో పాటు యాడ్ మార్కెట్ ప్లేస్ డిజైన్‌లో పని చేశారు. ఆ తర్వాత గూగుల్ యాప్స్, గూగుల్ క్లౌడ్‌లలోనూ పనిచేశారు. ఈ సమయంలోనే ఈయన స్మార్ట్ రిప్లై అండ్ స్మార్ట్ కంపోజ్ వంటి ఏఐ ఫీచర్స్ ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు.



## క్షీణించిన టాటా కెమికల్స్ లాభం

ముంబై, అక్టోబరు 19: టాటా కెమికల్స్ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో బలహీన పనితీరు ప్రదర్శించింది. కన్సాలిడేటెడ్ నికర లాభం 50శాతం మేర తగ్గి రూ.267 కోట్లకు పరిమితమైంది. కానీ సీక్వెన్షియల్‌గా చూస్తే మార్చి త్రైమాసికంలో వచ్చిన రూ.190 కోట్లతో పోలిస్తే పెరిగింది. క్రితం యేడాది ఇదే కాలంలో లాభం రూ.495 కోట్లుగా ఉండడం విశేషం. ఆదాయంలో పెద్దగా మార్పు లేకుండా రూ.3,999 కోట్లుగా నమోదైంది. క్రితం యేడాది ఇదేకాలంలో ఆదాయం రూ.3,998 కోట్లుగా ఉంది. భారత్‌లో సోడాయాష్‌కు డిమాండ్ స్థిరంగా ఉంది. అమెరికా, యూరప్‌లో కంటెయినర్ గ్లాస్ తదితర విభాగాల్లో డిమాండ్ స్తబ్ధుగా ఉంది. జులై-ఆగస్టులో అసాధారణ వర్షాలతో మిథాపూర్ ప్లాంట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడింది. ఉత్పత్తి తగ్గడంతో మార్జిన్లపై ప్రభావం పడింది అని టాటా కెమికల్స్ ఎండి, సిఇఒ ఆర్ ముకందన్ తెలిపారు. మార్చి త్రైమాసికంతో పోలిస్తే పనితీరు మొత్తం మీద మెరుగుపడినట్లు చెప్పారు. కష్టమర్లను అట్టిపెట్టుకోవడంతో పాటు స్థిరమైన కార్యకలాపాలపై తమదృష్టి కొనసాగుతుందన్నారు. ఫలితాల నేపథ్యంలో బిఎస్ఇలో టాటాకెమికల్స్ షేరు 2.41శాతం తగ్గి రూ.1,074 వద్ద ముగిసింది




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.